ఆంధ్రా పాలకులున్నారు, ఆంధ్రా పార్టీలు అడ్డుపడుతున్నాయి, ఆంధ్రా మీడియా అడ్డుపడుతోంది, ఆంధ్రా పత్రికలు అడ్డు పడుతున్నాయని చెప్పి తప్పించుకునే ప్రయత్నం కనబడుతోందే తప్ప ఇంకొకటి కనబడడం లేదు. అయితే మనకు నష్టం జరిగింది, ఆ ప్రాంతానికి చెందిన వాళ్లు ముఖ్యమంత్రిగా ఉన్నారు

కాబట్టే మనకు నష్టం జరిగిందని చెబుతూ వచ్చాం .  ఇప్పుడు మన రాష్ట్రం వచ్చింది, మన ముఖ్యమంత్రి వచ్చారు, ఇప్పుడు కూడా అలాగే చేస్తే ఎలా? మనం డిఫరెంటుగా ఉండాలి, ప్రజలు చాలా ఆశిస్తున్నారు.

అధ్యక్షా, ప్రతి కుటుంబానికి ఒక ఉద్యోగం ఇస్తామన్నారు.  అసలు ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ఉద్యోగాలెన్ని, తెలంగాణా రాష్ట్రంలో ఉన్న ఉద్యోగాలెన్ని, ఇంకా మనకి ఎంతమంది ఉద్యోగులు అవసరం అవుతారు, రేపు ఎన్ని ఉద్యోగాలు భర్తీ చేయవచ్చు అనే విషయాల గురించి గవర్నర్ ప్రసంగంలో ఎక్కడా ప్రస్తావన లేదు. ఐదు సంవత్సరాల కాలంలో మొదటి సంవత్సరం ఇదిగో ఇన్ని ఉద్యోగాలు భర్తీ చేస్తున్నామని చెప్పి ఉంటే బాగుండేది.  ఆ విషయంపై కూడా ఎక్కడా క్లారిటీ లేదు.

యస్సీ యస్టీలకు ప్రతి ఒక్కరికీ మూడెకరాల భూమి ఇస్తామని చెప్పారు. అసైన్డ్ ల్యాండ్స్ ఇస్తారా లేకపట్టా భూములు కొని ఇస్తారా?  ఇప్పుడున్న పరిస్థితుల్లో తెలంగాణ రాష్ట్రంలో ఏ జిల్లాలో, ఏ మండలంలో, ఏ గ్రామంలో  ఒక్క ఎకరం కూడా అసైన్డ్ ల్యాండ్ లేదు.  ఆల్‌రెడీ మనం పంచేశాం.  అటువంటి పరిస్థితుల్లో మూడు ఎకరాలు ఇవ్వాలంటే ఏ గ్రామంలో ఎన్ని ఎకరాలు కొనాలని అనుకుంటున్నారు? కనీసం ఇన్ని ఎకరాల భూమిని మేము కొనాలని అనుకుంటున్నామని గవర్నర్ ప్రసంగంలో చెప్పి ఉంటే బాగుండేది.   119 నియోజకవర్గాలున్నాయి, స్పెసిఫిక్‌గా కాకపోయినా సరాసరి ఇన్ని ఎకరాలు కొంటున్నామని చెప్పి ఉంటే సంతోషించే వాళ్లం. అది కూడా ఎక్కడా పేర్కొనలేదు.

అధ్యక్షా, ఉద్యోగుల విషయానికి వస్తే – అసలు ఈరాష్ట్రం రావడానికి ప్రధాన కారకులు 1. విద్యార్థులు, 2. ఉద్యోగులు .  ఆంధ్రా ప్రాంతం వాళ్లు మన ఉద్యోగాలను దోచుకపోతున్నారని మనం చెప్పాం.  అటువంటి సందర్భంలో తెలంగాణ రాష్ట్రం వస్తే తమకు ఉద్యోగాలు వస్తాయని విద్యార్థులు భావించారు.  ప్రమోషన్స్ వస్తాయని ఉద్యోగులు ఆశించారు, మెరుగైన బెనిఫిట్స్ వస్తాయని ఆశించారు.  టిఆర్‌యస్ పార్టీకి మెజారిటీ వచ్చిన తర్వాత, కెసిఆర్ గారు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయకముందు సెక్రటేరియట్‌కి వెళ్లారు. ఆయన అక్కడ ఇచ్చిన స్పీచ్‌ని మేము

గమనించాం. ఆరోజు ఏమన్నారంటే – మన ప్రభుత్వం వచ్చింది, మన పరిపాలనలో ఏమీ అన్యాయం జరగదు, ఇందిరా పార్కు దగ్గర ధర్నా పాయింట్స్ ఉన్నాయి, ఇక వాటి అవసరం ఉండదు, రాష్ట్రంలో ఎక్కడా ధర్నాల అవసరం లేకుండా పరిపాలన అందిస్తాం, మిమ్ములను మొదటి స్థానంలో ఉంచుతామని చెప్పారు. తెలంగాణా రాష్ట్రంలో ఉద్యోగుల విషయంలో ఆ విధంగా స్పందించారు. మన ప్రక్కన ఉన్న రాష్ట్రంలో ఉద్యోగుల పదవీ విరమణ వయసును 60సంవత్సరాలకు పెంచారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా ...

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డిః సార్, ఏది పడితే అది మాట్లాడితే చూస్తూ ఎలా ఊరుకుంటాం? గవర్నర్ ప్రసంగానికి పరిమితమై మాట్లాడమని చెప్పండి. మీరు మా ఎలక్షన్ మేనిఫెస్టో చూడండి.

(ఈ దశలో టిడిపి సభ్యులు లేచి నిలబడి.. ప్రతిపక్షాలకు అడిగే హక్కులేదా, ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇవ్వకూడదా ... అని అన్నారు.)

అధ్యక్షా, ఈ విధంగా మీ నాయకత్వంలో మా గొంతు నొక్కడం న్యాయం కాదు. వాస్తవానికి టిఆర్ఎస్ వాళ్లకి ఇక్కడ గొంతే లేదు.

మిస్టర్ ఛైర్మన్ః నర్సారెడ్డి గారూ, దయచేసి గవర్నర్ ప్రసంగంపై మాట్లాడండి. మాట్లాడవలసిన సభ్యులు ఇంకా చాలా మంది ఉన్నారు, వారందరికీ అవకాశం ఇవ్వాలి కదా!

శ్రీ టి. భానుప్రసాదరావు (స్థానికసంస్థలు) ః అధ్యక్షా, గవర్నర్ ప్రసంగంపై తమ అభిప్రాయాలు చెప్పే హక్కు సభ్యులకు ఉంది.

శ్రీ మహ్మద్ మహమ్మూద్ అలీః అసలు ఇప్పుడెందుకు విమర్శిస్తున్నారు ప్రభుత్వాన్ని? గవర్నర్ ప్రసంగంపై మాట్లాడండి.

శ్రీ అరికెల నర్సారెడ్డిః అధ్యక్షా, సభ్యులు సహకరిస్తే ఐదు నిమిషాలు మాట్లాడి ముగిస్తాను, లేదంటే సాయంత్రం వరకు మాట్లాడుతా . అధికార పార్టీ సభ్యులు మాట్లాడారు, మేము కూడా మాట్లాడాలి కదా ! అలా గాకుండా మీరేమీ మాట్లాడకూడదనే రీతిలో వ్యవహరిస్తే ఎలా అధ్యక్షా ! ఇంకా చాలా

విషయాలున్నాయి, కానీ సమయం లేదని అంటున్నారు కాబట్టి ప్రధానమైన విషయాలను ప్రస్తావిస్తాను. ఈ ప్రభుత్వానికి సూచనలు చేయాలి. మాజిల్లాకి సంబంధించి రెండు విషయాలు మాట్లాడుతాను.

వాస్తవంగా తెలంగాణ ఉద్యమంలో కీలకమైన విషయం ఏమంటే – గత ప్రభుత్వం నిజాం షుగర్ ఫ్యాక్టరీని ప్రైవేటు వ్యక్తులకు అమ్మేసిందని, దాన్ని నడవకుండా చేసిందని మాట్లాడడం జరిగింది. నిజాం షుగర్ ఫ్యాక్టరీ, సారంగపూర్ షుగర్ ఫ్యాక్టరీ విషయాన్నీ మెయిన్ ఎజెండాగా తీసుకుని మాట్లాడారు. తెలంగాణా రాష్ట్రంలో ఉన్నది ఒకటే, దాన్ని కూడా అమ్మేశారన్నారు. మేము అమ్మలేదు. ఆరోజు మా ప్రభుత్వానికి నచ్చిన విధంగా, ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని, ఈ ఫ్యాక్టరీ మూత పడకూడదని మేము చేసిన చిన్న విజ్ఞప్తితో ఫ్యాక్టరీలో సగం ప్రైవేటీకరించి, మిగతా సగం ప్రభుత్వమే ఉంచుకుంటే ఆ ఫ్యాక్టరీ నడుస్తుందనే మా ఆలోచనకి అనుగుణంగా ...

డాక్టర్ కె. నాగేశ్వర్: సగం ఇవ్వలేదు అధ్యక్షా. రూ.10కోట్లకి అమ్మి రూ.50కోట్ల రాయితీలు ఇచ్చారు.

శ్రీ అరికెల నర్సారెడ్డి: 49 –51 రేషియోలో అగ్రిమెంటు జరిగింది. ఆ అగ్రిమెంటు మంచిదా చెడ్డదా అన్నది ఇప్పుడు చర్చ కాదు.

డాక్టర్ కె. నాగేశ్వర్ : ఈ జూబ్లీహాల్‌లోనే ఆ అగ్రిమెంటు అయింది.

శ్రీ అరికెల నర్సారెడ్డి: అధ్యక్షా, మా జిల్లాలో సారంగపూర్ షుగర్ ఫ్యాక్టరీ ఉంది. అది కూడా దాదాపు మూత పడింది. తెలంగాణ రాష్ట్రం వచ్చింది. సారంగపూర్ షుగర్ ఫ్యాక్టరీని ఓపెన్ చేసి నడిపిస్తామని గవర్నర్ ప్రసంగంలో చెబుతారని ఆశించాం . ఆ ప్రస్తావన ఎక్కడా లేదు. నిజాం షుగర్ ఫ్యాక్టరీ విషయంలో ఆనాటి ప్రభుత్వం తప్పు చేసి ఉంటే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చింది కాబట్టి ఆ అగ్రిమెంటును రద్దు చేస్తామని చెప్పి ఉంటే ప్రజలు హర్షించే వాళ్లు . కొత్తగా అగ్రిమెంటు చేస్తాం, మేము మళ్లీ ఆ ఫ్యాక్టరీని రన్ చేస్తామని గవర్నర్ ప్రసంగంలో చెప్పివుంటే తెలంగాణ ప్రజలు హర్షించే వాళ్లు . సారంగపూర్ ఫ్యాక్టరీ మూతపడి దాదాపు పది సంవత్సరాలైంది. దాని విషయం కూడా గవర్నర్ ప్రసంగంలో ప్రస్తావిస్తారని భావించాను, కానీ అదీ జరగలేదు.

బీడీ కార్మికులకు నెలకు వెయ్యి రూపాయల భత్యం మా ప్రభుత్వం చెల్లిస్తుందని గవర్నర్ ప్రసంగంలో చెప్పారు. ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా అభినందిస్తున్నాను. అయితే కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న వెయ్యి రూపాయలనే మీరు ఇవ్వబోతున్నట్లుగా చెబుతున్నారా లేక మీరు ప్రత్యేకంగా వెయ్యి రూపాయలు ఇస్తున్నారా? అన్న విషయాన్ని ముఖ్యమంత్రి గారి రిప్లైలో స్పష్టం చేయాలని కోరుతున్నాను. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు ఎదురు చూస్తున్నారు, చాలా అభివృద్ధి జరుగుతుందని, తమ కోరికలు నెరవేరుతాయని ఆశిస్తున్నారు. అటువంటి దిశలో ఈ ప్రభుత్వం పయనించాలని, ప్రజల కోరికలను నెరవేర్చే శక్తిని ఈ ప్రభుత్వానికి ఇవ్వాలని ఆ భగవంతుణ్ణి కోరుకుంటున్నాను. మీకు ప్రజలు పూర్తి మెజారిటీ ఇచ్చారు. ఐదు సంవత్సరాల తర్వాత కెసిఆర్ గారు చేసిన స్పీచ్ వాస్తవ రూపం దాల్చాలని నేను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ప్రతిపక్షపార్టీగా టిడిపి తరపున మేము ఐదు సంవత్సరాల పాటు సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

MR.CHAIRMAN : Now, tea break for ten minutes.

(The House then adjourned at 11.55 a.m. for tea break for ten minutes)

**(AFTER TEA-BREAK, THE HOUSE RE- ASSEMBLED AT 12.15 P.M. WITH THE HON'BLE CHAIRMAN IN THE CHAIR)**

**ANNOUNCEMENT**

MR. CHAIRMAN: I am to announce to the House that working lunch has been arranged at 1.30 p.m. for the Members in the Dining Hall of the Jubilee Hall as such all the Members are requested to participate in it. The Press is also invited to participate in the lunch.

శ్రీ డి. శ్రీనివాస్ః అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరవాత మొట్టమొదటి ఈ శాసన మండలి గవర్నరు గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని స్వాగతిస్తూ, తెలంగాణ ఏర్పాటవడం ఆరు దశాబ్దాల తెలంగాణ ప్రజలయొక్క ఆకాంక్ష ఇప్పుడు నెరవేరింది. తెలంగాణ సాధన కొరకు వివిధ విధానాల్లో ఆందోళనలు జరిగాయి. తెలంగాణ సాధనలో అందరి పాత్రా ఉన్నది.

ఎంతోమంది అమరుల ఆత్మ త్యాగానికి ఏదీ కూడా సాటి లేదు. 1969 వ ఉద్యమంలో సుమారు నాలుగు వందల మంది వరకు బుల్లెట్లకు బలై ఆత్మ త్యాగం చేయడం జరిగింది. ఇటీవలి కాలంలో సుమారు వెయ్యి మందికి పైగా ప్రాణ త్యాగం చేయడం జరిగింది. ఆ విషయాన్ని గట్టిగా చేసి ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలన్న ఉద్దేశ్యంతో బలిదానం చేసిన వారు ఎలా ఉన్నా గాని, తెలంగాణ సాధించుకున్న తరుణంలో వారు లేకపోవడం చాలా బాధాకరమైన విషయం, దురదృష్టకరం. అందుకే ముందుగా అమరులకు నివాళులు అర్పిస్తూ నేను మాట్లాడదలచుకున్నాను. ఏ లక్ష్యం కొరకైతే పోరాడుతూ వచ్చామో, అమరులు ప్రాణ త్యాగం చేశారో, మనం ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకుందాం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడవలసిందే అని పోరాటాలు చేసి అరవై సంవత్సరాల తరువాత దానిని సాధించుకోగలిగాం. దీనిలో పాల్గొన్న ప్రతి ఒక్కరి యొక్క శ్రమ వలన, త్యాగం వలన ఈరోజు సాధించుకోగలిగాం. ఒక్క విషయం చెప్పాలంటే.. దీనిలో ప్రధానంగా శ్రీమతి సోనియాగాంధీ గారి యొక్క పాత్ర ఊహించని పాత్ర. ఈదేశంలో ఎవ్వరూ కూడా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇస్తోంది, అందులో శ్రీమతి సోనియాగాంధీ గారని ఎవ్వరూ ఊహించలేదు. కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా ప్రధానమైన పాత్ర పోషించింది. ఎన్‌డిఏ ప్రభుత్వం మూడు రాష్ట్రాలు ఇచ్చిన తరువాత, ఇక్కడ కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కొరకు ఆందోళన మొదలు పెట్టడం జరిగింది. 2000 సంవత్సరంలో ఆగస్టు 9న మొట్టమొదట సుమారు 40 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో సంతకం చేసిన ఒక నివేదికను శ్రీమతి సోనియాగాంధీ గారికి సమర్పించడం జరిగింది.

**12.20 ప.** అప్పటిలో పిసిసి ప్రెసిడెంటుగా ఉన్న శ్రీ సత్యనారాయణ రావుగారిని, అప్పటి సిఎల్‌పి లీడర్‌గా ఉన్నటువంటి డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డిగారిని పిలిచి శ్రీమతి సోనియాగాంధీగారు మాట్లాడారు. అంతేకాకుండా శ్రీమతి సోనియాగాంధీగారు ఢిల్లీకి వెళ్ళగానే ప్రణబ్ ముఖర్జీగారి ఆధ్వర్యంలో పార్టీకి సంబంధించిన స్మాల్ స్టేట్ ఫార్మేషన్ గురించి ప్రత్యేకంగా ఒక కమిటీని ఏర్పాటుచేయడం జరిగింది. అప్పట్లో సెప్టెంబరు మొదటి వారంలో అసెంబ్లీలో

దీనిపైన డిస్కషన్ వచ్చింది. తెలంగాణా రాష్ట్రం యొక్క ఆవశ్యకత, ఏ కారణాల వలన మేము తెలంగాణా కోరుకుంటున్నాం, తప్పనిసరిగా ప్రత్యేక తెలంగాణా కావాలి అనే డిమాండు పైన సుదీర్ఘమైన చర్చలలో పాల్గొన్నాము. ప్రొఫెసర్ జయశంకర్ గారితో ఒక కమిటీని వేసి వారు ఇచ్చిన నివేదికలు, గైడెన్సుల ప్రకారం నాకున్న సమాచారంతో అన్ని అంశాలను సంప్రదించి, చాలా క్లారిటీతో అవన్నీ కూడా సభలో చెప్పడం జరిగింది. అవన్నీ రికార్డులలో ఉన్నాయి.

అందులో భాగంగా ఆనాటి ముఖ్యమంత్రి శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడిగారితో అయ్యా మీరు దయచేసి తెలంగాణా సమస్యలను ఏదోరకంగా తేల్చుకోండని అన్నారు. దీనికి తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావం తప్ప, ఇంకొక మార్గం లేదు, ఇవి అర్జీలతో, రిప్రజెంటేషన్లతో రిజల్యూషన్లతో జరిగేది కాదు కాబట్టి, మీరు పెద్దమనసు చేసుకుని, అసెంబ్లీలో రిజల్యూషన్ మూవ్ చేస్తే బావుంటుందని కోరడంతో ఆయన ఒప్పుకున్నారు. ఆ తరువాత మేము ఢిల్లీకి వెళ్ళి శ్రీ ప్రణబ్ ముఖర్జీగారిని, శ్రీమతి సోనియాగాంధీగారిని, డా. మన్మోహన్‌సింగ్‌గారిని కూడా కలవడం జరిగింది. అప్పటికి టిఆర్ఎస్ పార్టీ స్థాపన జరగలేదు. తెలుగుదేశం ప్రభుత్వ హయాములో కెసిఆర్‌గారు డెప్యూటీ స్పీకరుగా ఉన్నారు. ఆ తదుపరి టిఆర్ఎస్ ఫాం కావడం, తెలంగాణా తప్ప వేరే ఏదీ లేకుండా వారు కూడా పోరాటం చేయడం జరిగింది. 2001వ సంవత్సరంలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సీనియర్ల ఒత్తిడికి ఒక రిజల్యూషన్‌ను పాస్ చేయడం జరిగింది. అందుకు కాంగ్రెస్ అధ్యక్షురాలు 2001వ సంవత్సరం మొదట్లోనే తెలంగాణా రాష్ట్రం అనేది జెన్యూన్ కోరిక అని, దానికి వాలీడ్ రీజన్స్ ఉన్నాయని, అది ఖచ్చితంగా కన్సిడర్ చేయవలసినవసరం ఉందని అన్నారు. అయితే ఆయా విధివిధానాల దృష్ట్యా సెకండ్ ఎస్ఆర్‌సి ద్వారా యాజిటేషన్ చేస్తూ, ఆనాడు టిఆర్ఎస్‌కు, మాకు కామన్ ఎజెండా ఒకటే కనుక, మేము 2004 సంవత్సరంలో కలిసి పోటీ చేశాం.

కాంగ్రెస్ పార్టీలో నేను రెండుసార్లు పిసిసి అధ్యక్షునిగా ఎన్నికయ్యాను. సోనియాగాంధీగారు ఆనాడు ఖచ్చితంగా తెలంగాణా రాష్ట్రం ఇవ్వాలనే భావనలోనే ఉన్నారు. ఈ రకంగా టిఆర్ఎస్ పార్టీ ఒక రకమైన యాజిటేషన్ చేస్తే, కాంగ్రెస్

పార్టీ ఒక జాతీయ పార్టీగా, రాజ్యాంగబద్ధంగా, ప్రజలకు ఎటువంటి ఇబ్బందీ కలుగకుండా చేస్తూ వచ్చాము. అలాగే పార్లమెంటులో సభకు ఆటంకం కలిగించి, స్థంభింపచేసి, ఒక చరిత్ర సృష్టించారు. అదేరకంగా శాసనసభలోనూ, శాసన పరిషత్తులో కూడా సభ సాగకుండా చేయడం జరిగింది. ఈ ఉద్యమంలో ఉద్యోగుల పాత్ర సామాన్యమైనది కాదు. సకల జనుల సమ్మె ఒక చరిత్ర సృష్టించింది. యావత్ తెలంగాణా ప్రాంతంలో ఇబ్బందికరమైన పరిస్థితులు తలెత్తాయి. అప్పుడు తెలంగాణా ఆవిర్భావం ఎంత అవసరం ఉందనేది అర్థం చేసుకునే పరిస్థితి వచ్చింది. వీటన్నింటి తరువాత చివరగా ఎంతోమంది యువకులు బలిదానాలు మొదలుపెట్టారు. ఆ సమయంలో శ్రీమతి సోనియా గాంధీ గారు నాతో రెండుసార్లు మాట్లాడుతూ, "మనం తెలంగాణా ఇద్దామనుకున్నాం, కానీ పిల్లలు ఎందుకు బలిదానాలు చేస్తున్నారు, ఇది మంచిది కాదని, నువ్వు ఆ పిల్లలకి చెప్పలేదా" అని అడిగితే అమ్మా, మేము ఎవరం చెప్పినా వారు విశ్వసించడం లేదు, ఆ మాట మీ నోటితో చెపితే తెలంగాణా ప్రజలు నమ్ముతారని అన్నాను.

ఖచ్చితంగా సోనియాగాంధీగారు తెలంగాణా ఇస్తారన్న నమ్మకం మాకు ఉంది. ఎందుకంటే, ఆవిడ కడుపుకోతను చవిచూసిన మనిషి. తన స్వంత అత్తగారిని కళ్ళముందరే సెక్యూరిటీ వాళ్ల బుల్లెట్లకు నేలకొరగడం చూశారు. అదేవిధంగా కట్టుకున్న భర్త ఐదు సంవత్సరముల పాటు దేశ ప్రధానిగా చేసిన వ్యక్తి చివరికి ఎల్‌టిటిఇ మానవ బాంబు ద్వారా బ్లాస్ట్ అయినప్పుడు ముక్కలుముక్కలైన ఆ శరీరాన్ని చూసింది. అటువంటి త్యాగాలు గల కుటుంబం నుంచి వచ్చిన ఆమె స్వంత అత్తను, భర్తను కోల్పోయిన ఆవిడ సుమారు 7 సంవత్సరముల పాటు రాజకీయాలకు దూరంగా ఉన్నారు. కానీ, అందరూ అడిగిన మీదట ఆవిడ బలవంతంగా కాంగ్రెస్ పార్టీకి వచ్చారు. చివరికి నేను ఆవిడతో ఒకమాట అన్నాను. "అమ్మా! కొన్ని కుటుంబాలు దేశం కోసమే పుడతాయి. మీ కుటుంబం కూడా అటువంటిది. ఈ దేశమే మీద, ఈ రాష్ట్ర ప్రజలంతా మీ కుటుంబం. మీరు దేశం కోసమే పుట్టారు కనుక మీ ప్రాణాలకు కూడా ముప్పు ఉండవచ్చు. అదేవిధంగా రాహుల్‌గాంధీ, ప్రియాంకా గాంధీల ప్రాణాలకు కూడా ముప్పు

ఉండవచ్చు, అయినప్పటికీ దయచేసి మీరు రాజకీయాలలోకి వచ్చి, భారతదేశం యొక్క సమైక్యతను, ఈ దేశంలో మత సామరస్యాన్ని కాపాడాలి" అని కోరాను. అంతేకాకుండా, ఆనాడు గాంధీమహాత్ముడు, పండిట్ నెహ్రూ, బి.ఆర్ అంబేద్కర్ తదితరులు కన్న కలలను మీరు నెరవేర్చాలని ఎంతోమంది కోరితే, అప్పుడు ఆవిడ కాంగ్రెస్‌పార్టీలోకి వచ్చారు. ఆవిడ స్వంతంగా ఎంతో సఫర్ అయిన వ్యక్తి, ఈ బలిదానాలను చూసి తట్టుకోలేక కన్నీరు పెట్టిన మాట కూడా వాస్తవమే. చివరికి ఆవిడ డిశంబరు 9, 2009లో ఈ తెలంగాణా ప్రకటన చేయడం జరిగింది. అప్పుడు సీమాంధ్ర ప్రాంతంలో వాళ్లు చేసిన ఒత్తిడిని, జరిగిన కార్యక్రమాలన్నింటినీ దృష్టిలో పెట్టుకుని, దానికి డీఫరై రాజ్యాంగబద్ధంగా సరైన కార్యక్రమాలు చేసేవిధంగా కొంత సమయం తీసుకుని, అప్పుడు మాట ఇచ్చారు.

ఆ ప్రకారమే తప్పకుండా మేము ఇక్కడ, అక్కడ అధికారంలోకి వస్తే, మీ యొక్క కోరికలను తప్పకుండా నెరవేర్చడానికి సిద్ధంగా ఉన్నామనే మాట కరీంనగర్‌లో తెలంగాణా ప్రజలకు చెప్పారు. అయితే, ఇది అంత మామూలు విషయం కాదు. రాజకీయంగా జాతీయ పార్టీలు, రాష్ట్ర పార్టీల యొక్క అభిప్రాయాన్ని తీసుకున్నారు. న్యాయంగా అయితే, మెజార్టీ పార్టీలు కూడా తెలంగాణాకు అనుకూలంగా అభిప్రాయాన్ని ఇచ్చాయి. అయితే, సీమాంధ్ర నాయకులు మాత్రం ఎన్ని రకాల ప్రెషర్లు పెట్టారో, ఆవిడని ఎన్ని రకాలుగా ఇబ్బంది పెట్టారో అందరికీ తెలుసు. అయినప్పటికీ, ఆవిడ ధైర్యంగా నాకు రాజకీయ రంగంలో ఓట్లు, సీట్లు ముఖ్యం కాదు, తెలంగాణా వస్తే, సీమాంధ్రలో కాంగ్రెస్ పార్టీకి సీట్లు రావని తెలుసు, కానీ ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని అన్నారు. కేవలం ఆవిడ ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడానికి అన్ని పక్షాలను ఒప్పించి, రెండు సభలలో బిల్లును ప్రవేశపెట్టించి, దానిని పాస్ చేసుకోవడానికి ఎన్ని ఇబ్బందులకు గురయ్యారో మనమందరం కూడా మరచిపోలేని విషయం. రాజకీయాలకు అతీతంగా ఎన్నికల ప్రచారాన్ని కూడా ప్రక్కకు పెట్టి ఆవిడ దీనికోసం పాటుపడ్డ మాట వాస్తవం.

తెలంగాణా రాష్ట్రం ఏర్పడ్డాక ఎన్నికలు జరిగి, టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. ఫలానా వారే అధికారంలోకి రావాలి అనేది లేదు కానీ, అన్ని పార్టీలు తెలంగాణాకు అనుకూలంగా ఉన్నాయి. తెలంగాణా వద్దన్నది కేవలం ఒక్క

పార్టీనే అనుకుంటా. మిగిలిన అన్ని పార్టీలు తెలంగాణాకు అనుకూలంగా సపోర్టు చేస్తూనే వచ్చాయి. ఈ తెలంగాణా రాష్ట్రం కేవలం సోనియాగాంధీ గారి దయవలనే ఏర్పడింది. ఈ తెలంగాణా కోసం మన విద్యార్థులు, సీమాంధ్రలో కాంగ్రెస్ పార్టీ మరియు ఉద్యోగులు ఎంత నష్టపోయారో అందరికీ తెలిసిందే. అయితే ఈ నష్టాన్ని పూడ్చడానికి అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ ఏ విధంగా చర్యలు తీసుకుంటుందో, వాటికి పూర్తి సహాయం అందిస్తామని తమ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. ఈ సందర్భంలోనే కేసిఆర్‌గారు ఒకటికి రెండుసార్లు ఆవిడకి ధన్యవాదాలు చెప్పారు, చాలా సంతోషం. కానీ, బాధాకరమైనది ఏమిటంటే – గవర్నరుగారి ప్రసంగంలో యుపిఏ ప్రభుత్వం గురించి కానీ, సోనియా గాంధీగారి గురించి ఎటువంటి ప్రస్తావన లేదు. కనీసం ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించి దానిని గవర్నర్ ప్రసంగంలో ఇన్‌కార్పొరేట్ చేయాలని కోరుతున్నాను. దానిపై ప్రభుత్వం పాజిటివ్‌గా స్పందిస్తుందని మేము అనుకుంటున్నాము. ఎందుకంటే, సోనియాగాంధీగారి వలనే ఈ తెలంగాణా రాష్ట్రం వచ్చిందనేది వాస్తవం కాబట్టి, ప్రభుత్వం ఆవిడకి ధన్యవాదాలు చెప్పే క్రమంలో ఎటువంటి ఇబ్బందులు ఉండవని మేము అనుకుంటున్నాం.

అదేవిధంగా టిఆర్ఎస్ మానిఫెస్టోలో చెప్పిన అన్ని కార్యక్రమాలను నిర్వహిస్తారని ఆశిస్తున్నాను. ఎందుకంటే, టిఆర్ఎస్ పార్టీ ఎన్నికలలో గెలవడానికి ముఖ్యకారణమైనటువంటి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ఖచ్చితంగా అమలుచేస్తారని ఆశిస్తున్నాను. వాటినికనుక అమలుచేయకపోతే తెలంగాణా ప్రజలు బాధపడవలసి వస్తుంది. ఎందుకంటే, వారి త్యాగాల కారణంగానే ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. కానీ, మీరు ఇచ్చిన వాగ్దానాలు చూస్తే, రైతుల ఋణ మాఫీ అని తరువాత పంట ఋణాలని అన్నారు. ఆ తరువాత ఇంగ్లీషులో ఒకటి, తెలుగులో మరొక విధంగా ఉందని అన్నారు. ఈ రకంగా చేయడం మంచిది కాదు కాబట్టి, ప్రభుత్వం ఈ అంశాలను మొదటే రెక్టిఫై చేసుకోవాలి. ప్రజలతో చెలగాటం ఆడవద్దు.

టిఆర్ఎస్ పార్టీ ఎన్నికల సమయంలో ఆయా నియోజకవర్గాలలో సుమారు లక్ష ఎకరాలకు నీరు అందిస్తామని వాగ్దానం చేసింది. వాటికి సంబంధించి ప్రభుత్వ ప్రణాళిక, సోర్సెస్ ఏమిటి, ఏ రకంగా నీటిని ఇవ్వదలచుకున్నారో తెలియజేయాలని

కోరుతున్నాను. ఈ విషయాలను రాబోయే బడ్జెట్ సెషన్‌లో వీటికి సంబంధించి ఒక బ్లూప్రింట్ ఇవ్వవలసినవసరం ఉంది. అలాగే ఋణ మాఫీకి సంబంధించి మీ మానిఫెస్టోలో రైతులకు సుమారు లక్ష రూపాయలవరకూ ఋణమాఫీ చేస్తామని అన్నారు. మనం రెండు సభలలో ఇంగ్లీషులోగానీ, తెలుగులో గానీ మాట్లాడినా మనకు తెలుగే ముఖ్యం. కాబట్టి ఈ అంశాలకు సంబంధించి కండిషన్లు పెట్టకుండా తగిన క్లారిటీ ఇవ్వాలని తమద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. రైతులకు సంబంధించి 8 గంటల ఉచిత విద్యుత్తును ఇస్తామని అన్నారు, చాలా సంతోషం. దానిని ఎంత త్వరగా వీలయితే అంత త్వరగా చేస్తారని ఆశిస్తున్నాను. అదేవిధంగా పాల ధరను కూడా రైతుల మీద భారం పడకుండా సబ్సిడైజ్ చేసి, డయరీ ఫాంలను అభివృద్ధి చేయాలని మనవిచేస్తున్నాను.

అలాగే కేజి నుంచి పీజి వరకు విద్యాబోధన చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాములోనే ఫీజు రీయింబర్సుమెంటుకు సంబంధించి స్కాలర్‌షిప్పులు ఇవ్వడం జరిగింది. ప్రైవేటు కళాశాలల్లో కూడా విద్యార్థుల ఆర్థిక పరిస్థితినిబట్టి వారికి ఫీజురీయింబర్సుమెంటు ఇవ్వడం జరిగింది. ఈ ప్రభుత్వం సిబిఎస్ఇ సిలబసులో ఇస్తామంటే ఇక లోకల్ సిలబస్ ఏమయిపోవాలి? మీరు పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని, ఆ అంశాలు వారికి వదిలేయాలి కానీ, ఈ రకంగా చేస్తే అది కరెక్టు కాదనే విషయాన్ని కూడా తమ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. అదేవిధంగా ఎస్టీలకు, మైనారిటీలకు సుమారు 12 శాతం మేర రిజర్వేషన్లు ఇస్తామని అన్నారు. చాలా హర్షదాయకం. ఈ విధంగా చేయడం వలన కాంగ్రెస్ ప్రభుత్వం చాలా హర్షిస్తుంది. కానీ, ఎంఐఎం లీడర్‌గారు ఈ రిజర్వేషన్ల విషయమై ఏమైనా ఇబ్బంది కలిగి తద్వారా మైనారిటీలకు నష్టం జరిగితే సహించేది లేదని అన్నారు.

**12.40 మ.** అధ్యక్షా, అమరవీరులకు సంబంధించి ఒక స్కీమును మీరు అనౌన్స్ చేశారు. ప్రతి ఒక్కరికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియాతోపాటు, కుటుంబంలో అర్హులైన ఒకరికి ఉద్యోగం మొదలైనవన్నీ ఈ ప్రభుత్వం ఇస్తుందని అన్నారు. వీటన్నింటిని ప్రభుత్వం ఒక ప్రణాళిక ద్వారా, టాప్ ప్రయారిటీ ఇచ్చి త్వరితగతిన అమలుచేయాలని కోరుతున్నాను.

ఇక ఉద్యోగస్తులకు సంబంధించి కేంద్రప్రభుత్వ జీతాలు ఇస్తామని అన్నారు, ఇది చాలా సంతోషం. అలాగే కాంట్రాక్టు ఉద్యోగస్తులు సుమారు 10, 15 సంవత్సరముల నుంచి వివిధ కార్యాలయాలలో పనిచేస్తున్నారు. ఈ ప్రభుత్వం వారిని కూడా క్రమబద్ధీకరిస్తామని ఒక కమిట్‌మెంట్ ఇచ్చారు. అన్ని కాలిక్యులేషన్స్ చేసుకునే ప్రామిస్ చేసి ఉంటారు . ఇవన్నీ మీరు త్వరితగతిన అమలుచేస్తారని మేము భావిస్తున్నాము. ఆర్‌టిసి ఉద్యోగులకు గవర్నమెంటు స్కేల్స్ ఇస్తామన్నారు. ఈ ప్రభుత్వం గతంలో చేసిన కమిట్‌మెంట్లను ఏవీ వదిలిపెట్టకుండా అన్నీ పూర్తిచేస్తారని ఆశిస్తున్నాను. ఎందుకంటే, ఈరోజు తెలంగాణా రాష్ట్రం ఏర్పడింది, ప్రజలు కోరుకున్న ప్రభుత్వం, పాలకులు వచ్చారు. ఆ ప్రజల ఆశలు, ఆకాంక్షలను విస్మరిస్తే మాత్రం వారు క్షమించరనే విషయాన్ని కూడా మీ దృష్టికి తీసుకువస్తున్నాను. యస్సీ, యస్టీల సంక్షేమం కోసం రూ.50వేల కోట్లు పెట్టారు, కానీ 50శాతం ఉన్న బిసి లకు మాత్రం రూ.25వేల కోట్లు పెట్టారు . బిసి లకు రూ.75వేల కోట్లు లేదంటే కనీసం రూ.50వేల కోట్లు పెట్టండి. వివిధ వృత్తులకు సంబంధించిన వాళ్లు ఎలా సఫర్ అవుతున్నారో తెలుసు . చేనేత కార్మికుల పరిస్థితి దారుణంగా వుంది. కాబట్టి వృత్తులపై ఆధారపడ్డ వారిని ఆదుకోవాలని కోరుతున్నాను.

విద్యుత్తుకు సంబంధించి కూడా ఈ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని ఆశిస్తున్నాను. మనకున్న విద్యుదుత్పత్తి కేంద్రాల ద్వారా వచ్చే విద్యుత్తు కాకుండా, గతంలోనే అదనంగా కేంద్రం ద్వారా కూడా విద్యుత్తు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఇవన్నీ కలుపుకుంటే మనకు సుమారు 12,000 మెగావాట్లు విద్యుత్తు ఉంటుంది. మీరు కమిట్‌మెంటు ఇచ్చారు కాబట్టి అదనంగా ఇంకా కొన్ని మెగావాట్లు ఉత్పత్తి చేసి వీలైనంత వరకు విద్యుత్‌ని ఇవ్వండి. On going irrigation projects ని పూర్తి చేస్తామన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఒక లక్ష ఎకరాలకు సాగునీరు అందిస్తామన్నారు. తెలంగాణా ప్రాంతంలో గ్రావిటీ ద్వారా నీరు రావడానికి అవకాశం తక్కువ. లిఫ్ట్ ఇరిగేషన్‌కి పవర్ ఉండాలి. కాబట్టి ఈ ప్రభుత్వం ఆ దిశగా తగిన ప్రణాళికలు రూపొందించి అమలుచేయాలని కోరుతున్నాను. ఈ విషయాలన్నీ తెలంగాణా ప్రభుత్వం చాలా పకడ్బందీగా అందరితో చర్చించి తగిన నిర్ణయాలు తీసుకోవాలని కోరుతున్నాను.

ఇక పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి ముంపు ప్రాంతాల విషయం చాలా పెద్ద ఇష్యూ అయింది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఆర్డినెన్సును కేంద్ర ప్రభుత్వం హడావుడిగా తీసుకరావడం చాలా బాధాకరం. సుమారు ఏడు మండలాలు వేరే రాష్ట్రంలోకి వెళ్ళిపోయాయి. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోకుండా ఆర్డినెన్స్‌ను జారీ చేశారు. ఇక్కడ ఉన్న మైన్స్, సీలేరు హైడల్ ప్రాజెక్టు వెళ్ళిపోవడంతో మన తెలంగాణాకు కొంతమేర నష్టం ఏర్పడింది. కాబట్టి హౌస్ ద్వారా ఒక రెజల్యూషన్ పాస్ చేసి ముఖ్యమంత్రి గారి హ్యాండ్స్‌ను స్ట్రెంగ్తెన్ చేద్దాం, జారీ చేసిన ఆర్డినెన్స్‌ను రద్దు చేయడానికి కేంద్రం మీద ఒత్తిడి తీసుకొద్దాం. మనమందరం కోరుకునేది ఏమిటంటే ఈ రాష్ట్రం త్వరితగతిన అభివృద్ధి చెందాలి. అందుకు సంబంధించి తగిన ప్రణాళికలు రూపొందించి, వాటిని సక్రమంగా అమలుచేస్తారని, అందుకు మా సహాయసహకారాలు పూర్తిగా అందిస్తామని తమ ద్వారా ఈ ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. సీమాంధ్ర పాలకులు మనల్ని ఎదగనీయలేదు.

తెలంగాణా నుంచి ఎవరైనా ముఖ్యమంత్రి అయితే ఒక్క సంవత్సరం కూడా ఉండనీయలేదు. డాక్టర్ చెన్నారెడ్డిగారు రెండు పర్యాయాలు ముఖ్యమంత్రి అయినా పూర్తి స్థాయిలో చేయలేదు. శ్రీ పి.వి. నర్సింహారావుగారు మేధావి, దేశం గర్వించే విధంగా ప్రధానమంత్రి పదవిని నిర్వహించారు. అటువంటి వ్యక్తిని ఇక్కడ ఒక్క సంవత్సరం కూడా అధికారంలో ఉండనీయలేదు. మన ప్రాంతం పట్ల పక్షపాతం చూపించారు. కొన్ని విషయాలలో మన ప్రాంతానికి అన్యాయం జరిగింది. ఇప్పుడు మనం అక్కడి నుంచి రిలీవ్ అయ్యాం, ఆ ప్రెషర్ నుంచి బయట పడ్డాం. మనం స్వతంత్రంగా ఉన్నాం . వాళ్లను అనడానికి సాకులు లేవు. బాగు పడితే సంతోషం, బాగు పడకుండా అన్యాయం చేసుకుంటే, ఖచ్చితంగా మనలో మనమే ఫైట్ చేసుకోవలసిన పరిస్థితి వస్తుంది. ఆ పరిస్థితి రాకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. ప్రస్తుత ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలు, ఆశయాలు, వారి కోరికలు నెరవేర్చేవిధంగా పనిచేస్తుందని ఆశిస్తున్నాను. మీరు ప్రజల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని, మీరు మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగాను మరియు వారికి చేసే

మంచి పనుల విషయంలో మా సహాయసహకారాలు అందిస్తామని తెలియజేస్తున్నాను. కానీ, ఒక వేళ ఆ ప్రజలను మోసం చేసినా, వారికి ఇచ్చిన హామీలు ఏవైనా నెరవేర్చకపోతే వారు క్షమించరని కూడా ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను. అదేరకంగా పై విషయాలు ఏవైనా అమలుకాకపోతే ఏ విషయంలో కూడా మేము కాంప్రమైజ్ అయ్యే ప్రశ్నే లేదని మనవి చేస్తున్నాను. కాబట్టి, శ్రీమతి సోనియాగాంధీగారు ఇచ్చిన ఈ తెలంగాణాను మీరు నిలబెట్టుకుంటారని, మీరు ప్రజలకు ఇచ్చిన హామీలు ఏవైతే ఉన్నాయో, వాటిని నెరవేర్చే ప్రయత్నం చేస్తారని ఆశిస్తున్నాను. ఈ తెలంగాణా రాష్ట్రం రావడమనేది ఒక పవిత్రమైన నిర్ణయం. కాబట్టి ఈ నిర్ణయాన్ని మనం మరింత ముందుకు తీసుకువెళ్ళే ప్రయత్నం చేస్తారని ఆశిస్తూ, మీరు చేసిన వాగ్దానాలన్నింటినీ సరైన రీతిలో అమలుచేసి ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెడతారని ఆశిస్తున్నాను.

అలాగే జిల్లాకు ఒక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నెలకొల్పుతారని, నిమ్స్ తరహాలోనే ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులకు కూడా మెరుగైన సదుపాయాలు కల్పించి, అక్కడ వైద్య సేవలు అందించి వాటికి తగిన గుర్తింపునిస్తారని ఆశిస్తున్నాను. అదేవిధంగా జిల్లాలలో, గ్రామ పంచాయతీలలోని ఆసుపత్రులలో కూడా సకాలంలో డాక్టర్లు, ఆసుపత్రి సిబ్బంది, వైద్య పరికరాలు ఉండే విధంగా చర్యలు తీసుకుంటారని, ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని కోరుతున్నాను. ఈ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో చేసిన వాగ్దానాలన్నీ అమలుచేయాలని, అందులో ఏ మాత్రం రాజీ పడకూడదని తెలియజేస్తున్నాను. పోలవరం విషయంలో కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఆర్డినెన్స్‌ను ఉపసంహరించుకోవాలని కోరుతూ సభలో మనం తప్పకుండా రెజల్యూషన్ పాస్ చేయాలి. యుపిఏ ఛైర్‌పర్సన్ శ్రీమతి సోనియాగాంధీగారికి ధన్యవాదాలు చెప్పే అంశాన్ని ఆన్ రికార్డు గవర్నర్ ప్రసంగంలో ఇన్‌క్లూడ్ చేయాలని కోరుతూ మేము ఒక లెటర్ ఇచ్చాం . అది చేస్తే మీకు పెద్దరికంగా ఉంటుంది. ఆవిషయాన్ని స్తారని ఆశిస్తున్నాను. అలాగే ఈ తెలంగాణా రాష్ట్రంలో మనమందరం కూడా సమైక్యతతో, సామరస్యంతో, కలిసి ముందుకు వెళ్ళే ప్రయత్నం చేద్దాం. అలాగే

ప్రజల అభిమానాన్ని చూరగొనే ప్రయత్నం చేస్తారని ఆశిస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు అధ్యక్షులకు ధన్యవాదాలు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి. భూపాల్ రెడ్డి (స్థానికసంస్థలు) : అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగానికి సంబంధించి నాకు మాట్లాడే అవకాశం కల్పించినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. తెలంగాణా రాష్ట్ర జాతి కోసం చాలామంది అమరులైన వారికి నివాళులు అర్పిస్తూ, తెలంగాణా ఉద్యమంలో అనేక మంది విద్యార్థులు, ప్రజలు, ఉద్యోగులు, నాయకులు ఎంతోమంది పోరాటాలు, త్యాగాలు చేశారు. తెలంగాణా కోసం ప్రాణాలర్పించిన వారందరినీ దృష్టిలో పెట్టుకుని, వారి కోసం మీరు చేసిన పథకాలు అపూర్వమైనవి. గత 60 సంవత్సరముల నుంచి ఈ తెలంగాణా ఉద్యమం కోసం ఎంతో మంది ప్రాణాలు అర్పించారు. ఇన్ని సంవత్సరముల నుంచి ఎన్నో ప్రభుత్వాలు వచ్చాయి కానీ, ఏ ప్రభుత్వం అమరవీరులను గుర్తించలేదు. ఈ ప్రభుత్వం సాహసోపేతమైన నిర్ణయం తీసుకోవడమే కాకుండా, వారికి గుర్తింపు కూడా తీసుకువచ్చారు. ఈ తెలంగాణా రాష్ట్రం ఏర్పడడానికి తోడ్పడిన ముఖ్య వ్యక్తి శ్రీమతి సోనియా గాంధీగారు. మన గవర్నరుగారి ప్రసంగంలో ఆమెకు ధన్యవాదాలు చెప్పలేదు కావున మేము ఇచ్చిన లెటర్‌ని దృష్టిలో పెట్టుకుని ఆ విషయాన్ని అందులో ఇన్‌కార్పొరేట్ చేయాలని తమద్వారా ఈ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

మన సభలో పెద్దలందరూ అనేక విషయాల గురించి అన్ని సమస్యల మీద వివరంగా చర్చించారు. నేను కూడా రెండు విషయాల గురించి చెప్పదలుచుకున్నాను. తెలంగాణా పోరాటంలో అమరులైన వ్యక్తుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా, మరియు ఉద్యోగం, వ్యవసాయం చేసుకునే వారికి భూమి ఇస్తామని అన్నారు. ఎవరికీ అన్యాయం జరగకుండా, ఎవరెవరైతే నిస్వార్థంగా ప్రాణత్యాగాలు చేశారో, వారికి ఎంత త్వరగా వీలయితే అంత త్వరగా చేసిన వాగ్దానాలన్నీ ఈ ప్రభుత్వం తరుపున నెరవేరుస్తారని ఆశిస్తున్నాను. అంతేగాకుండా, ఈ సమాజంలో ఉన్నటువంటి రాజకీయ అవినీతిని రూపుమాపుతామన్నారు, ప్రజాస్వామ్య వ్యవస్థకు మంచిరోజులు వచ్చాయని అనుకుంటున్నాము. అంతేగాకుండా, ఈ ప్రభుత్వం

ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ఏర్పాటు చేసి ప్రజలకు చేరువలో ఉంటుందనే విశ్వాసంతో ఉన్నాను. ఈ ప్రభుత్వం చేసే కార్యక్రమాలు చాలావరకూ ప్రజలకు చేరకపోవడమే కాకుండా, ఒకవేళ చేరినా, అవి వారి అవసరాలు తీర్చలేకపోతున్నాయి. దీనికి అవినీతి రాజకీయాలా లేక ఉద్యోగులా అన్న విషయం నేను చెప్పలేను. సిడియఫ్ నిధులు నిధులు దుర్వినియోగం కాకుండా ఆ నిధుల క్రింద చేపడుతున్న కార్యక్రమాలు సక్రమంగా జరుగుతున్నాయా లేదా చూడడానికి ప్రతి జిల్లాలో రిటైర్ అయిన ఇద్దరు నిజాయితీ గల అధికారులను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు తనిఖీలు జరిపి ప్రజలకు అందేలా తగిన చర్యలు తీసుకోవాలని ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అలాగే ఎంఎల్ఏలకు, ఎంపీలకు సంబంధించి వారి నియోజక వర్గంలో ఒక కార్యాలయాన్ని ఏర్పాటుచేస్తామని చెప్పారు కానీ ఎమ్మెల్సీలను మరచిపోయారనే మాటను మీదృష్టికి తీసుకొస్తున్నాను. ముఖ్యంగా స్థానిక సంస్థల నుంచి ఎన్నుకోబడిన ఎంఎల్సిలకు జిల్లా హెడ్క్వార్టర్స్‌లో కూడా వారికి ఒక కార్యాలయం ఏర్పాటు చేస్తారని ఆశిస్తున్నాను. ఏది ఏమైనప్పటికీ తెలంగాణా ప్రభుత్వం మన హైదరాబాదు నగరాన్ని ప్రపంచంలో మంచి నగరంగా తీర్చిదిద్దుదామని అన్నారు, చాలా సంతోషం. ఇప్పటికీ గ్రామాలలోని ప్రజలు కరెంటు లేక మౌలిక వసతులు లేక పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఆ వ్యవస్థని బాగు చేస్తే ఈ ప్రభుత్వాన్ని అభినందిస్తారు లేకపోతే చాలా ఇబ్బందులు ఎదురవుతాయనే మాటని మనవి చేస్తున్నాను. ఇక పెన్షన్లకు సంబంధించి ఏ విధంగా, ఎప్పుడు చెల్లిస్తారో తెలియజేయాలని కోరుతున్నాను.

**1.00 మ.** పెన్షన్ సంగతి తీసుకుంటే, ఇచ్చిన మాట ప్రకారంగా ఎప్పటినుండి ఇస్తున్నారు అనే మాట కూడా కరెక్ట్‌గా లేదు ఆ విషయమై గవర్నర్ గారి ప్రసంగంలో తెలుపలేదు. కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్య అన్నారు. ఇంగ్లీష్‌లో చదివే వారికే కాకుండా తెలుగులో చదివే వారికి కూడా ఈ అవకాశం కలిగించాలని నేను కోరుతున్నాను. వర్షాలు వస్తున్నాయి. ఖరీఫ్ పంటలు వస్తున్నాయి. విత్తనాలు కానివ్వండి, ఎరువులు కానివ్వండి బ్లాక్ మార్కెటింగ్ చేయకుండా చూడాల్సిన

బాధ్యత ప్రభుత్వంపై ఉందని తెలియజేస్తూ, రైతులందరికీ సకాలంలో విత్తనాలు, ఎరువులు అందించాలని నేను కోరుతున్నాను. ఒక్కొక్క నియోజక వర్గానికి లక్ష ఎకరాలకు నీరందిస్తామని చెబుతున్నారు. ఇది సాధ్యమవుతుందా? లేదా? అనేది ఒకసారి పునరాలోచించాలని నేను కోరుకుంటూ, ఈ అవకాశానిచ్చిన అధ్యక్షుల వారికి ధన్యవాదాలు తెలుపుతూ ముగిస్తున్నాను.

శ్రీ టి. భానుప్రసాద రావు : అధ్యక్షా, 6 దశాబ్దాలుగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రజలంతా కూడా పెద్దఎత్తున కలిసికట్టుగా ఉద్యమించి సాధించుకొన్న తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా గవర్నరు గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపేటువంటి తీర్మానాలపై మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు తమరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గతంలోనే పెద్దలందరూ కూడా చెప్పడం జరిగింది. ఈ ఉద్యమంలో ఈ తెలంగాణ ప్రాంతంలో ఉన్నటువంటి ప్రజలందరి పాత్ర, అదేవిధంగా వివిధ వర్గాల ప్రజల పాత్ర ఒక ఎత్తైతే, యూపిఏ అధ్యక్షురాలు శ్రీమతి సోనియాగాంధీగారి పాత్ర కూడా చాలా ప్రముఖమైన పాత్ర. అందులో తెలంగాణాలో ఉన్నటువంటి ఏవ్యక్తికి కూడా ఎటువంటి సందేహం ఉందని నేను అనుకోవడం లేదు. అటువంటి పాత్ర పోషించినటువంటి శ్రీమతి సోనియాగాంధీ గారి విషయమై గవర్నరు గారి ప్రసంగంలో ఎక్కడా ప్రస్తావించకపోవడం అనేది, నిజంగా తెలంగాణ ప్రజలు కూడా దీనిని ప్రశంసించరని, ఈ విషయాన్ని మరొక్కసారి పునరాలోచించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తూ మేము కూడా ఒక మోషన్ మూవ్ చేయడం జరిగింది. దానికి కూడా ప్రభుత్వం తరఫున సభ్యులందరూ ముందుకు వచ్చి ఈ గవర్నర్ ప్రసంగంలో దానిని ఉంచే విధంగా చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాను. ఉద్యమంలో పాల్గొన్న తరుణంలో అందరం కూడా మా భాష వేరు, మా యాస వేరు, మా గోస వేరు అని ప్రస్తావించడం జరిగింది. కానీ ఈరోజు గవర్నరు గారి ప్రసంగం చూసిన తరవాత మళ్లీ అదే భాష, అదే యాస ఈ ప్రాంత ఘోష ఎక్కడా వినిపించలేదు. ఈ గవర్నరు గారి ప్రసంగం మూడు అధ్యాయాలుగా ఒకటి పాస్ట్, ఒకటి ప్రజెంట్, ఒకటి ఫ్యూచర్‌గా ఉంటుందని ఊహించాను. గతంలో దేనికొరకు మనం ఉద్యమం చేశాం,

అదేవిధంగా ఈరోజు ఈ రాష్ట్రపరిస్థితి ఏమిటి? మనం ఏరంగంలో ఎక్కడున్నాం, మన ఆర్థిక వనరుల పరిస్థితి ఏమిటి? అలాగే రాబోయో రోజుల్లో మనం ఏవిధంగా ముందుకు వెళ్లాలనే విషయాన్ని మరియు ఈ రాష్ట్రం ఏవిధంగా ఉందనే విషయం పైన పూర్తిగా అవగాహన కల్పించే విధంగా ఈ గవర్నరు గారి ప్రసంగం ఉంటుందని ఆశించాం. గవర్నరు గారి ప్రసంగం ద్వారా తెలంగాణలోని ప్రతి వ్యక్తి కూడా, ఈ రోజు తెలంగాణాలోని పరిస్థితులేమిటి, మన ఆర్థిక పరిస్థితి ఏమిటి, మా అప్పుల పరిస్థితేమిటి, పరిశ్రమల పరంగా మేం ఎక్కడవున్నాము, ఎంత విద్యుత్తును ఉత్పత్తి చేస్తున్నాము, ఇలా అనేక విషయాలను తెలుసుకోవాలనుకున్నారు. విద్యుత్తు విషయానికి వస్తే, దాదాపు 2,283 మెగావాట్లు థర్మల్ విద్యుత్తు ఉందని, అదేవిధంగా 2,157 మెగావాట్ల జలవిద్యుత్తు ఉత్పత్తి ఉందని చెప్పడం జరిగింది. అయితే ఈ విషయంలో ఇంకా స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఈ రోజు థర్మల్ విద్యుత్తు ఉత్పత్తి 2,283 మెగావాట్లుంటే, దానిలో పి.ఎల్.ఆర్. ఎంతవుంది, అదేవిధంగా 2,157 మెగావాట్లు ఉన్నటువంటి జల విద్యుత్తులో పి.ఎల్.ఆర్. ఎంతవుంది, వీటిలో వాస్తవ ఉత్పత్తి ఎంతవుంది అనే లెక్కలు ఈ ప్రసంగంలో చూపించలేదు. ఆ రకంగా వాస్తవ విషయాలను ఈ ప్రసంగంలో పొందుపరచి ఉన్నట్లయితే బావుండేది. ఈ విషయాలన్నీ ప్రజలందరికీ తెలవాల్సిన అవసరం ఉంది. దేశంలో 29వ రాష్ట్రంగా నూతనంగా ఏర్పడ్డ ఈ రాష్ట్రం ఏ స్థాయినుండి ప్రారంభమైంది అనే విషయం ప్రజలందరికీ తెలియాల్సిన అవసరం వుంది. మన రాష్ట్రమంటూ ఏర్పడితే మనం మిగులు బడ్జెట్‌తో ముందుకు పోతామని మొదటినుండీ చెబుతూ వచ్చాము. కానీ, నిజంగా మనం మిగులు బడ్జెట్‌లో ఉన్నామా, మనకు వనరులు ఎక్కడ వున్నాయి, ఏరకమైన వనరులున్నాయి, ఏఏ వనరుల ద్వారా మనం ముందుకు వెళ్లే అవకాశంవుంది అనే అంశాలపై ఒక నివేదిక ఈ గవర్నరుగారి ప్రసంగం ద్వారా ఇచ్చివుంటే బావుండేదని తెలియజేస్తున్నాను. ప్రస్తుత పరిస్థితి ఈ విధంగావుంటే, భవిష్యత్ కార్యాచరణ విషయంలోకూడా ఈ ప్రసంగంలో అంతగా పేర్కొనలేదు. మన పరిశ్రమల విధానం ఏ విధంగా ఉండబోతోంది, మన పొరుగు రాష్ట్రంగా ఏర్పడ్డ ఆంధ్రప్రదేశ్‌లో

పరిశ్రమలకు ఇవ్వదలచిన రాయితీల మూలంగ, మన రాష్ట్రంనుండి పరిశ్రమలు ఆ ప్రాంతానికి తరలిపోతాయని పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో, ఇక్కడ ఉన్నటువంటి ప్రజలకు నమ్మకాన్ని, విశ్వాసాన్ని కల్పించే ప్రయత్నం గవర్నరు గారి సందేశంలో ఏ మాత్రము జరగలేదు. ఇక్కడున్నటువంటి పరిశ్రమలు కానీ, ఇక్కడ ఉన్నటువంటి ఉద్యోగాలు కానీ, ఇక్కడ ఉన్నటువంటి వనరులు కానీ తరలిపోయే అవకాశంలేదు, ఇక్కడ పూర్తి స్థాయిలో ఉద్యోగావకాశాలు మెరుగు పడతాయనే విశ్వాసాన్ని ఇక్కడ ఉన్నటువంటి యువతలో కలిగించే ప్రయత్నం ఈ గవర్నరు ప్రసంగంలో జరగలేదు.

ఇక ఉద్యోగస్తుల విషయానికి వస్తే, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగస్థులతో సమానంగా వేతనాలు మరియు వసతులు ఈ రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు కూడా కల్పిస్తామని మీరు మొదటినుండీ చెబుతూ వచ్చారు. కానీ, ఆ విషయాన్ని గవర్నరు గారి ప్రసంగంలో పొందుపరచక పోవడానికి కారణమేమిటో తెలియజేయాల్సిన అవసరంవుంది.

అదేవిధంగా, తెలంగాణా న్యాయవాదులు ఉద్యమంలో ప్రధానమైన పాత్ర పోషించారు కాబట్టి, వారికి ఒక వంద కోట్ల రూపాయలతో ఒక కార్పస్ ఫండును ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఇది చాలా సంతోషకరమైన విషయం. కానీ మిగతా అన్ని రంగాల వారికంటే మన తెలంగాణా కళాకారులు, తెలంగాణా గేయకారులు, తెలంగాణా సాహిత్యకారులు ప్రధానమైన భూమిక పోషించారు. అటువంటి వారిని ఈ రోజు మనం మరచిపోవడం తగదని తెలియజేస్తున్నాను. వారికి కూడా ఒకకార్పస్ ఫండును ఏర్పాటు చేసి, మనసహాయ సహకారాలు అందిచాల్సిన అవసరంవుందని తెలియజేస్తున్నాను. తెలంగాణా సంస్కృతిని, సాహిత్యాన్ని, తెలంగాణా కళలను శతాబ్దాలుగా అణగదొక్కుతున్నారని చెబుతూ వస్తున్నారో, అటువంటి ప్రక్రియ కొనసాగకుండా, వాటిని ముందుకు తీసుకుపోయే విధంగా ఉంటుంది కాబట్టి, వారికొరకు ఒక ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయాల్సిన అవసరం వుందని తెలియజేస్తున్నాను.

అదే విధంగా, భూమిలేని నిరుపేద దళితులందరికీ మూడు ఎకరాల భూమిని ఇస్తామని ఎన్నికల సందర్భంలో వాగ్దానం చేయడం జరిగింది. కానీ గవర్నరు గారి ప్రసంగంలో ఆ విషయాన్ని ఎక్కడా పొందుపరచలేదు. అదే విధంగా, ప్రతి నియోజక వర్గంలో లక్ష ఎకరాలకు సాగునీరు అందిస్తామని చెప్పడం జరిగింది. కానీ, ఇది ఆచరణ సాధ్యమా కాదా అనే విషయాన్ని ఆలోచించాల్సిన అవసరంవుంది. అంతేకాకుండా, క్లస్టర్‌గా ఏర్పాటుచేయాల్సిన అవసంవుంది. అన్ని నియోజక వర్గాలను ఒకే విధంగా చూడాల్సిన అవసరంలేదు. ఒక నియోజక వర్గంలో సాగునీరు అవసరం ఉండవచ్చు, ఇంకొక నియోజక వర్గంలో పారిశ్రామికీ కరణ అవసరం ఉండవచ్చు, అక్కడ లక్ష ఎకరాలకు సాగునీరు అవసరం లేకపోవచ్చు, ఇంకో ప్రాంతంలో మరో అవసరం ఉండవచ్చు, అందువల్ల, ప్రతి నియోజక వర్గానికి లక్షఎకరాలకు నీరందిస్తామనే ప్రాతిపదిక కాకుండా, ఆయా ప్రాంతాల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి చేయాల్సిన అవసరంవుంది.

ఆంధ్రప్రదేశ్‌లో గత 100 సంవత్సరాలుగా అందరికి తెలిసినటువంటి ఒక మందు తయారువుతోంది. కాళ్లనొప్పికి అదే మందు, పంటి నొప్పికి అదే మందు, చెయ్యి నొప్పికి అదే మందు, వేలు నొప్పికి అదే మందు, తల నొప్పికి, కడుపునొప్పికి అదే మందు. అదే జిందా తిలిస్మాత్, అది హైదరాబాద్‌లోనే 100 సంవత్సరాలుగా తయారవుతుంది. ఈ దేశంలో ఉన్నటువంటి పౌరులందరు కూడా ఆదరిస్తున్నటువంటి ఆ జిందా తిలిస్మాత్ ఎంతోమందికి, ఎన్నో నొప్పులను నయం చేసే విధంగా పని చేస్తుంది. ఈరోజు ప్రజల ఆదరణ పొందినటువంటి ఈప్రభుత్వం నిజంగా ఆ విధంగా పని చేయాలంటే ఏదైతే కరప్షన్ లేకుండా పని చేస్తామని మీరు చెబుతున్నారో అది మీరు పాటించిననాడు అదే ఈరాష్ట్రప్రజలకు జిందా తిలిస్మాత్‌గా పనిచేస్తుంది. ప్రభుత్వ ఉద్యోగులు అనగానే అవినీతి పరులనే ఒక ముద్ర ఉంది. కానీ ప్రభుత్వ ఉద్యోగుల్లో కేవలం పది శాతమో, పదిహేను శాతం మందికే అవినీతికి పాల్పడే అవకాశం ఉంటుంది. మిగిలిన 85/90 శాతం మంది ఉద్యోగులకు ఆ అవకాశం ఉండదు. మీరు అవినీతి లేని ప్రభుత్వాన్ని నడపడం ఎంత ముఖ్యమో, ప్రభుత్వ ఉద్యోగులలో అలసత్వం ఏర్పడకుండా

ప్రభుత్వాన్ని నడపడం కూడా అంతే ముఖ్యం. ఈరెండు అంశాలను ముందుకుతీసుకుపోయిన నాడే ప్రభుత్వం మనుగడ సాధించగలుగుతుంది, ప్రజల ఆదరణ పొందగలుగుతుంది. కాబట్టి, రానున్న రోజుల్లో ఈ రెండు అంశాల్ని తప్పకుండా ముందుకు తీసుకుపోవాల్సిన అవసరముంది.

మైనింగ్ పాలసీ గాని, వైద్యానికి సంబంధించి కొత్తగా ఎన్నో ఆసుపత్రులు నిర్మిస్తామని చెప్పారు. కాని ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ గత పది సంవత్సరాలుగా అమలుచేస్తున్నటువంటి “ఆరోగ్యశ్రీ” లాంటి పథకాలను దృష్టిలో పెట్టుకొని ముందుకుపోవాల్సిన అవసరం ఉంది. ఈరోజు ఈరాష్ట్రంలో కూటికి లేనటువంటి లక్షలాది ప్రజలు కూడా చిన్న, చిన్న గ్రామాలనుండి వచ్చి, ఆరోగ్యశ్రీ ద్వారా ఆపరేషన్ చేసుకున్నవారు ఉన్నారు. మీరేమో మండలానికి ఒక స్పెషలైయిజ్డ్ ఆసుపత్రి నిర్మిస్తామని చెబుతున్నారు. అవన్నీ పూర్తి స్థాయిలో ప్రజలకు అందుబాటులోకి వచ్చేవరకు “ఆరోగ్యశ్రీ” లాంటి పథకాలను మాత్రం కొనసాగించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అదేవిధంగా కేజీ నుండి పీజీ వరకు నిర్బంధ విద్య అంటున్నారు. దానిని కూడా పూర్తిగా ఒక ప్రణాళికా బద్ధంగా చేయాల్సిన అవసరం ఉంది. మీరు అనుకునేటువంటి ప్రణాళికలు అమలు చేసే వరకు ఇప్పుడున్నటువంటి ఫీ–రీఇంబర్స్‌మెంట్‌ను కొనసాగించాలని కోరుతున్నాను.

పింఛను విషయానికి వస్తే, మీరు వెయ్యి రూపాయల పింఛను ఇస్తామంటున్నారు చాలా సంతోషం. కానీ చాలామంది అర్హులైన వారికి పింఛను రావడం లేదు, అనర్హులైన వారికి కొంతమందికి పింఛను వస్తుంది. వీటన్నింటినీ పరిగణిలోకి తీసుకొని అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా పింఛను లభించే విధంగా చూడాల్సి బాధ్యత ప్రభుత్వంపై ఉందని తెలియజేస్తున్నాను. ప్రొఫెసర్ కె. నాగేశ్వర్ గారు మాట్లాడుతూ “రాజీవ్ రహదారి” విషయంలో నా అధ్యక్షతన ఒక కమిటీని వేశారు, అది ఏమైందో అని మాట్లాడడం జరిగింది. గతంలో “రాజీవ్ రహదారి” లో జరిగినటువంటి విషయంలో ఒక హౌజ్ కమిటీని నియమించడం జరిగింది. దానిలోనేను ఛైర్మన్‌గా మరియు నాతోపాటు కొంతమంది సభ్యులుగా

ఉన్నటువంటి సందర్భంలో "రాజీవ్ రహదారి"లో జరిగినటువంటి అక్రమాల విషయంలో కానివ్వండి, అవకతవకల విషయంలో కానివ్వండి పూర్తిస్థాయిలో నివేదికను ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం తక్షణమే దానిపై "యాక్షన్ టేకెన్ రిపోర్టు"ను ఈ హౌజ్‌కి ఇవ్వాలని కూడా మనవి చేస్తున్నాను. సభ్యులు డా.కె.నాగేశ్వర్ గారు చెప్పినట్లు రానున్న రోజుల్లో ఒక ప్రత్యేక సమావేశాన్ని అయినా ఏర్పాటు చేసి వారు సూచించినటువంటి పాలసీల మీద చర్చించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ ఈ అవకాశం ఇచ్చినటువంటి పెద్దలందరికీ ధన్యవాదాలు తెలుపుతూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ ఎస్. జగదీశ్వర్ రెడ్డి (స్థానికసంస్థలు) : అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటి శాసన పరిషత్తులో గవర్నరు గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే ప్రసంగంపై మాట్లాడానికి అవకాశం ఇచ్చిన తమరికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. దశాబ్దాల తరబడి ఉద్యమాలు చేసి, ఎంతోమంది బలిదానంతో ముఖ్యంగా 1969లో మేమంతా కూడా విద్యార్థులుగా ఉండి ఉద్యమానికి నాయకత్వం వహించిన వాళ్లం. ఇక్కడున్నటువంటి పెద్దలు శ్రీ కె.ఆర్. ఆమోస్ గారు ఆరోజు ఉన్నటువంటి ఉద్యోగస్తుల ఉద్యమానికి నాయకత్వం వహించారు. ఆరోజు నుంచి ఈరోజు వరకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడాలి, మా తెలంగాణ రాష్ట్రం మేం పాలించుకోవాలన్న ఒక ఉద్దేశ్యంతోనే మేము రాజకీయాలు నడుపుతూ వస్తున్నాం. రాజకీయాల్లోకి రావడం కూడా కేవలం తెలంగాణ అంశాన్ని దృష్టిలో పెట్టుకొని నేను రాజకీయాల్లోకి రావడం జరిగింది. 1980లో నేను ఈసభలో ఉన్నాను, తరవాత కూడా ఈ సభలో ఉంటూ వస్తున్నాను. కానీ, ఈరోజు ఉన్నంత సంతోషంగా ఎన్నడూ లేనని ఈసందర్భంగా మనవి చేస్తున్నాను. నా రాష్ట్రంలో, నా తెలంగాణ శాసనపరిషత్‌లో నాకు మాట్లాడే అవకాశం వచ్చినందుకు నిజంగా సంతోషం వేస్తుంది. నా జన్మ ధన్యమైందని తెలుపుతున్నాను. ఏ ఆశయంతో నేను రాజకీయాల్లోకి వచ్చానో, ఆ ఆశయం పూర్తయిందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఈ ఆశయాన్ని పూర్తి చేయడం కొరకు ఎంతోమంది త్యాగాలు, ప్రాణ త్యాగాలు చేశారు. 1969 ఉద్యమంలో 369మంది పోలీస్ తూటాలకు

బలి అయ్యారు. ఆతరువాత జరిగిన ఉద్యమంలో దాదాపుగా 2500మంది ఆత్మబలిదానం చేశారు. ఇంతమంది బలిదానం తరవాత, ఇంతమంది త్యాగాల తరవాత, మరి ఈసమాజంలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరి యొక్క పార్టిసిపేషన్ తరవాతనే ఈ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది. ఈ ఆవిర్భావాన్ని కూడా కొంత పరిశీలించాల్సినటువంటి అవసరం వచ్చింది. ఒక రాజకీయ నిర్ణయం తీసుకునేటప్పుడు ఉద్యమం చివరలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడబోయే ముందు రాజకీయ నిర్ణయం తీసుకొనే అవసరం వచ్చినప్పుడు ఈదేశంలో ధైర్యంగా అన్ని పార్టీలను ఒప్పించి, అందరి సభ్యులను ఒప్పించి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసినటువంటి ఘనత కేవలం శ్రీమతి సోనియాగాంధీ గారిది మాత్రమే.

1.20 ము. శ్రీమతి సోనియాగాంధీ గారు ఎన్నో అవమానాలకు గురై సిడబ్ల్యుసి నిర్ణయం తరువాత ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇవ్వాలని నిర్ణయించారు. ఆంధ్రా ప్రాంతంలో ఇందిరాగాంధీ గారు గానీ, రాజీవ్ గాంధీ గారు గాని వీరి కుటుంబాన్ని ఎన్ని అవమానాలకు గురిచేశారో మనమందరం చూశాము. అయినా కూడా వారు ధైర్యంగా పార్లమెంటులోని ఉభయసభలలో ఈ బిల్లు పెట్టి, పాస్ చేయించి తెలంగాణా రాష్ట్రం ఇచ్చిన సంగతి మన దేశంలోనే కాకుండా, ప్రపంచం అంతటికీ తెలుసు. అటువంటి విషయంలో కనీసం ఆవిడకి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు గవర్నరు గారి ప్రసంగంలో చెప్పకపోవడం నిజంగా నాకు బాధవేస్తోంది. రాజకీయాలకు అతీతంగా ఇప్పటికైనా ఈ అమెండ్‌మెంటును పెద్దమనసుతో ఇన్‌కార్పొరేట్‌చేయాలని తమ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. నిన్నటినుంచి చాలామంది పెద్దలు మాట్లాడుతున్నారు. క్రొత్తగా ప్రభుత్వం ఏర్పడింది. ఈ తెలంగాణా ప్రజలు ఎందుకొరకు రాష్ట్రం కావాలని కోరుకున్నారో, వారి వాగ్దానాలను, ఆకాంక్షలను నెరవేర్చేవిధంగా ఈ ప్రభుత్వం వస్తే వారికి ఉద్యోగాలు, భూములు, ఇళ్లు, నీళ్లు రావడం వలన మా వ్యవసాయాన్ని మేమే పండించుకుంటామని ఎన్నో ఆశలతో వారంతా ఎదురుచూస్తున్నారు. వారికి అనుకూలంగా ఈ ప్రభుత్వం పనిచేస్తుందని ఆశిస్తున్నాను. గవర్నరుగారి ప్రసంగంలో చెప్పిన అంశాలన్నీ ఈ ప్రభుత్వం అమలుచేస్తే తప్పకుండా ఈ

ప్రజలు మిమ్మల్ని ఆశీర్వదిస్తారని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. కాంగ్రెస్ పార్టీ తరఫునుంచి మా పెద్దలు చెప్పినట్లుగా నిర్మాణాత్మకమైన సూచనలు సలహాలు, సహాయసహకారాలు అందిస్తామని మనవిచేస్తున్నాను.

ఈ తెలంగాణా ప్రత్యేక రాష్ట్రం కాకముందు ఆంధ్ర ప్రాంతంలో అన్నింటికంటే మహబూబ్‌నగర్ జిల్లా ఎక్కువగా అన్యాయానికి గురైనది. ఆ జిల్లాలో స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి 2004వ సంవత్సరం వరకు కేవలం లక్ష ఎకరాలకు మాత్రమే నీళ్లు ఇవ్వడం జరిగింది. ఆ తరువాత కొన్ని ప్రాజెక్టులు ప్రారంభించబడ్డాయి. కాబట్టి, ఈ ప్రభుత్వం ఆ ప్రాంతంలో త్వరితగతిన ప్రాజెక్టులను నిర్మించి సుమారు 8 లక్షల ఎకరాలకు నీరందిస్తామన్న వాగ్దానాన్ని నెరవేరుస్తారని ఆశిస్తున్నాను. ఇక పాలమూరు ఎత్తిపోతల పథకానికి సంబంధించి తెలంగాణా రాష్ట్రం రాకముందు దీనిని జాతీయ ప్రాజెక్టుగా గుర్తింపు తీసుకురావాలని గ్రూప్ ఆఫ్ మినిస్టర్సుకు కూడా మేము విజ్ఞప్తి చేశాము. ఆరోజు ఈ ప్రాంతాలకు వచ్చిన శ్రీమతి సుష్మా స్వరాజ్‌గారు ఈ ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా చేస్తామని చెప్పారు. ప్రతి సమావేశంలోను ఈ ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా చేస్తామని శ్రీమతి సోనియాగాంధీగారు కూడా చెప్పారు. కానీ, దురదృష్టం ఏమిటంటే, కేసీఆర్‌గారు ఢిల్లీకి వెళ్ళి ఇచ్చిన రిప్రజెంటేషన్‌లో ప్రాణహిత, చేవెళ్ళ ప్రాజెక్టులను మాత్రమే జాతీయ ప్రాజెక్టులుగా చేయాలని అన్నారు. నేను కేసీఆర్‌గారికి విజ్ఞప్తి చేసేదేమిటంటే.. ఈ ప్రాజెక్టును కూడా జాతీయ ప్రాజెక్టుగా చేయడానికి మా వంతు సహాయసహకారాలు అందిస్తామని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ పాలమూరు ప్రాజెక్టు వస్తే తప్ప మహబూబ్‌నగర్ జిల్లాకు నీరు అందే పరిస్థితి లేదని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. అదేవిధంగా మరొకసారి గవర్నరుగారి ప్రసంగంలో శ్రీమతి సోనియాగాంధిగారికి ఈ ప్రభుత్వం ధన్యవాదాలు తెలియజేస్తుందని ఆశిస్తూ నా ప్రసంగాన్ని ముగిస్తున్నాను. ధన్యవాదాలు అధ్యక్షా.

శ్రీ పోట్ల నాగేశ్వరరావు (స్థానికసంస్థలు) : అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలియజేసే క్రమంలో నాకు అవకాశం కల్పించినందుకు మీకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. కనీసం నేను మాట్లాడేటప్పుడు మన సభా నాయకులు

అయినా ఉంటే బాగుంటుందని అనుకున్నాను కానీ, ఇంత నీరుకారిపోతుందని అనుకోలేదు. నిన్నటిరోజున శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డిగారు చాలా ఆనందంగా మాట్లాడుతుంటే, నేను ఆయనది నవ్వు ముఖమేమో అనుకున్నాను. కానీ, ఈ రోజు ఆయన నవ్వుకుంటూ మాట్లాడే పద్ధతి చూస్తే, అందులోనే హాస్యం కూడా ఉందని నాకు అలా అన్పించింది. ఎందుకంటే, గవర్నరుగారి ప్రసంగమే హాస్యాస్పదంగా ఉంది. అది తెలిసి ఆయనకే నవ్వు వచ్చి ఉంటుంది. అధ్యక్షా, ఒక అరుదైన అవకాశం టిఆర్ఎస్ పార్టీకి వచ్చింది. ప్రపంచంలో చాలా తక్కువ మందికి ఉద్యమాలు చేసి, ఆ ఫలాలు అందుకుని ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేలా అధికార స్థానంలో కూర్చునే అవకాశం నాకు తెలిసి చైనాలో మావోకు, దక్షిణాఫ్రికాలో నెల్సన్ మండేలాకు, క్యూబాలో ఫిడేల్ కాస్ట్రోకి మాత్రమే అవకాశం దక్కింది. మన దేశంలో ప్రఫుల్లకుమార్ మహంతకు, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీ కె. చంద్రశేఖరరావు గారికి దక్కింది. ప్రస్తుతం వారు ఆ ఉద్యమంలో ఉన్నారు అనే దాని నుంచి బయటకు రావలసిన సమయం వచ్చింది. ఉద్యమంలో ఉన్నప్పుడు ప్రవర్తన ఏవిధంగా ఉండాలి, రాజ్యాధికారం చేతికి వచ్చిన తరువాత ఏ విధంగా ఉండాలనే వ్యత్యాసం తెలుసుకోవలసినవసరం ఎంతైనా ఉంది. అలాగే అధికారులు, ప్రజాస్వామ్యవాదులు, విద్యార్థులు, టిఆర్ఎస్ పార్టీ, మిగతా రాజకీయ పార్టీలు అన్నీ కలిసి పోరాటం చేశారు. కానీ, ఉద్యమానికి అధికారానికి మధ్య ఒక లక్ష్మణ రేఖ ఉండవలసినవసరం ఉందని భారత రాజ్యాంగంలోనే చెప్పబడిందనే విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను.

ఆ రేఖను పాలకులు, అధికారులు దాటినా ప్రభుత్వానికి, ప్రజలకు ప్రమాదం ఏర్పడుతుందని గుర్తుచేస్తున్నాను. సుదీర్ఘకాలం పాటు ఉద్యమం చేశారు. ప్రపంచ ఉద్యమాలకు దీటుగా ఒక్క రక్తంబొట్టు కూడా నేలరాలకుండా పోరాటంచేసి సాధించిన ఘనత ఈ తెలంగాణా ఉద్యమం చేసిన నాయకులది. దానికి అగ్రభాగాన నిలిచింది కూడా కెసిఆర్ అని ఈ సందర్భంగా తెలియజేస్తూ ఆయనను అభినందిస్తున్నాను. సుమారు 60 ఏళ్ళ ఉద్యమాన్ని, మధ్యలో నీరుకారిన ఉద్యమాన్ని నిలబెట్టి ఎటువంటి బుల్లెట్లకు గురి కాకుండా, ఒక్క రక్తం చుక్క

నేలమీద పడకుండా తెలంగాణా సాధించినటువంటి కీర్తి, ఘనత ఈ తెలంగాణా ప్రజలదేనని చెప్పి ఈ సందర్భంగా గుర్తుచేసుకోవలసిన అవసరం ఉందని మీ ద్వారా తెలియజేస్తున్నాను. కోటి ఆశలతో, కోటి రతనాల వీణ నా తెలంగాణా అన్నట్లుగా ఈ కోటి కాంక్షలను నెరవేర్చే బాధ్యత ఈ రోజు ఈ ప్రభుత్వం మీద ఉందని తమ ద్వారా మనవి చేస్తున్నాను.

ఇక మీరు ఇస్తామన్న గృహనిర్మాణం అత్యంత ప్రాధాన్యం వహించినటువంటి పథకం. మీ ద్వారా ఈ ప్రభుత్వానికి ఒక విషయం గుర్తుచేయదలచుకున్నాను. అదేమిటంటే, ఈ ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసిన తరువాత కేసిఆర్‌గారు ముఖ్యమంత్రి అయిన తరువాత ధరలలో ఎటువంటి పెరుగుదల లేకపోయినా సిమెంటు బస్తాకు ధర మాత్రం ఒక్క రోజులో వంద రూపాయల వరకు పెరగడం, దానివెనుక ఈ ప్రభుత్వాన్ని కొంచెం అనుమానించవలసిన పరిస్థితి ఏర్పడిందనే విషయాన్ని గుర్తు చేస్తున్నాను. ఈ పాలక వర్గాలకు సంబంధించిన వారు ఎవరైనా సిమెంటు పరిశ్రమలను పెట్టారా? దానికి సంబంధించి ఈ ప్రభుత్వం పరిశీలన చేయవలసిఉంటుంది. ధరల పెరుగుదలను, అవినీతిని ఆపుతామన్నారు కానీ ఒక్క రోజులో సిమెంటు బస్తా ధర రూ.310లకు చేరవలసినవసరం ఎందుకు కలిగింది? దీనికి సమాధానాన్ని ఈ ప్రభుత్వం నెత్తిమీద వేసుకోవలసినవసరం ఎంతైనా ఉంది. ఈ విధంగా ధరలు పెరిగితే గృహనిర్మాణం ఏవిధంగా చేస్తారనే ప్రశ్న మాకు తలెత్తుతోంది. ఈ పద్ధతిలో పెరుగుతన్న ధరలను మీరు నియంత్రించలేకపోతే చాలా కష్టమవుతోంది. ముఖ్యంగా వ్యవసాయ ఋణాలకు సంబంధించిన అంశంలో అందరూ పంట ఋణాలని అంటున్నారు. అధికారుల చేతుల్లో నలిగిపోయి భూముల తాలూకు కాగితాలు, హక్కుల పత్రాలు లేక బ్యాంకులలో హక్కుల పత్రాలు చూపించలేక వారికి ఋణాలు రాకపోయేసరికి బంగారం కుదువ పెట్టి వ్యవసాయ ఋణాలు తీసుకుంటున్నారు. నేను కూడా బంగారం కుదువ పెట్టి వ్యవసాయ ఋణం తీసుకున్నాను. దానిని క్రాప్ హాలిడే అని మీరనరా? మీ నిర్వచనంలో అది క్రాప్ హాలిడే క్రిందకు రాదా? అందుకే నేను మిమ్మల్ని అడిగేదేమిటంటే దీనిని అధ్యయనం చేయండి. ప్రభుత్వం

తొందరపాటుగా వ్యవహరించిందనే విషయాన్ని ఇప్పటికే మీరు గుర్తించారు. తప్పు తెలుసుకున్నందుకు కూడా వారిని అభినందిస్తున్నాను.

ఈ రోజున తెలంగాణా ప్రజల ఆశయం నెరవేరిందని సంతోషపడుతుంటే, మీరు నెంబరు ప్లేట్లు మార్చాలని క్రొత్త విధానం తెచ్చారు. ఎందుకు అధ్యక్షా, మా మీద అంత భారం వేస్తున్నారు. మా వాహనాలకున్న నెంబరు ప్లేట్లు మార్చమని ఈ ప్రజలంటే, ఈ ప్రభుత్వం బలవంతంగా ప్రజలమీద రుద్దదలుచుకున్నారా అనేది కూడా మీరు స్పష్టం చేయవలసినవసరం ఉంది. మా కోసం వచ్చిన తెలంగాణా అని సంతోషపడుతుంటే మళ్ళీ మా మీద భారం వేస్తున్నారని అనుకునే పరిస్థితిని తీసుకురావద్దని మనవిచేస్తున్నాను. ఇక్కడకు కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు తదితర ప్రాంతాల నుంచి వచ్చిన వాహనాలు ఇక్కడ తిరగడం లేదా? క్రొత్తగా వాహనాలు కొనుక్కునే వారికి ఈ తెలంగాణాకు సంబంధించి రిజిస్ట్రేషన్లు పెట్టండి కానీ ఈ భారం మా మీద ఎందుకు వేస్తారని ప్రజలు అడిగితే, మీ దగ్గర సమాధానం లేకుండా పోతుందని మనవిచేస్తున్నాను. ఎట్టిపరిస్థితులలో కచ్చితంగా దీనిని సహించేది లేదని తమద్వారా తెలియజేస్తున్నాను. అధ్యక్షా, మేము చెప్పిన అంశాలను గౌరవ సభ్యులు నోట్ చేసుకుని ముఖ్యమంత్రిగారికి తెలియపరచమనండి.

అధ్యక్షా, ఈ ప్రభుత్వం రాజ్యాంగం మీద ప్రమాణం చేసి, క్యాబినెట్ సమావేశం ఏర్పాటు చేశారో, ఒక క్యాబినెట్ మంత్రి ఒక తీరుగా మాట్లాడితే, మరొక క్యాబినెట్ మంత్రి సంబంధం లేదని చెపితే ఇది సమిష్టి బాధ్యత క్రిందకు రాదు. It is the reciprocal and total responsibility of the Cabinet ఒకరు మాట్లాడినా, ఇద్దరు మాట్లాడినా you cannot deviate from it. ఈ సభలో పెద్దలు చాలామంది మాట్లాడారు. మేము ఇప్పటికిప్పుడు ఈ ప్రభుత్వాన్ని విమర్శించదలచుకోలేదు. ఈ ప్రభుత్వం బాగా వర్ధిల్లాలని, ప్రజారంజకమైన పరిపాలన తీసుకురావాలని, ప్రజలు అభినందించేట్లుగా వీలు కల్పించాలని కోరుకుంటున్నాను. రిజర్వేషన్లకు సంబంధించి అయినా, వ్యవసాయ ఋణాలు, పంట ఋణాలు, రైతులకు గిట్టుబాటు ధర, విద్యకు సంబంధించి ఏదైనా సరే అందరూ సంతోషంగా ఉండేలా ఈ ప్రభుత్వం వ్యవహరిస్తుందని కోరుకుంటున్నాను.

అలాగే, మూడు లక్షల మంది చిన్నారులు పుట్టిన తరువాత మరికొంతమంది తల్లి గర్భంలోనే చనిపోతున్నారు. ఈ రాష్ట్రంలో ఇంత మంది పిల్లలు చనిపోతున్నా, వాళ్ళకి (ఆ తల్లులకు) ప్రస్తుతం ఓటు హక్కు లేదు కాబట్టి, వారిని గురించి పట్టించుకునే వారు లేరు. ఎవరైతే ఓట్లు వేస్తారో, వారిని గురించి మాత్రమే మాట్లాడుతున్నారు. మీ ద్వారా ఈ ప్రభుత్వానికి తెలియజేయదలచుకున్నది ఏమిటంటే ప్రజలకు మెరుగైన ఆరోగ్యశ్రీ సేవలు అందిస్తామని అన్నారు కానీ, ఈ ప్రస్తావన గవర్నరుగారి ప్రసంగంలో ఎక్కడా పలికించలేదు. పలకకపోయినప్పటికీ మీరు ఏర్పాటుచేయబోయే నిమ్స్ తరహా ఆసుపత్రులకు లింక్ చేయండి తప్ప ప్రైవేటు ఆసుపత్రులకు లింక్ చేయవద్దు. ఎందుకంటే, అక్కడకి వెడితే డబ్బా పోయే శని పట్టే అన్న చందంగా ఉంటోంది. ఆరోగ్యశ్రీని ప్రభుత్వ ఆసుపత్రులకు అటాచ్ చేస్తే ఆ డబ్బులు ప్రభుత్వానికే వెడతాయి కాబట్టి దీనిని ఆ విధంగా చేయాలని తమద్వారా ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఉపాధి హామీని వ్యవసాయానికి అనుసంధానం (లింక్) చేయమని కోరుతున్నాము. సంవత్సరానికి సుమారు రూ.65,000కోట్లు ఈ ఉపాధి హామీ ద్వారా డబ్బు బయటకు పోతోంది. రాజుల సొమ్ము రాళ్ళపాలయినట్లుగా ఉంది. కానీ ప్రజలకు ఆస్తులు సృష్టించబడడం లేదు. ప్రజలకు ఆ డబ్బుల ద్వారా శాశ్వతమైన ప్రయోజనం కలగడం లేదని తెలియజేస్తున్నాను. కాబట్టి, ఈ ఉపాధి హామీని వ్యవసాయానికి లింక్ చేయమని కోరుతున్నాను. అలాగే, నాణ్యత గల విత్తనాలు లభించకపోవడంతో వ్యవసాయం గిట్టుబాటు కాక ఈరోజు గ్రామీణ ప్రాంతాలలో సగానికి సగం వ్యవసాయం పడిపోయింది. అందుకే వ్యవసాయాన్ని బ్రతికించి గ్రామీణ ప్రాంతాల నుంచి అర్బన్ ఏరియాకు వలసలు ఆపాలి. ఇప్పటికే అర్బనైజేషన్ దాదాపు 27శాతానికి చేరిపోయింది. అంతేగాకుండా, ఈ శాతం ఇంకా 40 శాతానికి చేరే ప్రమాదం ఉందని హెచ్చరికలు కూడా చేస్తున్నారు.

**1.40 మ.** అందుకని ఈ అర్బనైజేషన్‌ని ఆపండి. గ్రామాల నుంచి వలసలు వస్తున్నారంటే, వ్యవసాయం గిట్టుబాటు కావడం లేదు. అక్కడ కరంటు లేకపోవడం వల్ల ఎటువంటి ఉపాధి అవకాశాలు, సౌకర్యాలు లేకపోవడంతో గ్రామాల

నుంచి పట్టణాలకు వలస వస్తున్నారు. కాబట్టి, ఆ వలసలను ఆపండి. అందుకోసం ప్రతి మండలాన్ని ఒక ఇండస్ట్రియల్ హబ్‌గా తయారు చేయండి. తద్వారా మండల కేంద్రంలో సుమారు 1,000 నుంచి 1500 మంది వరకూ అక్కడ ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించినట్లయితే, అక్కడ ఉన్న వాళ్ళ కొనుగోలు శక్తి పెరిగి అనుబంధంగా వ్యవసాయం, పాలు, కోళ్ల పరిశ్రమ, కూరగాయలు మొదలైన పరిశ్రమలకు కూడా అవకాశాలు ఏర్పడడానికి ఆస్కారం ఉంది. అధ్యక్షా, నాకు మాట్లాడడానికి అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కొంపల్లి యాదవరెడ్డి (అసెంబ్లీ) : అధ్యక్షా, చరిత్రాత్మకమైన ఈ చట్టసభలో మాట్లాడడానికి అవకాశం కల్పించిన మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. మొట్టమొదట తెలంగాణా ప్రభుత్వాన్ని చేపట్టిన టిఆర్ఎస్ పార్టీకి, నాయకులందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ, ఈ గవర్నరుగారి ప్రసంగానికి సంబంధించి నేను రెండు విషయాలు మీ ముందు ఉంచదలకున్నాను. ఎందుకంటే, సభలో పెద్దలు, వక్తలు చాలా విషయాలు చర్చించారు కాబట్టి, వాటిని చర్విత చరణం చేయడం నా ఉద్దేశ్యం కాదు. కానీ ఒక్క విషయం ఈ తెలంగాణా రాష్ట్రసాధనలో మిత్రులు శ్రీ కె. స్వామిగౌడ్‌గారు చాలా చక్కగా చెప్పారు. తెలంగాణా ప్రతి పౌరుడు రాజకీయ పార్టీలు, నాయకులు అందరూ కృషి చేశారు. ఒకవేళ ఎవరికైనా కృషి చేయడానికి ఇబ్బందికరమైన అవస్థ వచ్చినప్పుడు వారు మనసులోనైనా కోరుకున్నారు కాబట్టి, ఈ రాష్ట్రసాధనలో అందరూ భాగస్వాములైనందుకు అందరికీ ఆ క్రెడిట్‌ని ఆపాదిస్తూ, అందరికీ అభినందనలు తెలియజేయవలసిన బాధ్యత మనపైన ఉంది. కౌన్సిల్‌కి మాత్రం ఇందులో ఒక ప్రత్యేక/ముఖ్యమైన పాత్ర ఉందని మాత్రం మన మిత్రులందరికీ మరొకసారి మీ ద్వారా తెలియజేస్తున్నాను. ఈ చట్టసభలో అధ్యక్షులుగా ఉన్న డా. చక్రపాణి గారు ఆ ప్రాంతానికి చెందినప్పటికీ, మనందరం పార్టీలకు అతీతంగా మనం ప్రాంతాలకు అతీతంగా అన్‌అఫీషియల్ రిజల్యూషన్ మూవ్ చేసినప్పుడు దానిని వారే చొరవ తీసుకుని స్వయంగా చదివి ఈ చట్టసభలో ఒక రిజల్యూషన్ చేయడం జరిగింది కాబట్టి,

ఈ సభకు గణనీయమైన పాత్ర ఇంతకు ముందే తీసుకువచ్చాము. అలాగే బిల్లు వచ్చినప్పుడు కూడా ప్రతి సభ్యుడు ప్రతిక్షణం దానిని కాపాడడానికి ప్రయత్నం చేశారు కాబట్టి, ప్రత్యేకంగా ఈ తెలంగాణా చట్టసభకు/కౌన్సిల్‌కి ప్రత్యేకంగా ధన్యవాదాలు చెప్పవలసిన బాధ్యత ఉందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఈ ప్రభుత్వం చాలా యాంబీషియస్ అజెండాతో రావడం జరిగింది. గవర్నరుగారి ప్రసంగంలో అనేక విషయాల గురించి సభలో చాలామంది పెద్దలు చర్చించారు. వాటన్నింటిని సాధించాలని మనస్ఫూర్తిగా కోరుతూ, మా అందరి సహకారం పూర్తిగా ఉంటుంది కానీ, ఏ విషయమైనా మీరు మరచినట్లయితే, ఇబ్బందికరమైన పరిస్థితులు మీ ప్రభుత్వం ముందు ఉంటాయని, ఆ బాధ్యత వహించవలసినవసరం కూడా మీ మీద ఉందని తెలియజేస్తున్నాను. తెలంగాణా సాధనలో అందరితో పాటు మా మిత్రులందరూ కలిసి ఒక అమెండ్‌మెంట్‌ను ఇచ్చామని చెప్పారు. దానిని పెద్దమనసుతో శ్రీమతి సోనియాగాంధీగారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేసే అంశాన్ని ఇందులో చేరిస్తే చాలా బాగుంటుందని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాం. ఎందుకంటే, శ్రీమతి సోనియాంధీగారి ధైర్యసాహసాలు చేయకపోతే ఈ తెలంగాణా రాష్ట్రం రావడం అంత సులభం కాదనేది ప్రతిపౌరుడికి తెలుసు కాబట్టి, వారు గణనీయమైన పాత్ర పోషించారు కాబట్టి, వారికి ఆ స్థానాన్ని కల్పించవలసిన బాధ్యత మన మీద ఉంది కాబట్టి, వారికి ధన్యవాదాలు తెలియజేసే అంశాన్ని అందులో చేర్చాలని కోరుతున్నాను.

ప్రధానంగా ఈ ఉద్యమంలో ఉద్యోగస్తులు వెన్నెముకగా నిలిస్తే, విద్యార్థులు దానికి ఊపిరి పోసిన మాట వాస్తవం. న్యాయవాదులు, పౌరులు అనేకమంది ఈ ఉద్యమంలో పాలుపంచుకున్నారు. వీటన్నింటికంటే ప్రధానమైన పాత్ర కవులది, కళాకారులు, గాయకులది. కాబట్టి, వీరిని మనం మరచిపోతే అంతకన్నా దారుణం ఇంకొకటి ఉండదు. కవులు, కళాకారులు తమ పాటల ద్వారా ఎప్పుడూ ఉద్యమాన్ని సజీవంగా ఉంచుతూ, ఉత్సాహం కలిగిస్తూ, ప్రతి పల్లెలో ఎన్నో రకాల పాటలు పాడి ఉద్యమాన్ని ఎలా ముందుకు తీసుకువెళ్ళారో అందరికీ తెలుసు. ఎన్ని వేల

ధూంధాంలు జరిగాయో ఇప్పటివరకూ ఎవరికీ లెక్కలేకపోవచ్చు. అందుకొరకే నేను చెప్పేదేమిటంటే దీనికి నాంది పలికిన పెద్దలు చాలామంది ఉన్నారు, వారిని గుర్తుచేసుకోవలసినవసరం ఎంతైనా ఉంది. అందులో ముఖ్యులు శ్రీ గద్దర్, గోరేటి వెంకన్న, అందెశ్రీ, రసమయి మొదలైనవారు ఎంతోమంది పల్లెల్లో గాయకులుగా తయారయ్యి, ఈ ఉద్యమంలో ప్రధాన భూమికను పోషించారు. అవసరమైతే ఈ ప్రభుత్వం సువూరు రూ.500కోట్ల కార్పస్ ఫండ్ పెట్టి దానిని ప్రోత్సహించవలసిన బాధ్యత మనందరిపైన ఉన్నది. ఎందుకంటే, మనం ఈ రాష్ట్రం వచ్చిన సందర్భంగా ఎక్కడ చూసినా ఈ పాటలే మనకు వినిపిస్తాయి. "పొడుస్తున్న పొద్దుపైన నడుస్తున్న కాలమా పోరు తెలంగాణామా, కోట్లాది ప్రాణామా" అనేవి వినిపిస్తున్నాయి. ఈ అంశాలను ఎవరూ మరచిపోలేరు కాబట్టి, దీనికి ఒక గణనీయమైన పాత్రను వారికి ఇవ్వవలసిందే, దానిని ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాం.

అధ్యక్షా, అనేక విషయాలు చాలామంది పెద్దలు అన్ని విషయాలు చెప్పారు. ప్రస్తుతం మన జిల్లాలను పునర్నిర్మించి క్రొత్త జిల్లాలుగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకురావలసినవసరం ప్రభుత్వం ముందుంది. వీటికి సంబంధించి ఏ విధమైన నిర్ణయాలు తీసుకుంటారనే అంశంపైన ప్రభుత్వం చాలా చిత్తశుద్ధితో వ్యవహరించవలసినవసరం ఉంది. ఎందుకంటే, జిల్లాపరిషత్తు ఎలక్షన్లు వస్తున్నాయి, ఈ జిల్లాలు క్రొత్తగా చేసిన తరువాత ఈ జిల్లా పరిషత్తుల పరిధి ఒక జిల్లాకు ఉంటుందా, 10 జిల్లాలకు మారుతుందా, రెండు, మూడు జిల్లాలు కలిసి ఒక పరిషత్తుగా మారుతుందా మొదలైన అంశాలన్నీ ఆలోచించకుండా ఇప్పుడు ఆ ఎన్నికలు చేసేస్తే ఎలా? మన సభలో సీనియర్ మంత్రిగారు కూడా ఉన్నారు, ఆయన పంచాయతీరాజ్ వ్యవస్థలో చాలా అనుభవజ్ఞులు కాబట్టి, ఈ విషయాన్ని తక్షణమే చర్చించి, ఈ పంచాయతీల పరిధి అంశాన్ని ఎన్నికల ముందు తీసుకుంటారా, ఎన్నికలయ్యాక తీసుకుంటారా అనేది పరిశీలించి నిర్ణయం తీసుకోవలసినవసరం ఉంది.

అధ్యక్షా, ఇంత పెద్ద ఉద్యమం తరువాత వచ్చిన ఈ రాష్ట్ర ప్రజల అనేక రకాల ఊహాలను తెలుసుకున్నట్లయితే, వారు ఆశించినవి సాధ్యం కాకపోవచ్చు కానీ, ఏవైతే సాధ్యపడతాయో వాటిపట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకపోతే ప్రజలు క్షమిస్తారా లేదా అనేది మన ముందుంచుకుని, అన్నింటికంటే ప్రముఖంగా ఏవైతే చర్చించామో వాటన్నింటిని దృష్టిలో పెట్టుకుని, ఈ నిర్ణయాలు త్వరితంగా తీసుకుని, ఈ ప్రభుత్వం సాఫీగా నడవాలని, ప్రజల మన్నన పొందాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను. ధన్యవాదాలు.

శ్రీ డి. రాజేశ్వర రావు (నామినేటెడ్) : అధ్యక్షా, ఈ రోజు తెలంగాణా వచ్చిన తరువాత మొట్టమొదటిసారిగా శాసనమండలిలో మాట్లాడడానికి అవకాశం కల్పించినందుకు ఛైర్మన్‌గారికి ధన్యవాదాలు తెలియజేస్తూ, మీరు ఇచ్చిన సమయంలో రెండు, మూడు విషయాలు చెప్పి, విమర్శలకు పోకుండా, గవర్నమెంటు ప్రజల మన్ననలు పొంది ఒక మంచి నిర్ణయం తీసుకోవాలి. అలాగే నాయకుల మాటలను ప్రజలు నమ్మి వారికి ఓట్లు వేసి, తెలంగాణాలో టిఆర్ఎస్ గవర్నమెంటును తీసుకురావడం జరిగింది. ఆ ప్రభుత్వానికి భగవంతుడు మంచి ఆలోచనలు ఇచ్చి, మంచి పనులు చేయాలని, ఇంకా అందరి మన్ననలు పొందవలసినవసరం ఎంతైనా ఉందని తమ ద్వారా మనవిచేస్తున్నాను. ఏదైతే ఈ ప్రభుత్వం ఎన్నికలలో వాగ్దానాలు చేశారో, ఎన్ని రకాల ఎస్టీలు, మైనారిటీలు, బిసిలు, రైతుల విషయంలో ఎన్నో వాగ్దానాలు చేయడం జరిగింది. భగవంతుడు వారికి మంచి వనరులు, ఆలోచనలు, డబ్బులు ఇచ్చి, వారిని మరింత బలోపేతం చేసి ప్రజలకు ఇచ్చిన మాటను నెరవేర్చడంలో ముందుకు వెళ్ళాలని కోరుకుంటున్నాం . ఈ తెలంగాణా రావడంలో యువకులు, కుల సంఘాలు, ఉద్యోగులు ఎంతోమంది పోరాడి ప్రజలను చైతన్యవంతులను చేయడంలో ఈ ప్రభుత్వం రావడంలో వారందరూ ముఖ్యపాత్ర వహించడం జరిగింది. ఈ ఉద్యమంలో ఎవరైతే ప్రాణాలు కోల్పోయారో వారి కుటుంబాలకు డబ్బులు మరియు ఉద్యోగ అవకాశాన్ని కల్పిస్తామని అన్నారు. కానీ, మా కామారెడ్డి జిల్లాలో ఒక పోలీస్ కానిస్టేబుల్ కూడా చనిపోయారు కాబట్టి అతని కుటుంబానికి కూడా

సహాయం చేయాలని ఈ విషయాన్ని కూడా గవర్నరుగారి ప్రసంగంలో పొందుపరచారు కాబట్టి నేను మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను.

అదేవిధంగా ఎస్సీలు, ఎస్టీలకు ప్రత్యేకంగా వారి అభివృద్ధి కొరకు రూ.50వేల కోట్లతో ఈ 5 సంవత్సరాలలో వారి అభివృద్ధికొరకు ప్రణాళికలను కేటాయించడం జరిగింది. గవర్నరుగారి ప్రసంగంలో మొదటగా వారు ఈ అంశాన్నే తీసుకోవడం జరిగింది. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో అణగారిన వర్గాల కొరకు ఈ భారతదేశంలో ఎక్కడా జరగని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో సబ్‌ప్లాన్‌ను తీసుకురావడం జరిగింది. జనాభా ప్రాతిపదిక ఆధారంగా ఎవరికి రావలసిన సొమ్మును వారికే ఖర్చుపెట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వ హయాములో నిర్ణయం తీసుకోవడం జరిగింది. అదే పద్ధతిని ఈ రోజు గవర్నరుగారి ప్రసంగంలో చెప్పడం జరిగింది. అదేరకంగా ఎస్సీలకు 3 ఎకరాల భూమిని ఇస్తామని అన్నారు, చాలా సంతోషం. ఈ తెలంగాణా రాష్ట్రంలో భూ పంపిణీకి సంబంధించి మండల, జిల్లా స్థాయిలలో ఎక్కడా కూడా స్థలం లేదు. ఎక్కడైనా ఉందంటే అది రాళ్ళు, గుట్టలలో రైతులు సాగు చేసుకోలేని, నీరు రాని ప్రాంతాలలో ఉంది. మేము ప్రభుత్వంతో మీ ద్వారా మనవి చేసేదేమిటంటే, ఎస్సీలకు ఇచ్చేదో మంచి భూమి ఇవ్వాలి. వారి భవిష్యత్తును బాగుచేయాలి. వారిని కూడా లక్షాధికారులను చేసి, వారు ఆర్థికంగా బాగుండి, వారి పిల్లలను బాగుచేసుకుని, వారి పిల్లలు ఉన్నత స్థితిలో ఉండాలని మీరు ఏదైతే ఆలోచన చేశారో, దానిప్రకారం భూమిని కొనుగోలు చేసి, సారవంతమైన భూమిని ఇవ్వాలని కోరుతున్నాను. ఎస్సీ, ఎస్టీలకు గతంలో ఇచ్చిన భూములు రాళ్ళు, కొండ గుట్టలలో ఉండడం వలన ఇందిరా జలప్రభ పథకం ద్వారా బోర్లు మంజూరయ్యాయి. గ్రౌండ్‌వాటర్‌కు సంబంధించి వారు నివేదికలు ఇస్తేనే బోర్లు మంజూరవుతాయని అన్నారు. కానీ, గుట్లలో, చెట్లలో నీళ్ళు పడకవారు రిపోర్టును యాంటీగా ఇచ్చారు. అక్కడ ప్రజలకు నీళ్ళు లేక ఆ ఇచ్చిన భూములు కూడా పనికి రాకుండా చాలా అధ్వాన్నమైన పరిస్థితులను ఎదుర్కొన్నారు కాబట్టి, మీరు వారికినాణ్యమైన భూములను కొనుగోలు చేసి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

స్టడీ సర్కిల్సు ద్వారా ఎంతోమంది పేదవారు ఉద్యోగాలలో లబ్ధి పొందడం జరిగింది. ఎస్సీ, ఎస్టీల వర్గానికి చెందిన ఖమ్మం జిల్లా అబ్బాయి, నిజామాబాద్

జిల్లాకు చెందిన అమ్మాయి ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని ఎస్సీ, ఎస్టీల విషయంలో నాణ్యత గల విద్యను అందించవలసినవసరం ఎంతైనా ఉంది. ఎక్కువ ఉద్యోగాలు కండక్టర్లు, పోలీస్ కానిస్టేబుల్, టీచర్లు వీరికే ఎక్కువ ఉంటాయి కాబట్టి, జిల్లా స్థాయిల్లో ఎస్సీ, ఎస్టీలకు చదువుకునేందుకు ప్రత్యేకంగా స్టడీసర్కిల్సును ఏర్పాటు చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

కాంగ్రెస్ ప్రభుత్వ హయాములో ఎస్సీ, ఎస్టీలు ఎవరైతే పరిశ్రమలను పెట్టుకుంటారో, వారికి రూ.50లక్షలు సబ్సిడీ ఇవ్వడం జరుగుతోంది. దాదాపు రూ.5కోట్ల రూపాయలు ఎటువంటి సెక్యూరిటీ లేకుండా ఆ పరిశ్రమలను బలోపేతం చేస్తామని అన్నారు. దాన్ని మీరు రూ.50లక్షల నుంచి ఒక కోటి రూపాయలు చేస్తే బాగుంటుందని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అలాగే రూ.5 కోట్ల వరకు ఎటువంటి పూచీకత్తు లేకుండా ప్రభుత్వమే బాధ్యత తీసుకుని చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ముఖ్యంగా రెవెన్యూ మంత్రిగారు సభలో లేరు, వారికి మీ ద్వారా మనవి చేసేదేమిటంటే టౌన్, మున్సిపాలిటీ ప్రాంతాలలో ఉన్న వారికి సుమారు 50 గజాల స్థలంలో మాత్రమే ఇల్లు కట్టుకునే అవకాశం ఉంటుంది. వంద గజాల స్థలం, అంతా స్లమ్ ఏరియాలో ఉంటుంది కాబట్టి, వారికి కూడా రెగ్యులరైజేషన్ చేసి, వారికి కూడా సరైన భూములు/స్థలాలు లేవు కాబట్టి, ప్రభుత్వం ఆ ప్రాంతాలలోని వారికి నామినల్ రేట్లు కట్టి, వారికి కూడా భూములు/స్థలాలు ఇవ్వాలని మనవి చేస్తున్నాను. మా జిల్లాకు సంబంధించిన మంత్రి, పట్టుదల గల వ్యక్తి మా మధ్యన ఉండడం చాలా సంతోషంగా ఉంది. తెలంగాణాలో మంచి పాత్ర పోషించి, సబ్జక్టుమీద అవగాహనతో మంచిగా మాట్లాడే వ్యక్తి, చర్యలు తీసుకునే వ్యక్తి, అటువంటి వ్యక్తి ఈ రాష్ట్రంలో మంత్రిగా ఉండడం చాలా ఆనందంగా ఉంది. మా నిజామాబాద్ జిల్లాలో ప్రత్తి, చెరుకు, పసుపు పంటలను విరివిగా పండిస్తారు.

కానీ, గవర్నరుగారి ప్రసంగంలో వరంగల్, సిరిసిల్లలో టెక్స్‌టైల్ పార్కు డెవలప్‌మెంట్ గురించి మాట్లాడారు. మా దగ్గర కూడా గాంధారి ఏరియా,

కామారెడ్డి ఏరియా, జుక్కల్ ప్రాంతంలో కూడా ప్రత్తి ఎక్కువగా పండుతుంది. కేంద్రప్రభుత్వంలో ఈ ప్రత్తికి సంబంధించి ఒక స్కీం ఉంది. సుమారు వంద కోట్లతో ఒక ప్రాజెక్టు ఉంది. మీరు దయచేసి కేంద్రప్రభుత్వంతో మాట్లాడి ఈ ప్రత్తికి సంబంధించిన టెక్స్‌టైల్ పార్క్‌ను మాప్రాంతానికి కూడా తీసుకురావలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. చాలామంది జుక్కల్ ప్రాంతం నుంచి హైదరాబాద్, నాందేడ్, పూనా, నిజామాబాద్ ప్రాంతాలకు వలస పోతుంటారు కాబట్టి, జుక్కల్ ప్రాంతంలో ఈ టెక్స్‌టైల్ పార్కును ఏర్పాటు చేయడం వల్ల దాదాపు 5,000 నుంచి 10,000 మందికి ఉద్యోగావకాశాలు లభించే అవకాశం ఉంది. ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెబుతున్నారు. ఈ సభలో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి ప్రత్యేకంగా మాట్లాడారు. ఎస్టీల విషయంలో మేము ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. కైతి లంబాడీలను యస్టీలలో చేరుస్తామన్నారు. మాప్రాంతంలో వీళ్లు ఎక్కువగా ఉన్నారు. మిగతా యస్టీలతో పోల్చినపుడు – వీళ్లు కూడా కొండలు, గుట్టలలో తిరుగుతుంటారు, మిగతా యస్టీల జీవనోపాధి, వీళ్ల జీవనోపాధికి వ్యత్యాసం లేదు కాబట్టి ఖచ్చితంగా కైతి లంబాడీలను యస్టీలలో చేర్చాలని కోరుతున్నాను.

**2.00 మ.** మైనారిటీలకు, ఎస్టీలకు 12శాతం రిజర్వేషన్ ఇస్తామని చెబుతున్నారు. క్రిస్టియన్‌లు కూడా మైనారిటీలకు సంబంధించిన వారే కాబట్టి, వారిని కూడా దృష్టిలో పెట్టుకొని జనాభా ప్రాతిపదికన తీసుకుంటారో, ఏ ప్రాతిపదికగా తీసుకుంటారో తెలియదు కాని వారికి కూడా 2 గాని 3 శాతం గాని రిజర్వేషన్ కల్పించాలని కోరుతున్నాను.

బీడీ కార్మికుల విషయాన్ని తీసుకుంటే.. తెలంగాణ జిల్లాలైన నిజమాబాద్, కరీంనగర్, మెదక్ మరియు ఆదిలాబాద్ జిల్లాల్లో దాదాపుగా ఏడు లక్షల మంది బీడీ కార్మికులున్నారు. కాబట్టి బీడీ కార్మికులను ప్రోత్సహించవలసిన అవసరం ఎంతైనా ఉంది. తెలంగాణాలో ముమ్ముందు బీడీ కార్మికులు బ్రతకాలంటే వారి కొరకు పరిశ్రమలను ఏర్పాటు చేసి వాటిని రక్షించవలసిన అవసరం ఎంతైనా ఉంది. అలాగే వారికి ఇళ్లను కూడా నిర్మించవలసిన అవసరం ఉంది. పింఛను జీఓలో

అమెండ్‌మెంట్ తీసుకువచ్చి శ్రీమతి సోనియాగాంధీ గారు బీడీ కార్మికులకు వెయ్యి రూపాయల పింఛనును ఇప్పించే బాధ్యత తీసుకున్నారు. ఆ యొక్క పింఛనుకు రాష్ట్ర ప్రభుత్వం అదనంగా రెండు వందలు పెంచి బీడీ కార్మికులకు అందించవలసిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అలాగే ఇళ్లు లేని పేదలకు రెండు పడకలు కలిగి ఒక వంట గది మరియు హాలు కలిగినటువంటి మంచి నాణ్యతగల ఇళ్లను నిర్మించాల్సిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మా దగ్గర(నిజామాబాద్ జిల్లా) శనగ మరియు సోయా ఎక్కువగా పండుతుంది కాబట్టి వాటికి సంబంధించిన విత్తనాలు సరైన సమయంలో ఎటువంటి లోటు లేకుండా రైతులకు అందించాలని కోరుతున్నాను. అలాగే వాటికి సంబంధించిన పరిశ్రమలు కూడా ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. మాదగ్గర గోదావరి, మంజీర నదులు పారుతాయి కాబట్టి వాటి ద్వారా నీటిని లిఫ్టు చేసి పంటలకు అందించాల కోరుతున్నాను. అలాగే, చెరుకు పంటకు కూడా నీరందించే విషయంలో శ్రద్ధ చూపాలని కోరుతూ ముగిస్తున్నాను.

MR. CHAIRMAN: Now, the House is adjourned for half an hour's lunch break.

(The House, then adjourned at 2.07 p.m. to meet again after half an hour)

2.40 మ. (భోజన విరామానంతరం సభ మ.2.44ని.లకు ప్రారంభమైనది.)

(గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానం వహించారు.)

మిస్టర్ ఛైర్మన్ : శ్రీ బలసాని లక్ష్మీనారాయణ గారు మాట్లాడండి.

శ్రీ బలసాని లక్ష్మీనారాయణ (అసెంబ్లీ) : అధ్యక్షా, తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన తరువాత గవర్నరు గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలియజేసే క్రమంలో నాకు అవకాశం కల్పించినందుకు మొదటగా అధ్యక్షుల వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా తెలంగాణా రావడానికి గత 60 సంవత్సరాలలో అమరులైనటువంటి అనేకమంది అమరవీరులకి నివాళులు అర్పిస్తున్నాను. తెలంగాణా రాష్ట్ర సమితికి అధ్యక్షులైన శ్రీ కె. చంద్రశేఖరరావు గారికి నా తరఫు నుంచి అభినందనలు తెలియజేసుకుంటున్నాను. ఈ తెలంగాణ రాష్ట్రం ఎన్నో

ఉద్యమాలు, ఎంతోమంది త్యాగాల వలన వచ్చింది. కొంతమంది ప్రత్యక్షంగా, మరికొంతమంది పరోక్షంగా ఉద్యమాలలో పాల్గొన్న వారి త్యాగాల ఫలితంగా ఏర్పడిన ఈ రాష్ట్రం తెలంగాణా ప్రజల ఆశలు, వారి కోరికలు, ఆకాంక్షలు నెరవేర్చేవిధంగా ఈ ప్రభుత్వం పనిచేయాలని కోరుకుంటున్నాను. ముఖ్యంగా గవర్నరు గారి ప్రసంగం గురించి సభ్యులు చాలామంది మాట్లాడారు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు, వచ్చిన తరువాత చేసిన వాగ్దానాలలో చాలా వ్యత్యాసాలున్నాయి. ముఖ్యంగా గవర్నరుగారి ప్రసంగానికి సంబంధించిన పుస్తక ప్రతులలో నాణ్యతగల పేపర్లను వాడలేదు. క్రొత్తగా ప్రభుత్వం వచ్చిందని ఖర్చు తగ్గించారో, లేక ఆ డిపార్టుమెంటు పక్షపాతం ఏమన్నా చూపించిందేమోననేది నా భావం.

గవర్నరుగారి ప్రసంగమే కాకుండా, ఈ తెలంగాణా ప్రభుత్వం ఏవైతే లక్ష్యాలని అనుకున్నారో, వాటన్నింటిని గవర్నరుగారి ప్రసంగంలో చెప్పించేటటువంటి సాంప్రదాయం ఇక్కడ కనిపించలేదు. కానీ, ఈ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు తెలంగాణా ప్రజలకు ఏవైతే ఆశలు చూపించారో వాటిని నెరవేర్చే విధంగా లేదనేదే నా భావం. ప్రాణత్యాగాలు చేసిన వారి కుటుంబ సభ్యులు ఉభయసభలలో ఎక్కడా లేరు. కానీ, వారి కుటుంబాలు మాత్రం తెలంగాణా రావాలని, స్వయం పాలన కావాలని, నా అనే స్వార్థం లేకుండా నిస్వార్థంగా తెలంగాణా కావాలనే ఉద్దేశ్యంతో వారందరూ ఈ పోరాటం చేశారు. ఈ అంశానికి సంబంధించి అన్ని రాజకీయ పార్టీలు కూడా యునానిమస్‌గా ఆలోచించవలసినవసరం ఉంది. ఈ పోరాటంలో అమరులైన కుటుంబాలకు ఈ సభలో ఏకగ్రీవంగా స్థానం కల్పించి ఉంటే, అమరవీరులకు ఒక మంచి మెస్సేజ్ ఇచ్చినవాళ్ళం అయ్యేవాళ్ళం. కానీ, అది ఇక్కడ జరగలేదు. ఇప్పటికైనా ఈ తెలంగాణా ప్రభుత్వం అమరులైన కుటుంబ సభ్యులలో ఒకరినో, ఇద్దరినో ఆదరించి, గౌరవించవలసినవసరం ఉందని మీ ద్వారా ఈ ప్రభుత్వానికి తెలియజేసుకుంటున్నాను. అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం కూడా రూ.10లక్షలు ఇస్తామని చెప్పింది. ఆ కుటుంబాలలోని వ్యక్తులకు ఉద్యోగాలు

మరియు వ్యవసాయం చేసుకునే వారికి భూమి ఇస్తామని చెప్పింది. చాలా సంతోషం. దీనిని మేము అభినందిస్తున్నాము. కానీ, వీరి సంఖ్యలో చాలా తేడా ఉంది. సుమారు 2,500మంది అని సభ్యులు శ్రీ కె. స్వామిగౌడ్‌గారు చెప్పారు. మరికొంత మంది 1200మంది అని అన్నారు. కానీ, వాస్తవంగా అర్హులైనటువంటివారికి, ఆత్మత్యాగాలు చేసిన వారికి ఈ ప్రభుత్వం తగిన న్యాయం చేయాలని కోరుతున్నాను.

ఈ ప్రభుత్వం గృహ నిర్మాణ పథకాలు ఇస్తామని, వ్యవసాయ ఋణాలు దాదాపు మూడు లక్షల రూపాయల వరకూ మాఫీ చేస్తామని చెప్పిందుకు చాలా సంతోషం. కానీ, ఈ విషయాలు ఏవీ గవర్నరుగారి ప్రసంగంలో ప్రస్తావించలేదు. పేదవారికి ఇళ్లు కట్టిస్తామని, భూములు ఇస్తామని అన్నారు. ఈ భూములు ఎప్పుడు, ఎక్కడ, ఎలా ఇస్తారు? బంజరు భూములు ఇస్తారా, లేక ఇంకొకరకమైన భూములు ఇస్తారా? వీటికి సంబంధించి ప్రభుత్వం స్పష్టంగా చెప్పవలసినవసరం ఉంది. అలాగే ప్రస్తుతం పెరుగుతున్న ధరల గురించి కూడా ఎక్కడా ప్రస్తావించలేదు. అలాగే, ఈ ప్రభుత్వం ప్రతి మండలంలోనూ నలుగురు డాక్టర్లను ఇస్తామని చెప్పింది, చాలా సంతోషం. ప్రస్తుతం ఒక డాక్టరును ముందుగా నియమించమని తమ ద్వారా ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ప్రస్తుత ఆసుపత్రులలో ఉన్నటువంటి పరిస్థితి వేరుగా ఉంది. ఈ ప్రభుత్వం తక్షణమే ప్రతి మండల హెడ్‌క్వార్టరుకు ఒక డాక్టరు, ఒక నర్సు, ఒక అటెండరు ఉండేటట్లుగా ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను. ఆసుపత్రులలో వైద్యపరికరాలను కూడా అందించవలసినవసరం ఎంతైనా ఉంది.

ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు మరుగుదొడ్లు లేక పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు కావున వీటి నిర్మాణానికి ఏర్పాట్లు చేయాలి. అవసరమైతే ఎంఎల్ఏ, ఎంఎల్‌సిల నిధులను జోడించి అయినా యుద్ధ ప్రాతిపదికన చేస్తే ఒక సంవత్సరంలోపు ఇవన్నీ సాధించడానికి అవకాశం ఉంటుంది. అలాగే ప్రస్తుత సమస్య అయిన పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి అన్ని రాజకీయ పార్టీలు కూడా మాట్లాడుతున్నాయి. 2005లో అప్పటి ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి

గారి హయాంలోనే ఈ పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రారంభించారు. ఆ రోజున టిఆర్ఎస్ పార్టీ కూడా ఇందులో భాగస్వామి అయింది. ఆ ప్రాజెక్టు విషయమై నష్టపోయిన వారికి భూములు కూడా ఇవ్వలేదు. సుమారు 45వేల ఎకరాలకు గాను దాదాపు రూ.250కోట్లు నష్టపరిహారంగా వారికి చెల్లించారు. పై అంశాలు అన్ని రాజకీయ పార్టీలకు తెలుసు. కానీ, ఈ రోజున ఈప్రభుత్వం పోలవరానికి సంబంధించి బదలాయించవలసినవసరం లేకుండా, ప్రాజెక్టులు కడితే ముంపు ప్రాంతాలకు ఏ విధంగా న్యాయం చేస్తారో ఆలోచించాలని కోరుతున్నాను. ఇప్పటికే వాటికి సంబంధించి భూసేకరణ జరిగింది. అలాగే ప్రభుత్వం క్రొత్త భూసేకరణ చట్టం ప్రకారం ముంపు ప్రాంతాలకు నిధులు ఇవ్వలేకపోతే, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ క్రింద ఎక్కువ నిధులు విడుదల చేయాలని కోరుతున్నాను. అలాగే తెలంగాణా ప్రాంతంలోని ఎగువ ప్రాంతాలలో కూడా ప్రజలు నివాసం ఏర్పాటు చేసుకునేందుకు ఈ ప్రభుత్వం సహకరించాలని కోరుతున్నాను. రెండు ప్రభుత్వాలు అక్కడి ప్రజలను అయోమయానికి గురిచేయకుండా ఈ ప్రాజెక్టుకు సంబంధించి అందరూ సామరస్యంగా ఆలోచించి మన ప్రజలకు ఎక్కువ ప్యాకేజీ వచ్చేవిధంగా తగిన కార్యక్రమాలు రూపొందించి అవి అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా ఈ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. అలాగే గిరిజన ప్రాంతాలలోని ప్రజలకు భూమికి భూమి ఇస్తామని అన్నారు కానీ ఇంతవరకూ వారికి భూములు ఇవ్వలేదు. గిరిజనేతరులకు భూమికి బదులు డబ్బులు ఇచ్చారు. ఆంధ్రా ప్రాంతంలోని వారికి ఎకరానికి సుమారు మూడు లక్షల రూపాయలు, ఇక్కడేమో సుమారు లక్షా పాతికవేల రూపాయలు ఇచ్చారు. అయితే డబ్బులు తీసుకున్న వారు సుమారు ఆరు సంవత్సరాల నుంచి తిరిగి పెట్టుబడులు పెట్టి వృద్ధిలోకి వస్తూ ఇక్కడ భూములను కూడా ఎంజాయ్ చేస్తున్నారు.

గిరిజనులు మాత్రం ఆరు సంవత్సరముల నుంచి భూమి లేక డబ్బులు లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. అందుకని గిరిజన ప్రాంతంలోని వారికి వారి భూమిని గానీ, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు జరిగేలా ఈ ప్రభుత్వం తక్షణమే తగిన చర్యలు తీసుకుని వారికి ఆదుకోవాలని కోరుతున్నాను. అలాగే, భద్రాచలంలోని

ముంపుకు గురయ్యే ప్రాంతాలకు సంబంధించి సరైన చర్యలు తీసుకోవాలని కూడా ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ ప్రాజెక్టు చాలా జటిలమైనది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి పార్లమెంటులో ఏమి జరిగిందో అందరికీ తెలుసు. మన ప్రాంతానికి వచ్చిన పార్లమెంటు సభ్యులు జైరాం రమేష్ గారు కూడా పోలవరాన్ని ఆంధ్రా ప్రాంతానికి, హైదరాబాదును తెలంగాణాకు ఇచ్చామని, దీనికి సంబంధించిన జీవో తెచ్చింది మేమేనని, ఆ తరువాత ఎన్నికల కోడ్ వచ్చిందని అన్నారు. ఈ విషయాలపై పార్లమెంటులో, శాసన సభలలో ఏ విధంగా చర్చ జరిగిందో మనమంతా చూశాము. మీరు ఇంకా ప్రజలను తప్పుదోవ పట్టించకుండా వారికి తగిన న్యాయం చేయాలని తమ ద్వారా ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో, కేంద్రప్రభుత్వంతో మీరు మాట్లాడి, పోలవరానికి సంబంధించి భూములు కోల్పోయిన వారికి భూములు వచ్చేవిధంగా తగిన ఏర్పాట్లు చేయాలని కోరుతున్నాను. కాబట్టి, ఈ సమస్యను సామరస్యపూర్వకంగా పరిష్కరించేందుకు తగిన ప్రయత్నం చేయాలని, అందుకు మా పూర్తి సహాయసహకారాలు ఎల్లప్పుడూ ఈ ప్రభుత్వానికి అందిస్తామని తెలియజేస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను. జై తెలంగాణా.

శ్రీ ఎం. రంగారెడ్డి (అసెంబ్లీ) : అధ్యక్షా, ఈ తెలంగాణా లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో నాకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు అధ్యక్షులవారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. సభలో పెద్దలు చాలామంది మాట్లాడారు. కానీ, మనం చెప్పవలసింది ఏమిటంటే.. 1969వ సంవత్సరం నుంచి చాలామంది త్యాగాలు చేశారు. ఆ త్యాగాలు ఎవరు చేసింది గుర్తించి, వారి గురించి మాట్లాడితే బాగుంటుంది. మీకు ఒక ఉదాహరణ తెలియజేస్తాను. 1969లో నేను పాఠశాలలో చదువుకునేటప్పుడు ఆ పాఠశాల అయిపోయి బయటకు వస్తే, అక్కడ కాల్పులు జరుగుతుంటే, ఎవరైనా వెనక్కి పారిపోతారు కానీ, ముందుకు నడిచే వాళ్ళని మేము చూశాము. ఆ కాల్పులు చూసి మేము ఎలా ఇంటికి వెళ్ళాలో తెలియక ఆలోచించేవాళ్ళం. ఆ కాలంలో తెలంగాణా కోసం త్యాగాలు

చేసిన వారిని, వారి కుటుంబాలను కూడా స్మరించుకుంటూ, మళ్ళీ ఒకసారి జ్ఞప్తికి తెచ్చుకుంటే బావుంటుంది. నేను ఇంతకు ముందు గౌరవ సభ్యులు శ్రీ కె.ఆర్ అమోస్‌గారి ప్రక్కకు వెళ్ళి కూర్చోవాలంటే భయం వేసేది. నేను సుమారు 30 సంవత్సరముల నుంచి రాజకీయ జీవితంలో ఉన్నాను. అయినా ఏ అంశం గురించి మాట్లాడాలన్నా అంటే.. తెలంగాణా ఎలా వస్తుంది, ఎలా మాట్లాడాలి మొదలైన వాటి గురించి మాట్లాడాలన్నా చాలా భయం వేసేది. ఈ తెలంగాణా పోరాటంలో ఉద్యోగులు ఏ విధంగా పోరాటం చేశారో చూస్తే మా కళ్ళల్లో నీరు తిరుగుతుంది. మేము రూలింగ్ పార్టీలో పనిచేసినప్పుడు కొంత జాగ్రత్తగా మాట్లాడేవాళ్ళం. అదేవిధంగా, ఈ తెలంగాణాకోసం అనేకమంది పోరాటాలు చేశారు. ఈ ప్రభుత్వం రైతుల రుణాలకు సంబంధించి చాలా ఊరటనిస్తుందని ఆశించాము కానీ, కేవలం ఒక లక్ష రూపాయలే మాఫీ చేస్తామని అన్నారు. ఈ వార్త మీడియా ద్వారా, పత్రికల ద్వారా ప్రజలలోకి వచ్చింది. బహుశా అంతా కన్‌ఫ్యూజన్‌లో జరిగినట్లు ఉంది. నిజానికి ఇది అంత బాగుండలేదు. మీకు ఒక చిన్న ఉదాహరణ చెపుతాను.

**3.00 ม.** దాదాపుగా 20వేల టియంసిల గోదావరి జలాలు సముద్రంలో పడిపోతున్నాయి. కేవలం రెండు వేల టియంసి లతో తెలంగాణాలోని పది జిల్లాలలో మూడు పంటలు పండుతాయి. దానికి కరెంటు ఏది, ఆ కమిటీ ఈ కమిటీ అని అంటున్నారు. ఫ్లడ్ ఫ్లో కెనాల్ పొడవు 750 కిలోమీటర్లు, దాని బెడ్ విడ్త్ ఒక కిలోమీటరు ఉంటుంది. ఫ్లడ్ ఫ్లో మీద సోలార్ సిస్టం పెడితే మన తెలంగాణాకి కావలసిన 75శాతం కరెంటు వస్తుంది. దానికి పెట్టుబడి అవసరం లేదు. ప్యానల్ తెచ్చి ఫిట్ చేస్తే 12నెలలకు సరిపోయే దగ్గర దగ్గర మూడు వేల టియంసి లను లిఫ్ట్ చేయవచ్చు. మన అదృష్టం ఏమంటే మెదక్ జిల్లాలో బిహెచ్ ఇయల్ సంస్థ ఉంది. నేను ఏదో నోటి మాటగా చెప్పడం లేదు. అక్కడి ఇంజినీర్లతో మాట్లాడి చెబుతున్నాను. ఐదు లక్షల హెచ్‌పి గల మోటార్లు కావాలంటే ఒక సంవత్సరంలో తయారు చేసి ఇస్తామన్నారు. మనకి అంత తెలివి ఉంది, అంత స్తోమత ఉంది, అంత అవకాశం ఉంది. మనకి కావలసింది కరెంటు . ఒక మెగా

వాటు విద్యుత్‌కి రూ.14కోట్లు అవుతోంది. అదే మనం ఫ్లడ్‌ఫ్లో మీద సోలార్ సిస్టం ఏర్పాటు చేస్తే, రెండు లేదా మూడు కోట్లకే ఒక మెగావాటు విద్యుత్ వస్తుంది. ఎందుకంటే భూమి కొనక్కర్లేదు, అది ప్రభుత్వ భూమి. కాబట్టి దాని గురించి ఆలోచించండి.

ఇకపోతే ఎడ్యుకేషన్ గురించి చెప్పారు. ప్రపంచ దేశాలను శాసించే శక్తి మనకి రావాలంటే మన పిల్లలకి విద్య రావాలి. నా మనవడు చదివినా, ఎవరు చదివినా వాళ్లందరూ సెంట్రల్ సిలబస్‌తో చదివేలా చూడండి. మనకి మంచి చేశారో, చెడు చేశారో గానీ ప్రైవేటు స్కూల్స్ అన్ని గ్రామాలలో పెట్టుకున్నారు. మెజారిటీ ప్రజలు, డబ్బున్న వాళ్లు తమ పిల్లలను ఆ స్కూల్స్‌లోనే చదివిస్తున్నారు. ఏ ప్రైవేటు స్కూల్స్‌లో ఎక్కడైనా చదవనీయండి, సిబియస్ఇ సిలబస్‌తో చదివిన ప్రతి విద్యార్థికి ప్రభుత్వమే ఫీజు కడుతుందని చెబుతూ ఒక జీ.ఓ. జారీ చేయండి. ప్రభుత్వం ఈ విషయాలన్నింటిని అడ్రస్ చేయాలని కోరుతున్నాను.

నిరుద్యోగ సమస్య గురించి మాట్లాడుతున్నారు. ఉస్మానియా యూనివర్శిటీ విద్యార్థులు త్యాగాలు చేశారు. నేను కూడా చూశాను. హెడ్స్ ఆఫ్ డిపార్టుమెంటులో రొటేషన్ సిస్టం ఉంది. ప్రొఫెసర్స్‌లో మెజారిటీ వాళ్లే ఉంటే మన పిల్లలకు ఆ అవకాశం రాదు. తెలంగాణా వాళ్లకు జరుగుతున్న ఈ అంశం మీద పోరాటం చేసి జైలుకు కూడా వెళ్లాను. అప్పటి నుంచే ఈ కోదండరామ్‌కి గానీ, ఇంకొకరికి గానీ ఉద్యోగాలు వచ్చాయి. ఆ ఉద్యోగాలు వచ్చినందుకే ఈ పోరాటాలు చేశారు, ఈ పోరాటాలు చేసినందుకే తెలంగాణా రాష్ట్రం వచ్చింది. మొన్నటి వరకు కూడా వాళ్లు పోరాటాలు చేశారు. ఒక పది సంవత్సరాల వరకు ప్రతి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చే అవకాశం ఉంది. కనీసం ప్రభుత్వోద్యోగాలు ఇవ్వడానికి ప్రయత్నం చేయండి. మనం ఆఫీసర్స్‌తో మీటింగు పెట్టుకుంటే, కెసిఆర్ ఛైర్‌లో నేను కూర్చున్నా, వాళ్లు ఏమి చెబుతారంటే – Sir, that is not possible, it is not possible, we can not do this, we can not do that అంటారు. నేను కూడా పవర్‌ని దగ్గర నుండి చూశాను. మనం ఒకసారి పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత పలు కారణాల వల్ల అసలు సమస్యను మరచి

పోతాం . అధ్యక్షా, ఇంకా చాలా విషయాలు చెప్పవలసి వుంది. కానీ వన్ డే మ్యాచ్‌లా మాకు ఐదు నిముషాల టైమే ఇస్తున్నారు. ఎవరైతే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం పోరాటాలు, త్యాగాలు చేశారో వాళ్లను, irrespective of political parties, మనమందరమూ గుర్తుంచుకోవలసిన అవసరం ఖచ్చితంగా ఉంది. మన తెలంగాణా ప్రాంతంలో కాలికి గజ్జ కట్టి ధూం ధాం కార్యక్రమాలు నిర్వహించారు. మనం ఎమ్మెల్యే, ఎంపీలుగా వుండి వాళ్లకు ఏమీ చేయలేకపోయాం . ఏది మన విమలక్క, ఆమెనే బతుకమ్మ ! ఏడి మన కోందండరామ్, ఏడి మన గద్దర్, ఏడి మన పాశం యాదగిరి ! కనీసం వాళ్లను జ్ఞాపకం చేసుకోవడానికి, వారికి అభినంద నలు తెలపాడ్కైనా ఒక వేదిక కావాలని కోరుతూ, నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పూల రవీందర్ (వరంగల్, ఖమ్మం, నల్గొండ) : అధ్యక్షా, ఈ 60 సంవత్సరాల కల సాకారమైన వేళ, తెలంగాణ రాష్ట్రంలో శాసన మండలి తొలి ఛైర్మన్‌గా ఎన్నికైన మీకు ప్రథమంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ, పెద్దలు మహమ్మూద్ అలీ గారు మన శాసన మండలి నుంచి డెప్యూటీ ఛీఫ్ మినిస్టర్‌గా ఎన్నిక కావడం, తెలంగాణ రాష్ట్రంలో తొలి డెప్యూటి సియం ఒక మైనారిటీ సోదరుడు కావడంపై వారికి నేను ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అలాగే తెలంగాణ రాష్ట్రంలో, ఇంతటి స్వేచ్ఛా వాతావరణంలో అసెంబ్లీ గానీ శాసన మండలిని గానీ నిర్వహించుకుంటున్నామంటే దానికి కారకులు అమరులైన పన్నెండు వందల మంది విద్యార్థులే. వాళ్లను ఈ సందర్భంగా మనం గుర్తు చేసుకోవలసిన అవసరం ఉంది. 2001లో ఉద్యమాన్ని ప్రారంభించిన కెసిఆర్ 14 సంవత్సరాల పాటు మొక్కవోని దీక్షతో, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కొరకు కష్టపడి, ఈరోజు తొలి ముఖ్యమంత్రిగా వారు ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా వారికి ప్రత్యేకమైన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఈ తెలంగాణ రాష్ట్రం కొరకు తొలి దశలో 369 మంది, మలి దశలో 1200 మంది అసువులు బాశారు. వీళ్లందరి త్యాగ ఫలితంగా సోనియా గాంధీ గారు రాష్ట్రాన్ని ప్రకటించడం, అన్ని రాజకీయ పక్షాలు స్వచ్ఛందంగా సహ

కరించడం, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, విద్యార్థులు సకల జనుల సమ్మెలో పాల్గొని వీరోచితంగా ఉవ్వెత్తున ఉద్యమాన్ని నిర్వహించడం వల్ల ఈరోజు మనం ఈ స్వేచ్ఛా వాతావరణంలో మాట్లాడుతున్నాం. మొట్టమొదటగా రాష్ట్రం ప్రభుత్వం అమరవీరుల కుటుంబాలకు రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా, అర్హులైన వారికి ఒక ప్రభుత్వోద్యోగం ప్రకటించడం నిజంగా అభినందనీయం . అలాగే అన్ని వర్గాల ప్రజలను, బీద బడుగు బలహీన వర్గాలు, మధ్య తరగతి కుటుంబాలకు ప్రయోజనం కలిగే విధంగా, కెసిఆర్ గారు ఆనాడు ఇచ్చిన ఎన్నికల హామీలన్నింటినీ పొందుపరుస్తూ ఉభయ సభలనుద్దేశించి గవర్నర్ గారు చేసిన ప్రసంగం కొనసాగింది. ఈ సందర్భంగా గవర్నర్‌గారికి ప్రత్యేకంగా మా పిఆర్‌టియు తరపున అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అలాగే యస్సీ, యస్టీ, బిసి, మైనారిటీల సంక్షేమానికి లక్ష కోట్ల రూపాయలను కేటాయిస్తూ, ఈ ఐదు సంవత్సరాలలో వీళ్ల అభివృద్ధికి పాటుపడతామని తెలియజేశారు. యస్సీ, యస్టీ సబ్‌ప్లాన్‌కి ఏవిధంగానైతే చట్టబద్ధత కల్పించారో అలాగే బిసి సబ్‌ప్లాన్ కూడా చేసినట్లయితే, అప్పుడే అత్యధిక శాతంగా ఉండే ఈ రాష్ట్రంలోని బిసి లకు సరైన ప్రయోజనం కలుగుతుందని, మైనారిటీలకు కూడా అదే విధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

కేజి టు పీజి ఉచిత నిర్భంద విద్య అన్నది చాలా మంచి కార్యక్రమం . ధనవంతుల పిల్లలే కాదు, తమ పిల్లలు కూడా ఇంగ్లీషు మీడియంలో చదువుకోవాలనే కోరిక రాష్ట్రంలోని చాలా మంది పేద పిల్లల తల్లిదండ్రులలో ఉంది. కానీ ప్రభుత్వ పాఠశాలలో ఆ అవకాశం లేదు. ఖచ్చితంగా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ ఎడ్యుకేషన్‌ను ఇంగ్లీషు మీడియంలో ప్రారంభించాలని కోరుతున్నాను. మనం ఎప్పుడో 50 సంవత్సరాల క్రితం ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్స్ కొరకు ఐదు సంవత్సరాల నిబంధన పెట్టాం . ఆ నిబంధన తొలగించాలి. ఈనాడు పిల్లల్లో ఐ.క్యు. స్థాయి పెరిగింది. మూడు సంవత్సరాలు దాటితో ఎల్‌కెజి పేరుతో ప్రైవేటు స్కూల్స్ అడ్మిషన్స్ ఇస్తున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ఎల్‌కెజి, యుకెజి స్టాండర్డ్‌ని పెట్టి మూడు సంవత్సరాలకే ఎల్‌కెజీ లో పిల్లలకి అడ్మిషన్స్ ఇచ్చేలా

చర్యలు తీసుకోవాలని ఈ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రభుత్వ పాఠశాలలు పలు రకాల పేర్లతో కొనసాగుతున్నాయి. సొసైటీ స్కూల్స్, ట్రైబల్ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్, ఎపి రెసిడెన్షియల్ స్కూల్స్, ప్రభుత్వ పాఠశాలలు, మున్సిపల్ పాఠశాలలు, పంచాయతీరాజ్ పాఠశాలలు .. ఈ విధంగా వివిధ పేర్లతో ఉన్నాయి. ఇవన్నీ గాకుండా వీటన్నింటినీ ఒక గొడుగు క్రిందకి తీసుకరావాలి. పాఠశాలలన్నింటినీ రెసిడెన్షియల్ స్కూల్స్‌గా మారిస్తే మన యస్సీ, యస్టీ, బిసి, మైనారిటీ పేద పిల్లలకు మనం కోరుకున్నటువంటి నాణ్యమైన విద్యను అందించే అవకాశం కలుగుతుంది. పదవ తరగతి పరీక్షలు రాసే పిల్లలకి సంబంధించి పరీక్ష ఫీజు మినహాయింపు ఇస్తున్నాం, దానికి ఆ పిల్లల తల్లిదండ్రుల వార్షిక ఆదాయ పరిమితి రూ.25వేలు పెట్టాం . ఆ పరిమితి గల వాళ్లు లేరు గాబట్టి ఎమ్మార్వోల నుంచి ఆదాయ ధృవీకరణ పత్రాలు జారీ కావడం లేదు. కాబట్టి సదరు ఆదాయ పరిమితిని పెంచవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఈరోజు జైళ్లను మరిపించే విధంగా కార్పోరేటు కళాశాలలు నడుస్తున్నాయి. ఏదైనా ఆ అపార్టుమెంటులో, బిల్డింగులో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంటే, అందులో ఉండే నాలుగైదు వందల మంది పిల్లల్లో సగం మంది బయటికి వచ్చేసరికి ఏమి జరుగుతుందో ఆలోచన చేయాలి. వాళ్లు వసూలు చేసే ఫీజుల మీద ఎటువంటి నియంత్రణ లేదు. ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం కూడా నియంత్రించలేక పోయింది. పేద ప్రజల రక్తమాంసాలను ఫీజుల రూపంలో ఈ కార్పోరేటు విద్యా సంస్థలు వసూలు చేయకుండా కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని మనవి చేస్తున్నాను. పాఠ్యాంశాలలో గతంలో ఉన్న సీమాంధ్రుల జీవిత చరిత్రలు మనకు వద్దు. తెలంగాణ పోరాట యోధులు ఎవరైతే ఉన్నారో వాళ్ల జీవిత చరిత్రలను పాఠ్యాంశాలలో పొందుపరచవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, కేసిఆర్ రాగానే ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులతో ఒక మంచి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తా మన్నారు. కాంట్రాక్ట్ లెక్చరర్స్, కాంట్రాక్ట్

ఉద్యోగులు, కాంట్రాక్ట్ ఉపాధ్యాయులున్నారు. వీళ్లందరూ కాంట్రాక్ట్ పద్ధతిలో లేకుండా వెంటనే రెగ్యులరైజ్ చేయాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

పోతూ పోతూ గత ముఖ్యమంత్రిగా ఇచ్చిన ఆర్డర్ చెల్లకుండా పోయింది. పండిట్స్, పిఇటిలు, స్పెషల్ టీచర్స్ అన్ని హైస్కూల్స్‌లో కావాలి. అప్‌గ్రేడేషన్ ఆగి పోయింది. అది కూడా ఇప్పించడానికి కృషి చేయాలని కోరుతున్నాను. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులకు సంబంధించిన పదవీ విరమణ వయస్సును 60సంవత్సరాలకు పెంచే విధంగా వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. చాలా పాఠశాలల్లో ఉపాధ్యాయుల సంఖ్య తక్కువగా ఉంది. వెంటనే డియస్సీని ఏర్పాటు చేసి ఉపాధ్యాయుల నియామకం చేపట్టాలని కోరుతున్నాను. మనం ఆదర్శ పాఠశాలలను ఏర్పాటు చేశాం, కానీ పిజిటిలకు సంబంధించి వంద మంది తెలుగు మీడియం ఉపాధ్యాయులున్నారని సెలెక్షన్ ఆపేయడం జరిగింది. ఈ విషయాన్నీ డైరెక్టర్ , ప్రిన్సిపల్ సెక్రటరీ, అలాగే విద్యా శాఖా మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లాం . ఆదర్శ పాఠశాలలు ఆదర్శంగా ఉండేలా సెలక్షన్స్ చేయాలని కోరుతున్నాను. ప్రాథమిక విద్య పూర్తిగా బలోపేతం కాకపోవ డానికి గల ప్రధాన కారణం – 371–డి ఆర్టికిల్ పేరుతో మండల విద్యాధికారులు, డెప్యూటీ డిఇఓలకు పదోన్నతులు లేకపోవడం . దీన్ని సరిజేస్తే ప్రాథమిక విద్య బలోపేతం అవుతుంది.

అధ్యక్షా, మాలావత్ పూర్ణ, ఆనంద్ కుమార్ – ఈ ఇద్దరు కూడా మన సొసైటీ పాఠశాలల్లో చదివిన పేద పిల్లలే. వాళ్లు కోరుకుంటున్న విధంగా ఉన్నత స్థాయి చదువులకు అయ్యే ఖర్చును రాష్ట్రప్రభుత్వమే భరించే ఏర్పాటు చేయాలి. ప్రత్యేకంగా విద్య, వైద్యం, వ్యవసాయం, పారిశ్రామిక రంగాలలో అభివృద్ధి చెంది నప్పుడే నిజమైన అభివృద్ధిని మనం పొందగలుగుతాం . వచ్చే సీజను రైతులకు సంబంధించిన సీజను. వాళ్లకు నాణ్యమైన విత్తనాలు ఇస్తూ, ఎరువుల కొరత లేకుండా చేసి, గ్రామ పంచాయతీల ద్వారా వీటని రైతుల దగ్గరికి తీసుకుపోతే రైతు ప్రభుత్వమనే పేరు వస్తుంది.

నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్ సమస్య ఉంది. కృష్ణా నది మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాల గుండా ప్రవహిస్తోంది. కానీ సాగునీరు, తాగునీటికి ఈ రెండు జిల్లాలలో ఇబ్బందులున్నాయి. నల్గొండ జిల్లాలో యువకులందరూ 20 లో 60గా మారి పోతున్నారు. ఈ ఫ్లోరైడ్ భూతం నుంచి తప్పించుకోవాలంటే – అన్ని గ్రామాలకు కృష్ణా జలాలను మళ్లించవలసిన అవసరం ఉంది.

అధ్యక్షా, హైదరాబాదులో ప్రతి వ్యక్తి యొక్క సగం జీవితం ట్రాఫిక్‌లోనే పోతోంది. ఎంత డబ్బు ఖర్చయినా సరే హైదరాబాదులో రోడ్లను వెడల్పు చేయాలి. వర్షా కాలంలో కొంచెం సేపు వర్షం కురిస్తేనే రోడ్లన్నీ జలమయం అయిపోతు న్నాయి. ఈ ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా, హైదరాబాదును ఒక మంచి టూరిజం స్పాట్‌గా, అందమైన నగరంగా, ఆదాయ వనరుగా తీర్చి దిద్దాలని కోరుతున్నాను.

నా నియోజకవర్గం ఖమ్మం జిల్లా, భద్రాచలం డివిజనులోని ఏడు మండలా లు పోలవరం ప్రాజెక్టు క్రింద ముంపుకి గురయ్యాయి. ఆ ఏడు మండలాల లోని గిరిజనులకు, కోయలకు కేంద్ర ప్రభుత్వం ఏ రకమైన హామీలను ఇంతవరకు ఇవ్వ లేదు. హామీలు ఇవ్వాలి, వాళ్లందరినీ ఏమి చేయాలనుకుంటున్నారో చెప్పాలి. అర్హులైన పేదలకు రూ.3లక్షలతో గృహాలు కట్టించి ఇస్తామని కె.సి.ఆర్ గారు చెప్పి నట్లుగా, ఆ గిరిజనులందరికీ గృహాలు కట్టించి ఇవ్వాలి, సరైన సదుపాయాలు కల్పించాలి. ఆ ఏడు మండలాలలో ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులు ఆందోళన చెందుతున్నారు, తమ భవిష్యత్తు ఏమిటి, రేపు ఎక్కడ జీతాలు తీసుకోవాలి, ఏ ఆఫీసుకి వెళ్లాలనే ఆందోళనలో ఉన్నారు. వాళ్లందరి భయాందోళనలను తొలగించేలా వారికి ప్రత్యేకమైన ఆప్షన్ ఏర్పాటు చేసి, వాళ్లందరూ కూడా తెలంగాణాలో కంటిన్యూ అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

తెలంగాణ రాష్ట్రం నూతనంగా ఏర్పడింది. అసలు ప్రతిపక్షాలు ఇక్కడ కాదు, అసలైన ప్రతిపక్షం సీమాంధ్ర ప్రభుత్వం . నిన్న మొన్నటి వరకు మనతో కొట్లాడి వెళ్లారు. అక్కడ ఉన్న ప్రభుత్వాన్ని దృష్టిలో పెట్టుకుని, మనమంతా ఒకటై, ఈ తెలంగాణ అభివృద్ధి కొరకు చక్కటి, నిర్మాణాత్మకమైన సలహాలు, సూచనలు

అందించాలని మిత్రులందరినీ తమరి ద్వారా కోరుతూ, గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను, జైహింద్, జై తెలంగాణ !

శ్రీ నాగపురి రాజలింగం (అసెంబ్లీ) : అధ్యక్షుల వారు దర్బార్ చేసి మాట్లాడ డానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. మత సామరస్యానికి ఆలవాలమైన వాళ్లు మన గోల్కొండ నవాబులు, నిజాం ప్రభువులు . ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం ఎందరో అమరులయ్యారు. వారంద రికీ జోహార్లు అర్పిస్తున్నాను. కాళోజీ గారు, జయశంకర్ గారు కూడా అమరుల య్యారు. ఈ పరిస్థితికి స్పందించి యుపిఏ ఛైర్‌పర్సన్ శ్రీమతి సోనియా గాంధీ గారు మనకి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారు. ఏదేమైనా ఫర్వాలేదని, ఇంత మంది అమరులయ్యారు కాబట్టి తెలంగాణా ఇచ్చినందుకు సోనియా గాంధీ గారికి కృతజ్ఞతాభివందనాలు తెలియజేస్తున్నాను. ఈ ఉద్యమంలో పాలుపంచుకున్న కళాకారులు, కోవిదులు, పండితులు, గాయకులకు పేరు పేరున నమస్కారాలు తెలియజేస్తున్నాను.

తెలంగాణ ప్రాంతం ఉమ్మడి రాష్ట్రం క్రిందకు వెళ్లినపుడు నేను ఆరో తరగతి చదువు తున్నాను, అప్పుడు నాకు సుమారుగా 12సంవత్సరాలుంటాయి, ఇప్పుడు 72సంవత్సరాలకు వచ్చాను. 60సంవత్సరాల సుదీర్ఘ, నిరంతర పోరాటం వల్ల నేడు మనకి ప్రత్యేక రాష్ట్రం సిద్ధించింది.

**3.20 ప.** నేను ఆరవ తరగతిలో ఉన్నప్పుడు ఇడ్లీ సాంబార్ గోబ్యాక్, లుంగీ గోబ్యాక్ అని, స్లోగన్స్ చేస్తే చెంప చెళ్లుమని కొడితే మూత్రం పడే పరిస్థితి ఉండేది. 1969/70లో 369మంది చనిపోయారు. మలి ఉద్యమం ఎలా జరిగిందనేది మీ అందరికీ తెలుసు. నేను శాసనసభ్యుడిగా ఉన్నప్పుడు 2000 సంవత్సరంలో సెప్టెంబరు 3వ తేదీన నేను, సారయ్య, వీరయ్య ఇంకా కొంతమంది కలిసి తెలంగాణా ఆవిర్భావం గురించి ఒక నోటును తయారు చేసి సెప్టెంబరు 6న చెన్నారెడ్డి దగ్గరకు వెళ్లి బిజెపీ వారు ఒక ఓటు రెండు రాష్ట్రాలు అని చెబుతున్నారు కాబట్టి శ్రీ వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు కూడా శ్రీ జి. చెన్నారెడ్డి గారితో చెప్పి 41మందితో సంతకాలు తీసుకొని, సెప్టెంబరు 18న రాష్ట్రపతికి, ప్రధాన మంత్రికి,

శ్రీమతి సోనియాగాంధీ గారికి ఇవ్వడం జరిగింది. మేడమ్ , శ్రీమతి ఇందిరాగాంధీ గారు ఉన్నప్పుడే ఈ తెలంగాణ ఏర్పడాల్సి ఉంది. కాని కొన్ని కారణాల వల్ల అప్పుడు ఏర్పడలేక పోయింది. కాబట్టి మీరైనా దయచేసి ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు శ్రీకారం చుట్టాలని శ్రీమతి సోనియాగాంధీ గారికి తెలిపాం. ఖమ్మం జిల్లాలో ఇందిరాసాగర్ ప్రాజెక్టునుండి గోదావరికి నీరు తీసుకుపోతే అక్కడకు కూడా 20మంది ఎమ్మెల్యేలం పోయాం. మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడైన శ్రీ ఎస్.జగదీశ్వర రెడ్డి కూడా మహబూబ్‌నగర్‌లో పెద్ద మీటింగ్ ఏర్పాటు చేశారు, అక్కడికి కూడా వెళ్లాం. ఇవన్నీ చూసి అప్పుడు డిప్యూటీ స్పీకర్‌గా పని చేస్తున్న శ్రీ కె. చంద్రశేఖర రావు గారు కూడా ఈ ఉద్యమానికి ఆకర్షితులయ్యారు. అంతకుముందు కూడా శ్రీ పి.ఇంద్రారెడ్డి గారు మేమంతా కలసి ఉద్యమం గురించి ఆలోచించిన వారమే. ఇది క్రమ క్రమంగా శ్రీ కె.చంద్రశేఖర రావు గారి దృష్టిలో పడ్డది. వలసవాదుల యొక్క దోపిడిని అరికట్టడానికి కేంద్ర ప్రభుత్వం మీద ఉమ్మడి పోరాటం చేయవలసిన అవసరం ఉంటుందని అనుకున్నాం. ఆంధ్రా వారు అన్నివిధాల సంపాదించుకొని ఎన్నో రాయితీలు పొందడానికి ఒత్తిడి చేస్తున్నారు. మన దురదృష్టం ఏమిటంటే.. పార్టీల భేదంతోటి 60ఏళ్లు దోపిడికి గురైన తెలంగాణ అభివృద్ధికి ఎన్నో రకాల రాయితీలు పొందవలసిన అవసరం ఉంది. వచ్చిన తెలంగాణాను అన్నివిధాల సమర్థవంతంగా, ఐకమత్యంతో ముందుంచాలి. ప్రజా ఇష్టంతో ఈ ప్రభుత్వం వచ్చింది గనుక పాలనా విధానం చూడాలి. వారి వైఫల్యాలు వారే అనుభవిస్తారు. కేంద్ర ప్రభుత్వం మీద ఉద్యమం చేసి మనకు కావాల్సిన రాయితీలు పొందుతూ అన్యాయం జరగకుండా చూసుకోవాల్సిన తరుణం ఇది. ఢిల్లీలో ఎన్‌డిఏ ప్రభుత్వంతో సన్నిహితంగా ఉన్నటువంటి మిత్రులు మన తెలంగాణకు అన్యాయం జరిపే పరిస్థితులు చాలా ఉన్నాయి. కనుక మనందరం ఐకమత్యంతో ఉండాలని కోరుకుంటూ ఈ అవకాశం కల్పించిన తమరికి ధన్యవాదాలు తెలుపుకుంటూ, ముగిస్తున్నాను.

శ్రీ ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్ః ఈనాడు నూతనంగా ఏర్పడినటువంటి తెలంగాణ మనందరి కోరిక, ఆశయం. అదేవిధంగా, అమరవీరుల యొక్క ఆత్మ బలిదానాల

వల్ల సాధించుకున్నటువంటి తెలంగాణ ఇది. ముఖ్యంగా తెలంగాణ శాసన మండలిలో కూర్చునేటువంటి భాగ్యం కలిగినటువంటి సందర్భంలో ఈ నూతన తెలంగాణ రాష్ట్ర ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగించినటువంటి గౌరవ గవర్నరు గారి ప్రసంగం గురించి ధన్యవాదాలు తెలిపేందుకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చిన అధ్యక్షుల వారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

ముఖ్యంగా ఆరోజు రీ-ఆర్గనైజేషన్ బిల్లు వచ్చినప్పుడు చాలా విషయాలు మాట్లాడడం జరిగింది. ఇప్పుడు కూడా అమర వీరులకు జోహార్లు అర్పిస్తూ ఉద్యమంలో పాల్గొన్న ప్రజా సంఘాలకు, ఉద్యమంలో పాల్గొన్న రాజకీయ నాయకులకు గాని, ఉద్యోగస్థులకు గాని, విద్యార్థులకు గాని ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. గవర్నరు గారి ప్రసంగంలో బిసీలకు గాని, ఎస్సీలకు గాని, మైనారిటీలకు గాని, రైతులకు గాని, ఉదోగస్తులకు గాని, విద్యార్థులకు గాని, నిరుద్యోగులకు గాని కొంత నిరుత్సాహం మిగిల్చినటువంటి మాటను ఈసందర్భంగా నేను తెలియజేస్తున్నాను. బీసీలకు, ఎస్సీలకు, ఎస్టీలకు, మైనారిటీలకు గాని ఈ సంవత్సరం బడ్జెట్‌లో ఎంత పెట్టబోతున్నారనే విషయాన్ని గౌరవ గవర్నరు గారి ప్రసంగంలో చెప్పలేదు. ముఖ్యంగా జనాభాలో 52 శాతానికి పైగా ఉన్నటువంటి వెనుకబడిన తరగతులకు బడ్జెట్‌లో పెద్దపీట వేయాలి. అదేవిధంగా ఎస్సీ/ఎస్టీలకు ఏవిధంగానైతే చేశామో, అదేవిధంగా బిసీలకు గాని, మైనారిటీలకు గాని ఉప ప్రణాళిక ఏర్పాటు చేయాలని వారికి పెద్దఎత్తున బడ్జెట్ కూడా కేటాయించాలని చాలా సందర్భాల్లో మనం ఉభయ సభల్లో మాట్లాడిన విషయాన్ని నేను జ్ఞాపకం చేస్తున్నాను. 133 కులాలు వెనుకబడిన తరగతులున్నాయి. ఈరోజు చూస్తే 50కులాల వరకు కుల వృత్తులు చేసుకునే వారున్నారు. ఆ కుల వృత్తుల మీద ఉక్కుపాదం మోపి రోడ్లమీదకు వచ్చేవిధంగా చేసినటువంటిది ఈరోజు మనం చూస్తున్నాం. గవర్నరు గారి ప్రసంగంలో కులవృత్తులు చేసుకునే వారికి ఏవిధంగా ఉపాధి కల్పించబోతున్నారనే విషయాన్ని తెలుపకపోవడం కనిపించింది. ముఖ్యంగా కులవృత్తులు చేసుకోడానికి మండల కేంద్రంలో షెడ్స్ ఏర్పాటు చేసి వారిని ప్రోత్సహించే విధంగా ప్రభుత్వం చర్యలు

చేపట్టాలని సూచిస్తున్నాను. గిరిజనులకు, మైనారిటీలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించేదానిని ప్రభుత్వం పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలని కోరుతున్నాను.

ఎంతోమంది విద్యార్థులు బిఇ/బీటెక్ చదువుకొని నిరుద్యోగంతో సతమతమవుతున్న తరుణంలో మన తెలంగాణ మనకు వచ్చింది, మన ఉద్యోగాలు మనకు వస్తాయని ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారు. కాబట్టి, ఈయొక్క నిరుద్యోగ సమస్యలు పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదని మీద్వారా తెలియజేస్తున్నాను.

పేదవారికి ఎన్ని పింఛన్లు ఇచ్చినా, ఎన్ని రేషన్ కార్డులిచ్చినా, మూడు లక్షలతో ఎన్ని ఇళ్లు నిర్మించినా రెండు పూటలా భోజనం చేసేటువంటి పరిస్థితి పేద వర్గాలకు లేదని తెలియజేస్తున్నాను. నిత్యావసర వస్తువుల ధరలు చూస్తే ఆకాశాన్ని అంటుతున్నాయి. ఉప్పు నుండి పప్పుదాక పదమూడు వస్తువులు ఉంటే తప్ప మన మహిళా మణులు మనకు ఇంట్లో భోజనం పెట్టలేని పరిస్థితి. నిత్యావసర ధరల గురించి కూడా గవర్నరు గారి ప్రసంగంలో పొందుపరచనటువంటి పరిస్థితి ఉంది. నిత్యావసర వస్తువుల ధరల విషయమై కేబినెట్‌లో పెట్టి ధరలు తగ్గించాల్సిన అవసరముందని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

డీజీల్, పెట్రోల్ ధరలను పది సంవత్సరాల్లో 29శాతం పెంచారు. డీజీల్, పెట్రోల్ ధరల వల్ల ఒక్క వాహనం నడిపే వారికే భారం కాదు. వాటి ద్వారా ట్రాన్స్‌పోర్టు ఛార్జీలు పెరిగాయి. నిత్యావసర ధరలు కూడా ఆకాశాన్ని అంటుతున్నాయి. 34శాతం ఏదైతే ఎక్సైజ్ డ్యూటీ, ట్యాక్సులు వేస్తున్నామో, వాటిమీద కేంద్ర ప్రభుత్వం వారు రాష్ట్రప్రభుత్వాలకు అధికారం ఇచ్చింది. వీటిలో కొంతవరకైనా ట్యాక్సులు తగ్గించాలని మీద్వారా కోరుతున్నాను.

అలాగే ఈ పది సంవత్సరాల్లో 48వేల కోట్ల రూపాయలు విద్యుత్ ఛార్జీలు పెరిగాయి. చిన్న కుటుంబం కూడా నెలకు వెయ్యి రూపాయల విద్యుత్ ఛార్జీలు కట్టాలంటే ఎన్నో అవస్థలు పడుతున్న సందర్భాలు మనం చూస్తున్నాం. అందుకని విద్యుత్తు ఛార్జీలను నియంత్రించి వాటిని తగ్గించే కార్యక్రమం చేయాలని మీద్వారా ఉప ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. ఉన్నత వర్గాల్లో పేద వారు ఎవరైతే

ఉన్నారో వారందరు ఆర్థికంగా, సామాజికంగా ముందుకు రావాలంటే నాలుగుగాని, ఐదుగాని, పదివేల కోట్లు గాని పెడితేనో సమాజంలో మనందరితో సమానంగా కలసి రాలేరు. అందుకుని ఎంతోకొంత ఆదాయం మెరుగుపరచి పెంపుదల చేసినప్పుడు వారు బాగుపడతారు కాబట్టివారి గురించి ఆలోచించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. పేదరికాన్ని ఎంత శాతం వరకు నిర్మూలించామని మనం ప్రతి సంవత్సరం ఒక నివేదిక తయారు చేస్తాం. ఆ విధంగా ఎంతమంది పేదల్ని ఆర్థికంగా, సామాజికంగా పైకి తీసకువచ్చామనేది లెక్కలు తీసి ప్రతి సంవత్సరం కూడా చట్టసభలకు గాని, ప్రజానీకానికి గాని శ్వేత పత్రాన్ని విడుదల చేయాలని కోరుకుంటున్నాను.

గల్ఫ్ బాధితుల విషయానికి వస్తే.. తెలంగాణా జిల్లాల్లో ఉపాధి కల్పన లేక లక్షలాది మంది నల్గొండ, కరీంనగర్, మెదక్ మరియు వరంగల్, నిజామాబాద్ జిల్లాలైన నాలుగు జిల్లాల్లో దాదాపుగా పది లక్షలమంది గల్ఫ్ దేశాలకు పోయి బ్రతుకుతున్నారు. అందులో కొందరు మాసం తిరగకుండానే అక్కడ కూడా ఉపాధి లేక మళ్లీ తిరిగి వచ్చి అప్పులు చేసి గల్ఫ్‌కు వెళ్లినటువంటి అప్పులు కూడా తీర్చలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. అలా కాకుండా ఏవైనా కుటీర పరిశ్రమలను ఏర్పాటు చేసి నిరుద్యోగ యువకులకు ఇక్కడే ఉపాధి కల్పించినట్లైతే బాగుంటుందని కోరుకుంటున్నాను.

బీడీ కార్మికులు తెలంగాణాలో దాదాపుగా 10లక్షలమంది ఉన్నారు. బీడీ కార్మికులు ఒక షేరు బీడీలు చేయాలంటే రూ.120/- మాత్రమే ఇస్తారు. వారికి దాదాపుగా రూ.150/-లకు పైన వేతనం ఇస్తే గాని వారికి గిట్టుబాటు కాదు.

నిజామాబాద్ జిల్లాలో ఎర్రజొన్నల బకాయిల గురించి జీ.ఓ. ఇచ్చినా డబ్బులు చెల్లించలేని పరిస్థితి ఉంది. బకాయిలు ఉన్న రూ.11కోట్లు వెంటనే రైతాంగానికి చెల్లించడానికి విడుదల చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఆర్మూర్, నిజమాబాద్ రూరల్, బాల్కొండ నియోజకవర్గ ప్రాంతాల్లో ఒక్కొక్క ఎకరానికి రూ.1.20లక్షలు ఖర్చు చేసి పసుపు కూడా బాగా కష్టపడి పండిస్తున్నారు.

గిట్టుబాటు ధర వచ్చే విధంగా చూసి వారిని కూడా తప్పకుండా ఆదుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుకొంటూ, సెలవుతీసుకుంటున్నాను.

MR. CHAIRMAN: Now, the House is adjourned for tea break for 15 Minutes

(The House, then adjourned at 3.39 p.m. for 15 Minutes' tea break).

**3.40 మ.** (తేనీటి విరామానంతరం సభ తిరిగి మ. 3.47 ని.లకు ప్రారంభమైనది.)

(గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానం వహించారు.)

మిస్టర్ ఛైర్మన్ : ఇప్పుడు గౌరవ ముఖ్యమంత్రిగారు మాట్లాడతారు.

శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ రావు (స్థానికసంస్థలు) : అధ్యక్షా, మేము ఇంతకు ముందు మాట్లాడలేదు. కనీసం ఐదు నిముషాలైనా మాకు మాట్లాడడానికి అవకాశం కల్పించండి.

శ్రీ కె. చంద్రశేఖర రావు : అధ్యక్షా, గౌరవసభ్యులను మాట్లాడనివ్వండి.

శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ రావు : అధ్యక్షా, ఈ రోజు గవర్నరుగారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలియజేసేందుకు నాకు అవకాశం ఇచ్చినందుకు ముందుగా మీకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈరోజు తెలంగాణా రాష్ట్రం ఏర్పాటు అయినందుకు నాకు కొంచెం సంతోషంగానూ, తెలంగాణా రాష్ట్రం ఎందుకొరకు ఇచ్చారో, దానికోసం ఎన్ని ఒత్తిడులు వచ్చినా, ఎన్ని ఇబ్బందులు వచ్చినా, మా కళ్ళముందు ఎంతో నష్టం జరుగుతున్నప్పటికీ కూడా అవన్నీ ప్రక్కకు పెట్టి మా నాయకురాలు శ్రీమతి సోనియాగాంధీ గారి పేరు గవర్నరుగారి ప్రసంగంలో ప్రస్తావనకు రాకపోవడం మాకు చాలా బాధాకరంగా ఉంది. కనీసం ఈ హౌజ్‌లో అన్నా ముఖ్యమంత్రిగారు ప్రస్తావిస్తారని నమ్మకంతో ఉన్నాము. గవర్నరుగారి ప్రసంగంలో ఎన్నో విషయాలు ప్రస్తావించారు. వాటికి సంబంధించి మాకు ఏ విధమైన క్లారిటీ లేదు, మాకు కొంత కన్‌ఫ్యూజన్‌గా ఉంది. అధ్యక్షా, దళితుడు సభ్యుణ్ణి కాబట్టి, నా ఆవేదన, నా బాధ అంతా ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ గురించే ఉంటుంది.

**4.00 సా.** గతంలో మా కాంగ్రెస్ ప్రభుత్వం కొన్ని పొరపాట్లు చేసింది. యస్సీ యస్టీ సబ్‌ప్లాన్ గురించి మీకు తెలుసు . ఖచ్చితంగా ఈ వర్గాల వారికే

కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టాలని ఉన్నప్పటికీ కొందరు అధికారుల నిర్లక్ష్యం వల్ల పాజిటివ్ రిజల్ట్స్ రాలేదు. దానికి అనేక కారణాలున్నాయి. కాగితాల మీద మాత్రం కోట్లు చూపిస్తున్నారు కానీ ఎవ్వరూ లబ్ధి పొందలేకపోతున్నారు. పాజి టివ్ రిజల్ట్స్ రావడం లేదు. దాన్ని పకడ్బందీగా చేయాలనే ఉద్దేశ్యంతో యుపిఏ ఛైర్‌పర్సన్ శ్రీమతి సోనియాగాంధీ గారి ఆదేశం మేరకు ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి గారు ఒక గొప్ప నిర్ణయం తీసుకుని యస్సీ యస్టీ సబ్‌ప్లాన్‌కి చట్టబ ద్ధత కల్పిస్తూ చట్టం తీసుకురావడం జరిగింది. దీని వల్ల పైసా పైసా కూడా దళితు లకు చెందుతుంది, పైసా పైసా కూడా వారి అభివృద్ధికి ఉపయోగపడుతుంది, వాళ్లకు గౌరవం పెరుగుతుందని నేను గట్టిగా నమ్మిన వాణ్ణి. నూతనంగా ఏర్ప డిన తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగారి లీడర్‌షిప్పులో ఇవన్నీ తప్పకుండా అమలు చేస్తారని నమ్మే వాళ్లలో నేను ఒకణ్ణి.

అధ్యక్షా, నేను హైదరాబాదులో పుట్టి పెరిగాను. హైదరాబాదు గురించి మాట్లాడుతూ, బ్రాండ్ హైదరాబాదు అన్నారు, వరల్డ్‌క్లాస్ హైదరాబాదు అన్నారు, చాలా సంతోషం . కానీ ఎక్కడా కూడా ఫైనాన్షియల్ కమిట్‌మెంటు లేదు. మనం ఈరోజు హైదరాబాదులో ఉంటూ చూస్తున్నాం . రెండు రాష్ట్రాలకు ఈ నగరం రాజధాని. కానీ మనకి ఈరోజు కరెంటు లేదు, తాగునీరు సరిగా లేదు, డ్రెయిన్ సిస్టం లేదు. storm water విషయం అధ్వాన్నంగా ఉంది. ఐదు, పది నిముషాలు వర్షం పడితే నగరంలో రెండు గంటల పాటు ట్రాఫిక్ ఆగిపోతుంది. ఎవరైనా ఎమర్జెన్సీగా వెళ్లాలంటే కష్టం . ఈ సమస్యలన్నింటినీ అధిగమించడానికి ప్రభుత్వం ఏదైనా ప్రణాళిక తయారు చేసిందా? అని అడుగుతున్నాను.

గ్రేటర్ హైదరాబాదు మున్సిపల్ కార్పోరేషన్‌లో ఎలాంటి ప్లానింగ్ లేదు. Storm water ఎక్కడి నుంచి ఎక్కడికి పోతోందో తెలియదు, ప్లానింగ్ లేదు, lack of information. వీటన్నింటినీ ఏవిధంగా చేయగలమో చెప్పాలి. రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు – development of Hyderabad, development of old city కి రూ.2వేల కోట్లతో ఒక ప్యాకేజీ ఇవ్వడం జరిగింది. ముఖ్యమంత్రి గారు ఇక్కడే ఉన్నారు కాబట్టి గ్రేటర్ హైదరాబాదుకి కనీసం ఒక రూ.20వేల

కోట్ల ప్యాకేజీ ఇస్తే దీన్ని వరల్డ్ క్లాస్ సిటీగా చేయడానికి అవకాశం ఉంటుంది. రాబోయే రోజుల్లో హైదరాబాదులో వరల్డ్ కాన్ఫరెన్సులు జరుగుతాయి, ప్రపంచ దేశాల నుంచి ఎంతోమంది ప్రతినిధులు వస్తారు, వాళ్లు హైదరాబాదులో ఉంటారు. కానీ ఒకవైపు పొల్యూషన్ పెరిగిపోతోంది. ప్రధానంగా garbage .. 3068 tonns of garbage is being lifted every day from Hyderabad. That has to be dumped somewhere else. Jawaharnagar dump yard నిండిపోయింది. అక్కడ ఇక స్థలం లేదు. డంపింగ్ ఎక్కడ చేయాలన్నది పెద్ద సమస్య అయింది. గత ప్రభుత్వం ఉన్నపుడు డంపింగ్ యార్డు కోసం నల్గొండ జిల్లాలో 700ఎకరాలను అడగడం జరిగింది. కానీ ఇప్పటికీ నల్గొండ కలెక్టర్ నుంచి గానీ, ప్రభుత్వం నుంచి గానీ ఎలాంటి స్పందన రాలేదు. నా సూచన ఏమంటే – నగరానికి నాలుగు దిక్కుల్లో ఏ ప్రాంతం చెత్త ఆ ప్రాంతంలో డంప్ చేస్తే రవాణా ఖర్చు తగ్గుతుంది, అలాగే పొల్యూషన్ కూడా తగ్గుతుంది. సాలిడ్ వేస్ట్ నుంచి పవర్ జనరేషన్ చేసుకునే అవకాశం ఉంది. గతంలో రామ్‌కీ కంపెనీ వాళ్లు చేస్తాము న్నారు, దాన్ని వర్కవుట్ చేయండి. సాలిడ్ వేస్ట్ నుంచి పవర్ జనరేట్ చేసి హైద రాబాదు సిటీకి సప్లై చేసే ఆలోచన ఏమైనా ఉందా?

తాగునీటి విషయానికి వస్తే – రాజధాని నగరంలో మూడు రోజులకు ఒక సారి తాగునీరు వస్తోంది. గంట సేపు నీళ్లొస్తే అందులో పది నిముషాల పాటు కల్తీ నీరు వస్తోంది. ఆ నీళ్ల వల్ల ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి. ఒక వైపు దోమలు, మరొక వైపు కాలుష్యం . నగరంలో దోమలు బాగా పెరుగుతున్నాయి. నగరంలో ఈ సమస్యలన్నింటినీ అధిగమించడానికి ఒక స్పెషల్ ప్యాకేజీ ప్రకటించి చర్యలు తీసుకుంటారని గట్టిగా నమ్ముతున్నాను.

అధ్యక్షా, లా అండ్ ఆర్డర్ – మన స్టేట్ సబ్జెక్టా, సెంట్రల్ సబ్జెక్టా, లేక కామన్ సబ్జెక్టా, అదేమిటో తెలియదు. Day and night robberies, day and night looties, ఇళ్లు వదలి వెళ్లాలంటే భయం . ఇళ్లు తాళం వేసుకుని భార్యాభర్తలు సినిమాకి వెళ్లి వచ్చేసరికి ఇళ్లు దోపిడీ చేసేస్తున్నారు. ఒక సెక్యూరిటీ లేదు, సేఫ్టీ లేదు. అటు వంటప్పుడు వరల్డ్ క్లాస్ సిటీగా హైదరాబాదును ఎలా చేస్తాం ? హైదరాబాదు

బ్రాండ్ వ్యాల్యూని ఎలా కాపాడగలుగుతాం ? సి.సి. కెమెరాలు ఉన్నాయని అంటున్నారు. ఒక్క కెమెరా పని చేయదు., కెమెరా ఉంటే పవర్ ఉండదు, పవర్ ఉంటే కెమెరా ఉండదు. కాబట్టి దీనికి కూడా ఒక ప్రణాళికను ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

ప్రతి జిల్లాలో నిమ్స్ తరహా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ని ఏర్పాటు చేస్తామన్నారు. హైదరాబాదులో ఉన్న నిమ్స్కి సరైన సదుపాయాలు లేవు. సరిపడ సంఖ్యలో డాక్టర్స్ లేరు, ప్యారా మెడికల్ స్టాఫ్ లేదు . అక్కడ ట్రమా కేర్ సెంటర్ అని ఒక పెద్ద బిల్డింగ్ని ఇనాగురేట్ చేశారు. దాంట్లో లైట్లు లేవు, బెడ్లు లేవు కాబట్టి దాని విషయంలో వెంటనే చర్యలు తీసుకోవాలి. ప్రతి జిల్లాలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ని ఏర్పాటు చేస్తామంటే అంతకంటె సంతోషం ఏముంటుంది అధ్యక్షా! ప్రైమరీ హెల్త్ సెంటర్స్ను చూడండి, అక్కడ డాక్టర్లు లేరు, మందులు లేవు, స్టాఫ్ నర్సులు ఉండరు. అక్కడ పందులు, కుక్కలు స్వైరవిహారం చేస్తుంటాయి. ఈ విషయం మీద కూడా దృష్టిసారించాలని కోరుతున్నాను.

మా ప్రభుత్వం employees friendly అని చెప్పారు, చాలా సంతోషం . ఈ ప్రభుత్వం employees friendly నే గాకుండా peoples friendly గా కూడా ఉండాలి. రాష్ట్ర విభజన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులను 42 – 58 రేషియోలో పంపిణీ చేశారని చెబుతున్నారు. తెలంగాణాలో పుట్టి, తెలంగాణాలో పెరిగి, తెలంగాణాలో చదువుకున్న తెలంగాణా ఉద్యోగులను ఈరోజు చాలా మందిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించారు. మన అసెంబ్లీ స్టాఫ్లో తెలంగాణాకి చెందిన దాదాపు వంద మంది ఉద్యోగులను ఆంధ్రప్రదేశ్కి కేటాయించారు. ఇది కేవలం రెండు, మూడు నెలల సర్దుబాటు కోసమే ఈవిధంగా వేశామంటున్నారు, ఓ.కె. కానీ అంతకంటె ఎక్కువ డిలే అవకాశం ఉంది. If it takes long time, దయచేసి వెంటనే ముఖ్యమంత్రిగారు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ఆ తెలంగాణ ఉద్యోగులను వెనక్కి తీసుకొచ్చే చర్యలు తీసుకుంటే బాగుంటుందని కోరుతున్నాను.

యస్సీ, మైనారిటీల రిజర్వేషన్ శాతాన్ని పెంచుతామని చెబుతున్నారు. ఈరోజు 2011 జనాభా లెక్కలు మన ముందున్నాయి. యస్సీ జనాభా పెరిగింది. కాబట్టి

ఆ మేరకు యస్సీలకు కూడా రిజర్వేషన్ పెంచవలసిన అవసరం ఉంది. దీనిపై ఆలోచన చేస్తారా? మీరు చెప్పిన రిజర్వేషన్ అమలైతే మొత్తం రిజర్వేషన్ శాతం 50 నుంచి 75 శాతానికి చేరే అవకాశం ఉంది, దీనిపై మీ ఆలోచన ఏమిటో చెప్పాలి . According to Art.16(F) of the Constitution of India, reservation should not exceed 50%. That being the case, how it is possible for you to implement the reservation exceeding 50%? అది కూడా చెప్పవలసిన అవసరం ఉంది. ఈ విషయంపై చాలా మంది confusion లో ఉన్నారు. చాలా విషయాలు చెప్పాల్సి వుంది, కాని సమయం లేదంటున్నారు. నేను ప్రస్తావించిన అంశాలపై ముఖ్యమంత్రిగారు సమాధానం చెబుతారని ఆశిస్తున్నాను. ముఖ్యమంత్రి గారు కూడా ఇక్కడే వున్నారు, వారు కూడా మాట్లాడవలసి ఉంది కాబట్టి నేను ఎక్కువ సమయం తీసుకోను, నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

## గవర్నరు గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చకు ముఖ్యమంత్రి ప్రత్యుత్తరం

శ్రీ కె. చంద్రశేఖర్ రావు ( గజ్వేల్ ) : అధ్యక్షా, గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం మీద మన కౌన్సిల్‌లో జరిగిన చర్చలో ఇంతకు ముందే మాట్లాడిన మిత్రులు ప్రభాకర్ గారితో కలుపుకుని మొత్తం 22 మంది పాల్గొన్నారు. శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి గారు, శ్రీ స్వామిగౌడ్ గారు, శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు గారు, డాక్టర్ కె. నాగేశ్వర్ గారు, శ్రీ కె. జనార్ధన్ రెడ్డి గారు, శ్రీ సయ్యద్ అల్తాఫ్ రజ్వీ గారు, శ్రీ మహమ్మూద్ అలీ గారు, శ్రీ ఎ. నర్సారెడ్డి, లీడర్ ఆఫ్ అపోజిషన్ శ్రీ డి.శ్రీనివాస్ గారు, శ్రీ వి. భూపాల్ రెడ్డి గారు, శ్రీ టి. భానుప్రసాదరావు గారు, శ్రీ యస్. జగదీశ్వర్ రెడ్డి గారు, శ్రీ పోట్ల నాగేశ్వరరావు గారు, శ్రీ కె. యాదవరెడ్డి గారు, శ్రీ డి. రాజేశ్వరరావు గారు, శ్రీ బలసాని లక్ష్మీనారాయణ గారు, శ్రీ యం. రంగారెడ్డి గారు, శ్రీ పూల రవీందర్ గారు, శ్రీ యన్. రాజలింగం గారు, శ్రీ గంగాధర్ గౌడ్ గారు, చివరగా శ్రీ ప్రభాకర్ గారు ప్రసంగించి తమ తమ అభిప్రాయాలు తెలియజేశారు.

వాస్తవానికి నేను ఇక్కడికి కొంచెం ముందుగా రావాలి. కానీ శాసనసభలో సభ్యులు చాలా క్లారిఫికేషన్స్ అడగడం వల్ల కొంచెం సమయం తేడాతో ఇక్కడికి రావడం జరిగింది. ఏమైనప్పటికీ తెలంగాణ రాష్ట్రం అవతరించి తెలంగాణా శాసనసభ, శాసన మండలి, లెజిస్లేచర్ ఆఫ్ తెలంగాణ కొలువు తీరి రాజ్యాంగబద్ధమైన, రాజ్యాంగ విహితమైన కార్యాకలాపాల నిర్వహణలో మనం ఉన్నాం . నూతనంగా ఏర్పడిన రాష్ట్రం మనది, మనదేమో totally new state, అవతలి వైపు ఉన్నది అవశేష ఆంధ్రప్రదేశ్, State of Andhra Pradesh. ఆ ప్రక్క అన్నీ ఉన్నాయి. మనకి ఇక్కడ కేవలం 71 మంది ఐఏయస్, ఐపియస్, ఐయఫ్యస్ అధికారులు మాత్రమే ఉన్నారు. అది కూడా provisionally allocated officers. Districts and towns లో మనకు అడ్మినిస్ట్రేషన్ ఉంది కానీ రాష్ట్ర స్థాయిలో మాత్రం చాలా vacuum ఉంది. అఫీషియల్స్‌కి సంబంధించి ప్రొవిజనల్ ఎలోకేషన్ మాత్రమే జరిగింది గానీ శాశ్వతంగా, పూర్తి స్థాయి ఎలోకేషన్ జరగలేదు. ఒక్కొక్క అధికారిని ఐదు నుంచి ఎనిమిది డిపార్టుమెంట్లకు ఇన్‌ఛార్జ్‌లుగా పెట్టి ఒక విచిత్రమైన పరిస్థితుల్లో, డోలాయమాన పరిస్థితుల్లో మనం ఉన్నాం . నేను ఇటీవల ఢిల్లీకి వెళ్లినపుడు ప్రధానమంత్రి గారిని కలిసి ఈ విషయం చెప్పడం జరిగింది. వీలైనంత త్వరలో మనకు అధికారులను సమకూరుస్తామన్నారు. ఏమైనప్పటికీ ఉన్నంతలో ఈ రాజ్యాంగ బాధ్యతను పూర్తి చేయవలసిన అవసరం ఉంది.

మిత్రులు మాట్లాడుతూ – గవర్నర్ ప్రసంగంలో ఫైనాన్షియల్ కమిట్‌మెంటు లేదు, వివరాలు లేవు, టైమ్‌బౌండ్ లేదని అంటున్నారు. అధ్యక్షా, గత 40 సంవత్సరాలుగా నేను శాసన ప్రక్రియలో ఉన్నాను, వివిధ హోదాలలో ఉన్నాను. అసలు వాస్తవానికి గవర్నర్ ప్రసంగం గానీ, రాష్ట్రపతి ప్రసంగం గానీ ... Governor's Address is a broad outline of the government policy. Financial support, ఇతర వివరాలన్నీ కూడా బడ్జెట్ స్పీచ్‌లో ఉంటాయి. అందులో చాలా వివరంగా ఉంటాయి, మైక్రో లెవెల్‌లో ఉంటాయి. బడ్జెటులో ఏ పనికి ఎంత, ఏ ప్రాజెక్టుకి ఎంత అన్నది స్పెసిఫిక్ ఎలోకేషన్ ఉంటుంది. ఇది గవర్నర్ స్పీచ్, మ్యాక్రో లెవెల్‌లో ఉంటుంది. మైక్రో లెవల్‌లో ఉండే వివరాలు గవర్నర్ స్పీచ్‌లో ఉండవు. ఉంటాయని గౌరవ సభ్యులు ఎక్స్‌పెక్ట్ చేయకూడదు. Broad perspective of the

government మాత్రమే గవర్నర్ అడ్రస్‌లో చెబుతారు. ఆల్‌మోస్ట్ ఇక్కడ జరిగిన చర్చలే అక్కడ శాసనసభలో కూడా జరిగాయి. ఇవే అభిప్రాయాలు వ్యక్తం చేయడం జరిగింది. కొన్ని స్పెసిఫిక్ అంశాలు మినహాయిస్తే వేరే కొత్తగా తేడాలేమీ లేవు.

అధ్యక్షా, ఒక విషయం స్పష్టంగా చెప్పాలి. మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ, టిఆర్‌యస్ పార్టీ – మేమిద్దరమూ కూడా విడివిడిగా పోటీ చేశాం. ఎన్నికలు మధ్యలో ఉన్న సందర్భంలో యన్‌డిటివి ఛానల్‌కి చెందిన రిపోర్టర్ ఇక్కడికి వచ్చినపుడు నన్ను ఒక క్వశ్చన్ వేశాడు. నేను స్పష్టంగా ఆన్ రికార్డు చెప్పడం జరిగింది. " ఇందులో ఎవ్వరికీ ఎటువంటి అనుమానం ఉండనక్కర్లేదు. పార్లమెంటులో బిల్లు పాసై యాక్ట్ అయింది, ఈరోజు తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. రేపు అపాయింటెడ్ డేఅయిన తర్వాత తెలంగాణ ప్రాంతం ఒక రాష్ట్రంగా అవతరించబోతోందంటే, దానికి ఎవరైనా ప్రధాన కారకులున్నారంటే దానికి definite గా శ్రీమతి సోనియా గాంధీ గారే " – అని చెప్పాను. అందులో ఎటువంటి అనుమానం అక్కర్లేదు. I have placed it on record. ఎన్నికలు జరుగుతున్నాయి, అతను నన్ను అడిగాడు – ఏమండీ, ఒకవైపు సోనియా గాంధీ గారి వల్లే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని చెబుతున్నారు, at the same time కలిసి పోటీ చేయడం లేదు, భిన్నంగా పోటీచేస్తున్నారు అని క్వశ్చన్ వేశాడు. మేము భిన్నంగా వివిధ కారణాల చేత ఎన్నికలలో పోటీ చేస్తుండవచ్చు, కానీ this will remain in the annals of the history, వారి చొరవతోటే, వారి active initiative వల్లే ఇది పాజిబుల్ అయిందని చెప్పాను. ఈరోజు వారి పుణ్యంతోటే వచ్చిన ఈ తెలంగాణ రాష్ట్ర శాసన మండలిలో నిల్చొని రాష్ట్ర ముఖ్యమంత్రిగా నేను officially once again I am placing on record, I want to go on record . Today Telangana State has become possible only because of the serious initiative of Smt. Sonia Gandhi. (సభలో సభ్యుల కరతాళ ధ్వనులు) వారికి తెలంగాణ ప్రజల పక్షాన, మన కౌన్సిల్ పక్షాన హృదయపూర్వకమైన ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. వారితోబాటు నేడు భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు, దేశ హోం మినిష్టర్‌గా ఉన్న రాజ్‌నాథ్‌సింగ్ గారికి కూడా కృతజ్ఞతలు

తెలియజేస్తున్నాను. వారు వ్యక్తిగతంగా నాకు మంచి మిత్రులు. బిల్లు పాసు కావడానికి మూడు సంవత్సరాల ముందు నేను వ్యక్తిగతంగా కలిసి నాబాధలు, మంచి చెడులు చెప్పినపుడు, వారు కూడా చాలా గౌరవంగా తీసుకుని ఖచ్చితంగా మేము చేస్తామని నాకు మాట ఇచ్చి, 15 రోజుల్లో వాళ్ల పార్టీ జాతీయ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో పాస్ చేసి చివరి వరకు నిలిచారు.

తప్పకుండా వారికి ఈ సందర్భంలో మన పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తు న్నాను. ఈ రెండు పార్టీలే గాకుండా జాతీయ స్థాయిలో మాయావతి నేతృ త్వం వహించే బియస్పీ కావచ్చు, లాలూప్రసాద్ యాదవ్ నేతృత్వం వహించే ఆర్ జెడి కావచ్చు, శరద్ పవార్ కావచ్చు, రామ్ విలాస్ పాశ్వాన్ కావచ్చు, అజిత్ సింగ్... లోక్‌సభలో ప్రాతినిథ్యం వహించే 33 పార్టీలు తెలంగాణ అంశం పట్ల సానుభూతితో ఉండడమే గాకుండా బిల్లు పాస్ అయ్యే సందర్భంలో కొంత గొడవ ఉన్నా, డిస్టర్బెన్స్ ఉన్నా, వాళ్లంతా అవుట్‌రైట్‌గా నిలబడి ఈ బిల్లు పాస్ కావడానికి దోహదపడ్డారు. ఆ పార్టీలకు కూడా ఈ సందర్భంగా నా బాధ్యతగా, తెలంగాణా సంస్కారానికి ప్రతీకగా, గౌరవంగా ఉండే విధంగా ఈ సభా ముఖంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. సహకరించిన వాళ్లు ఎవరైనప్పటికీ కూడా ఇందులో ప్రధాన భూమిక పోషించి, ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న వ్యక్తి మాత్రం శ్రీమతి సోనియా గాంధీ గారేనని తప్పకుండా చెప్పవలసిన బాధ్యత మన మీద ఉందని నేను ఆ మాట మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, గవర్నర్ గారి స్పీచ్ డ్రాఫ్ట్ చేస్తు న్నపుడు మేము ఆలోచించాం. శ్రీమతి సోనియా గాంధీ గారి పేరు అఫీషియల్ డాక్యుమెంటులో పెడితే ఒక వివాదం చేస్తారేమో, ఒక రకమైన ఇబ్బంది వస్తుందేమోనని ఆలోచించి, మనం చెప్పదలుచుకుంది బాజాప్త హౌస్‌లోనే చెప్పవచ్చు, అది హౌస్ రికార్డుల్లో కూడా ఉంటుంది, రాష్ట్ర ప్రజలకు, దేశ ప్రజలకి తెలుస్తుందని అనుకున్నాం . Today I made it clear in Assembly also. కౌన్సిల్‌లో కూడా నా బాధ్యతగా ఆ విషయాన్ని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, టిఆర్‌యస్ ప్రభుత్వం ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన మాటకి నూరు శాతం కట్టుబడి ఉంటుంది. Number one priority of the government will be Welfare. నేను ఎందుకు ఈ మాట పదేపదే మనవి చేస్తున్నానంటే – ఉద్యమ సందర్భంగా కావచ్చు, మరొక సందర్భంలో కావచ్చు, గత 40 సంవత్సరాలుగా ప్రజా జీవితంలో ఉన్న అనుభవాల ఫలితం కావచ్చు, అందుబాటులో ఉన్న గణాంక వివరాల వల్ల కావచ్చు, నేను చాలాసార్లు చెప్పాను. తెలంగాణ రాష్ట్రంలో సోషల్ కాంపోజిషన్ చూస్తే, ఇక్కడ 85శాతం మంది బలహీన వర్గాల ప్రజలున్నారు. అగ్ర కులాలు కేవలం 15శాతం మాత్రమే. Telangana State is definitely a weaker sections State. కాబట్టి వీకర్ సెక్షన్స్ సంక్షేమానికి మా ప్రభుత్వం అగ్ర తాంబూలం ఇస్తోంది. తెలంగాణాలో యస్సీ, యస్టీ, బిసి, మైనారిటీ వర్గాల వాళ్లు 85శాతం ఉన్నారు. తెలంగాణా సోషల్ కాంపోజిషన్ అలా ఉంది. ఈ వర్గాలు సంతోషంగా ఉన్నపుడే, ఈ వర్గాలు అన్ని రకాల అవకాశాలు పొందినప్పుడే తెలంగాణ రాష్ట్రం వచ్చినందుకు సార్థకత ఉంటుంది కాబట్టి సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నాం .

అధ్యక్షా, రాబోయే ఐదు సంవత్సరాల ప్రణాళికలో ఖచ్చితంగా ఈ వర్గాల సంక్షేమం కొరకు ఒక లక్ష కోట్ల రూపాయలను ఖర్చు పెట్టాలని నిర్ణయించాం. ఆ విషయం గవర్నర్ గారి ప్రసంగంలో కూడా చెప్పడం జరిగింది. దళితుల అభివృద్ధి కోసం రూ.50వేల కోట్లు ఖర్చు చేస్తాం . ఈ ఖర్చు విషయంపై చాలా మందికి చాలా అనుమానాలున్నాయి. మిత్రులు ప్రభాకర్‌గారు ఇంతకు ముందు చెప్పారు. గత ప్రభుత్వం, అంతకు ముందున్న ప్రభుత్వాలు, అధికారంలో ఏపార్టీలున్నప్పటికీ విమర్శ కోసం చెప్పడం లేదు . కాంగ్రెస్, టిడిపి కావచ్చు, మరొకరు కావచ్చు. యస్సీ కాంపోనెంట్ నిధులు ఖర్చు చేయడంలో చాలా దారుణంగా వ్యవహరించారు. కొన్ని వేల కోట్ల రూపాయలను డైవర్ట్ చేయడం జరిగింది. ఇది చరిత్ర, మనం కాదనలేం, ఈ ఫండ్స్ డైవర్ట్ అయ్యాయి, సాక్ష్యాలున్నాయి.

4.20 సా. అధ్యక్షా, గత ప్రభుత్వం ఎస్సీ కాంపొనెంట్ నిధులు ఖర్చు చేయడంలో చాలా దారుణంగా ప్రవర్తించారు. కొన్ని వేల కోట్ల రూపాయల నిధులను దారి మళ్లించడం జరిగింది. దీనిని ఎవరూ కాదనలేరు. చాలా సందర్భాలలో కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా(కాగ్) ఈ విషయాన్ని పాయింట్ అవుట్ చేసింది కూడా. అందువల్ల గత ప్రభుత్వం అంటే. గతించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఒక బిల్లును తీసుకువచ్చింది. ఆ బిల్లును తీసుకువచ్చినా కూడా కొత్త పద్ధతిన ఎస్సీల సంక్షేమం కోసం వేరేగా పెట్టారు. ఆ పద్ధతిని మేము వద్దనుకొని ప్రక్కన పెట్టాం.

కచ్చితంగా ఎస్సీ సంక్షేమం కోసం ఖర్చుపెట్టే రూ.50,000కోట్లు ప్రభుత్వంలో ఉండే 54 శాఖలకు ఇచ్చి ఖర్చు పెట్టండి అని చెప్పి వాటిని వృథా చేయడం మాకు ఇష్టం లేదు. ఉదాహరణకు ఈరోజు as it is గా జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలో 15.4 శాతం మంది ఎస్సీలున్నారు. కాబట్టి తెలంగాణ ప్రభుత్వ ప్లాన్ బడ్జెట్‌లో ఉదాహరణకు రూ.30వేల కోట్లు కాని, రూ.40వేల కోట్లు కాని కేటాయిస్తారనుకుంటే దానిలో 15.4 శాతం ఎంతైతే అంత అంటే దాదాపు రూ.6,000 కోట్లను ప్రభుత్వంలో ఉన్న 54 డిపార్ట్‌మెంట్లకు కేటాయించడం కాకుండా ఆ నిధులను ఎస్సీ వెల్ఫేర్ మినిస్ట్రీకి కేటాయించడం జరుగుతుంది. ఎస్సీ వెల్ఫేర్ మినిస్ట్రీయే తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీల అభివృద్ధి కోసం ఏ విధంగా ఖర్చు పెట్టాలనే దాని మీద ప్రణాళికను తయారుచేసి స్ట్రాటజీ రూపకల్పన చేయడం జరుగుతుంది. ఆ డబ్బులో ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం కాకుండా పగడ్బందీగా అనుకున్నవి అనుకున్నట్లు ఆ కార్యక్రమాలు జరగాలంటే ఆ పోర్ట్‌ఫోలియోలు వేరే వారి దగ్గరుంటే ఆ ట్రస్ట్ రాదు, ఆ ఫోకస్ రాదనే ఉద్దేశ్యంతో నా దగ్గరే ఉంచుకొన్నాను. దాని వల్ల నా పని భారం పెరుగుతుంది. అది లెబోరియస్ వర్క్. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమ శాఖలను నా దగ్గరనే ఉంచుకున్నాను. ఇంత డబ్బును తీసుకుంటున్నప్పుడు ఈ వర్గాలు ఎందుకు అభివృద్ధి చెందరనే విషయాన్ని ఛాలెంజ్‌గా తీసుకొని ఈ నాలుగు పోర్ట్‌ఫోలియోలను నా దగ్గరనే ఉంచుకున్నాను. తప్పనిసరిగా ఆ అభివృద్ధిని చేసి చూపెడతామని మనవి

చేస్తున్నాను. నూరు శాతం ఫలితాలను సాధిస్తామనే సంపూర్ణ విశ్వాసం నాకుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అయితే దీనిలో పర్టిక్యులర్‌గా దళితుల అభివృద్ధికి సంబంధించి స్ట్రాటజీని డెవలప్ చేద్దామనుకున్నాము. రాబోయే కొద్ది రోజులలో మేము ఆ వివరాలన్నీ మీకు తెలియజేస్తాం.

మరొక మాటను కూడా మనవి చేస్తున్నాను. ఈ రాష్ట్రాన్ని కొత్తగా కొట్లాడి సాధించలేదు. ఎవరో ఒకరు కొట్లాడి తీసుకువచ్చింది కాదు. ఈ దఫా ఉద్యమం నేను ప్రారంభించాను. నాకన్నా ముందు కూడా కొన్ని ప్రయత్నాలు జరిగాయి. చెన్నారెడ్డి గారు ఒక ప్రయత్నం చేశారు. తెలంగాణ జన సభ వచ్చింది. ఇంద్రారెడ్డి గారు చేశారు. తెలంగాణ మహాసభ వచ్చింది. రకరకాల ప్రయత్నాలు జరిగాయి. నేను టిఆర్ఎస్ పార్టీ ప్రారంభించకు ముందే చేసిన వర్క్ గురించి ప్రపంచానికి తెలియని విషయాలు చాలా ఉన్నాయి. అప్పటికే అంతర్గతంగా కొన్ని ప్రణాళికలను రూపొందించుకోవడం జరిగింది. ఈ విషయాలను నిన్న స్పీకర్‌గారి ఫెలిసిటేషన్ సందర్భంగా అక్కడ అసెంబ్లీలో కూడా చెప్పాను. టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం 2001 ఏప్రిల్, 27న జరిగింది. కాని వాస్తవంగా అంతకు 10 మాసాలకు ముందే మా మెదళ్లలో తెలంగాణ ఉద్యమం ఉద్భవించింది. దీనికి మేము ప్రణాళికా రచనలు చేస్తూ కూర్చున్నాం.

గౌరవ శాసనసభ స్పీకర్ మధుసూదనాచారి గారు దానిలో మాతో భాగస్వాములు. వారు స్పీకర్‌గా ఎన్నికైన సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ అక్కడ చెప్పడం జరిగింది. దాదాపు 2001 ఏప్రిల్, 27 కు ముందు 10, 11 మాసాలకు ముందే ప్రణాళిక వ్యూహ రచన చేశాము. ఈ దఫా గెలిచి తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకురావాలనే పట్టుదలతో ఆ కార్యక్రమం చేశాము. అంతకుముందే పెద్దలు శ్రీ డి.శ్రీనివాస్‌గారు శాసన సభలో ఉన్నారు. కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సభ్యులు దాదాపు 42 మంది కూడా వెళ్లి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇవ్వాలని చెప్పి కాంగ్రెస్ ప్రెసిడెంట్‌కు మెమోరాండమ్‌ను ఇవ్వడం జరిగింది. తెలంగాణ గురించి వాయిస్‌ను రెయిజ్ చేయడం జరిగింది. ఇవన్నీ చేయడం జరిగింది. కాని, ఒక క్రమపద్ధతిలో, ఒక రాజకీయ పంథాలో, ఒక ప్రత్యేకమైన ప్రజాస్వామ్య

పద్ధతిలో శాంతియుత అహింసా ఉద్యమానికి పెద్ద ఎత్తున స్వీకారం చుట్టింది నేను అధ్యక్షా. తదనంతరం చాలామంది మిత్రులు వచ్చారు. కాని, ఒక పార్టీ పని చేసింది, ఫలానా పార్టీ పని చేయలేదు, ఫలానా సెక్షన్ పనిచేసింది, ఫలానా సెక్షన్ తెలంగాణ కోసం పనిచేయలేదనే పరిస్థితి లేదు. యావత్ తెలంగాణ సొసైటీ కలిసి సాధించుకున్న విజయం ఇది. ఈ గౌరవం, ఈ క్రెడిట్ మొత్తం తెలంగాణ సమాజానికి దక్కుతుంది. మేము ఉంటే అగ్రభాగాన ఉండవచ్చు. We might have championed the cause, but everybody has participated in it. ఒక దశలో కొందరు వచ్చారు. మరొక దశలో మరికొంతమంది వచ్చారు. మొత్తం తెలంగాణ అంతా ఒకవైపు నిలబడి బరిగీసి నా తెలంగాణ కావాలని కొట్లాడి సాధించుకున్నాం. మొత్తం తెలంగాణ సమాజాన్ని, దీనిలో పాల్గొన్న ప్రతి ఒక్కరిని అభినందిస్తున్నాను. వారందరికి అభినందనలు, శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను.

ఈ సంక్షేమంలో భాగంగానే పెన్షన్లను మేము ప్రకటించి ఉన్నాము. ఈ పెన్షన్లను ఒక్క మన దేశంలోనే కాదు. చాలా దేశాలలో ఇస్తున్నారు. ఇచ్చే సమయంలో దానికి ఉద్దేశమంటూ ఒకటి ఉంటుంది. ఊరకే ఇవ్వరు. కారణం ఏమిటంటే. that should serve the purpose. ఒక ఆబ్జెక్టివ్ ఉంటుంది. కాని మన దగ్గర రకరకాల ప్రభుత్వాలు కొందరు రూ.70లు ఇచ్చి సరిపెట్టుకున్నారు. కొందరు రూ.200లే ఇచ్చారు. అది సమంజసం కాదని మేము భావించాము. దీనికి సంబంధించి ఎన్నికల ముందు మా పార్టీ కార్యాలయంలో ఎన్నికల మేనిఫెస్టోను రూపొందించేటప్పుడు ఈ పెన్షన్ల గురించి ఒకరోజు మొత్తం చర్చించాము. ప్రైస్ ఇండెక్స్‌ను కూడా తెప్పించుకున్నాము. ఎంతవరకు దీనిని తీసుకుపోవచ్చు. ఇచ్చి ఏమి ప్రయోజనం? మనం ఏమి ఆశిస్తున్నామని చాలా లోతుగా, విపులంగా చర్చించాము. ఆ విధంగా చర్చించిన తరవాత వృద్ధులకు, వితంతువులకు నెలకు రూ.1000లు పెన్షన్, వికలాంగులకు నెలకు రూ.1500ల పెన్షన్ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాము.

అలాగే, చిన్నప్పటి నుంచి నేను హైస్కూల్ విద్యను అభ్యసించేటప్పుడు బీడీ కార్మికుల ఇళ్లల్లో ఉండి చదువుకున్నాను. కాబట్టి వాళ్ల బాధలు నాకు తెలుసు. నేను ఎం.ఎల్.ఏగా ఉన్న నియోజకవర్గంలో కూడా బీడీ కార్మికుల వెతలు అలాగే

ఉండేవి. వాటన్నింటిని దృష్టిలో పెట్టుకొని వారు చేస్తున్న పనికి వారికి లభించే భృతి ఏదైతే ఉందో అది వారు సతమతయ్యే విధంగా ఉంది. వారికి సరిపోని విధంగా ఉంది. వారు రకరకాల జబ్బులతో చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఆ బాధలు వారికి ఉండకూడదనే ఒక మానవతా దృక్పథంతో నెలకు రూ.1000ల భృతి కూడా ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాం. దానిని కూడా అమలు చేస్తామని తెలియజేస్తున్నాను. చాలా మంది మిత్రులు శాసన సభలో అడిగారు. ఇక్కడ కూడా సభ్యులు రేయిజ్ చేసినట్లు మినిట్స్‌లో రాసుకున్న విషయాన్ని నాకు చేరవేశారు. దీనిని ఎప్పటినుండి అమలు చేస్తారనే వివరాలు చెప్పాలని అడిగారు. నేను ఒక్క మాటను మనవి చేస్తున్నాను. ఇంతకుముందు చెప్పినట్లు... తెలంగాణ రాష్ట్ర సాధనలో క్రెడిట్ మొత్తం తెలంగాణ ప్రజలది. అందుకోసం పాటుబడ్డ ప్రతిఒక్కరిదని మనవి చేశాను. దానికి కట్టుబడి ఉన్నాము.

ఈ తెలంగాణ రాష్ట్రం ఎన్నో త్యాగాల వల్ల, ఎన్నో ప్రాణ బలిదానాల వల్ల, ఎన్నో పోరాటాలు, ఎన్నో, దీక్షలు, ఎన్నో లాఠీ దెబ్బల వల్ల, ఎన్నో కష్టాలు పడ్డ తరవాత ఇది మనకు సాకారమైంది. దీనికి మేమే ఛాంపియన్లం. మాకు ప్రజలు అవకాశం ఇచ్చారు కాబట్టి మేమే తీర్చిదిద్దుతామనే గర్వం మాకు లేదు. నేను మీ అందరికి హామీ ఇస్తున్నాను. తప్పనిసరిగా ఒక సంయమనంతో, హృదయపూర్వక విధానంతో అందరం కలిసి మనం తెలంగాణను నిర్మించుకోవాలి. ఇది మనందరి బాధ్యత. మేము ఒక్కరమే చేస్తామని ఒంటెద్దు పోకడ మేము పోదలచుకోలేదు. ఏ పాలసీని రూపకల్పన చేసినా కచ్చితంగా అన్ని పార్టీలను పిలిచి కూర్చుని మాట్లాడి చేస్తాం. ఎందుకంటే.. ఇక్కడ తెలంగాణకు పునాదిని వేస్తున్నాము. నూతన తెలంగాణ రాష్ట్రం ఎలా ముందుకు వెళ్లాలనే దానికి ఒక మార్గం తయారు చేస్తున్నాము. మేము ఏ ఒక్క చిన్న తప్పు చేసినా అది ముందు తరాల వారికి దెబ్బకొడుతుంది. అటువంటి దెబ్బ తగలవద్దు. భవిష్యత్ తెలంగాణ మంచి పద్ధతిలో తయారుకావాలంటే నిర్మాణాత్మకమైన పద్ధతిలో ముందుకు పోవాలంటే కచ్చితంగా ప్రస్తుతం తెలంగాణలో రోల్ ప్లే చేస్తున్నటువంటి అన్ని పార్టీలు దానికి బాధ్యులు కావలసిందే. అందరం కూర్చుందాం. ప్రతి విషయంలో అఖిల పక్ష

సమావేశం పెడతాం. అఖిలపక్షసమావేశాలను గత ప్రభుత్వాలు కూడా పెట్టాయి. అఖిలపక్ష సమావేశాలను ఎప్పుడు ఏర్పాటు చేసినా అన్ని పార్టీల నుండి అటు అసెంబ్లీ వైపు నుండి, ఇటు కౌన్సిల్ నుండి కనీసం ఒక్కరికైనా ప్రాతినిధ్యం కల్పిస్తాం. ఏ ముఖ్య విషయంపైన అయినా నిర్ణయం తీసుకునేటప్పుడు అందరం కలిసి కూర్చుని కూలంకషంగా చర్చించి నిర్ణయాలు చేద్దాం. అమలులో కూడా అలాగే భాగస్వాములవుదాం. మాకేమి ఒంటెద్దు పోకడ పోవాలని లేదు. ప్రజలు మాకు అధికారం ఇచ్చారు కాబట్టి మేమే సుప్రీం అనేది మాకు లేదు. అల్టిమేట్‌గా మనందరి కోరిక అందరూ కోరుకుంటున్నట్లుగా, ప్రజలు కోరుకుంటున్నట్లుగా తెలంగాణ ప్రజలు కోటి ఆశలతో ఉన్నారు. వాళ్ల ఆశలు వమ్ము కాకుండా ఉండాలంటే సమిష్టి బాధ్యతగా మనందరం మార్గదర్శకం చేస్తేనే ఒక పగడ్బందీ ప్రణాళికకు రూపకల్పన జరుగుతుంది కాబట్టి అందరం కలసి కూర్చుని ఆ పని చేద్దాం. Day today నిర్ణయాలలో అన్ని పార్టీలను సంప్రతించడం సాధ్యం కాదు కాబట్టి ముఖ్యమైన విధానపరమైన నిర్ణయాలు చేసేప్పుడు మాత్రం అన్ని పార్టీలను భాగస్వాములను చేస్తామని చెప్పి తమ ద్వారా హామీ ఇస్తున్నాను.

ఈ పెన్షన్లతోపాటు గిరిజన వ్యవసాయ ఆధారిత కుటుంబాలకు ఉపాధి కోసం భూములను కూడా కొని ఇస్తామని చెప్పాం. తప్పకుండా దానిని అమలు చేస్తాం. దళితులకు స్ట్రాటజీ ఏర్పాటు చేసే దానిలో కచ్చితంగా మనం రూరల్ దళితుల గురించి మాట్లాడుకోవాలి. అన్ని రాజకీయ పార్టీలు సమావేశానికి వచ్చినప్పుడు ముందుగానే ప్రిపేరై వస్తారనే ఉద్దేశ్యంతో ముందుగానే చెప్పుతున్నాను. రూరల్‌లో ఉండే దళితులను ఏ విధంగా డీల్ చేయాలి, సెమీ అర్బన్‌లో ఉండే దళితులను ఏ విధంగా డీల్ చేయాలి, పక్కా హైదరాబాద్‌లో అర్బన్‌లో ఉండే దళితులను ఏ విధంగా డీల్ చేయాలి, వాళ్ల అభివృద్ధి కోసం కార్యక్రమాలు పెడితే గ్రామీణ ప్రాంతాలలో ఉండే దళితుల అభివృద్ధి కోసం ఎటువంటి కార్యక్రమాలు ఉండాలి, సెమీ అర్బన్‌లో ఉండే దళితుల కోసం ఎటువంటి కార్యక్రమాలు ఉండాలి, పక్కా హైదరాబాద్‌లో ఉండే దళితులకు ఎటువంటి కార్యక్రమాలు ఉండాలి. గిరిజనులైతే ఎక్కువగా రూరల్‌లోనే ఉన్నారు. కేవలం

ఐదారు శాతం మంది మాత్రమే నగరాలలో ఉంటున్నారు. 95 శాతం మంది వారి, వారి తండాలలోనే, వాళ్ల వాళ్ల ఆదివాసీ గూడేలలోనే ఉంటున్నారు.

అదే విధంగా బీసీలలో కూడా అనేక కుల వృత్తులున్నాయి. వాళ్లలో కొందరు వృత్తులను కోల్పోయినవారున్నారు. కొందరి వృత్తులు బాగానే ఉన్నాయి. వాళ్లను ఏ విధంగా డీల్ చేయాలి, అర్బన్ బీసీలకు, రూరల్ బీసీలకు, ఆర్టిజన్ బీసీల గురించి చాలా లోతుగా చర్చించాల్సిన అవసరం ఉంది. కాబట్టి ఇటువంటి ప్రతిపాదనలతో ఎవరికైనా మంచి ఐడియాలుంటే, ఎవరైన కంట్రిబ్యూట్ చేయదలచుకుంటే దయచేసి రేపు అఖిలపక్ష సమావేశానికి పిలిచేలోపు తమ, తమ అభిప్రాయాలను కంట్రిబ్యూట్ చేస్తే వాల్యుబుల్‌గా ఉంటుంది కాబట్టి ఆ విధంగా చేయాలని కోరుతున్నాను.

ఇకపోతే మైనార్టీల సంక్షేమం విషయానికి వస్తే.. మైనార్టీలంటే వేరే మతస్థుల వారు కూడా వస్తారు. క్రైస్తవులు, సిక్కులు మొదలైనవారున్నారు. కాని, తెలంగాణలో దాదాపు 95 శాతం ముస్లిం మైనార్టీలే ఉంటారు. మిగతా వాళ్లు తక్కువ శాతం ఉంటారు. ముస్లిం మైనార్టీల సంక్షేమం ఒక క్రిటికల్ యాంగిల్ అధ్యక్షా. గతంలో గ్రామాలలో కూడా ముస్లింలు ఉండేవారు. ఇప్పుడు అక్కడ ముస్లిం జనాభా చాలావరకు తగ్గిపోయింది. ఇప్పుడు ముస్లిం జనాభా అంతా కూడా సెమీ అర్బన్ లోనో, అర్బన్ ఏరియాలలోనో ఉంటున్నారు. వాళ్ల అభివృద్ధి కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలు ఏమిటి? చర్యలు ఏమిటి? ఏ పద్ధతిలో చేయాలనే దాని గురించి మిత్రులు సలహాలు ఇవ్వాలని కోరుతున్నాను. వాళ్ల సంక్షేమానికి కూడా పెద్ద ఎత్తున నిధులను కేటాయించబోతున్నాం. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా.. Never before in the history of Andhra Pradesh, ముస్లిం మైనార్టీల సంక్షేమం కోసం ఈసారి రూ.1000కోట్ల బడ్జెట్‌ను కేటాయించడానికి మేము శ్రీకారం చుట్టబోతున్నాం. కేవలం ఆ బడ్జెటే కాకుండా జనరల్ బడ్జెట్‌లో కేటాయించే నిధులలో కూడా వాళ్లవాటా ఉంటుంది కాబట్టి వాళ్ల అభివృద్ధి కోసం సూచనలను అందించవలసిందిగా గౌరవ సభ్యులను కోరుతున్నాను.

అధ్యక్షా, రైతు రుణాల మాఫీ గురించి కొందరు కొన్ని అపోహలను కలిగించడం జరిగింది. చాలా స్పష్టంగా చెప్పాం. రైతుల యొక్క పంట రుణాలు మాఫీ చేస్తామని మేము చెప్పిన దానికి నూటికి నూరు శాతం కట్టుబడి ఉన్నాం. ఎంత ఖర్చు అయినా సరే భరించడానికి సిద్ధంగా ఉన్నాం. ఎందుకంటే.. నేను కూడా రైతునే. చాలాసార్లు చాలా ప్రభుత్వాలు చాలా రకాల రుణాలను మాఫీ చేశాయి కాని మొత్తం భారతదేశ చరిత్రలో చూసుకుంటే ఒకటి, రెండు సార్లు మాత్రమే రైతుల రుణమాఫీ జరిగింది. వేరే ఏ సమయంలో కూడా రైతుల రుణమాఫీ జరగలేదు. వాళ్ల నిర్లక్ష్యానికి గురవుతున్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన ఈ శుభ సందర్భంలో రైతాంగానికి కొంత రిలీఫ్ రావాలనే ఉద్దేశ్యంతో ఈ రుణమాఫీ నిర్ణయాన్ని తీసుకున్నాం. ఆ రుణాల మాఫీ గురించి కొన్ని పత్రికలలో కొన్ని తప్పుడు వార్తలు వచ్చాయి. కొన్ని ఆంధ్రా మీడియా చిలువలువలు కూడా చేశాయి. ఉన్నవి లేనట్లుగా, లేనివి ఉన్నట్లుగా కొన్ని అపోహలను కొన్ని మీడియా సంస్థలు సృష్టించాయి. దానిలో లిమిట్స్ ఏమీ పెట్టలేదు. 2013వ సంవత్సరంలో తీసుకున్న వారికి మాత్రమే వర్తిస్తుందని, 2014వ సంవత్సరంలో తీసుకున్న వారికి మాత్రమే వర్తిస్తుందనే నిబంధనలు ఏమీ పెట్టలేదు. పంట రుణాలను తీసుకున్న మొత్తానికి ఎటువంటి రెస్ట్రిక్షన్స్ లేకుండా చెల్లిస్తాము. వాటన్నింటిని మాఫీ చేస్తాం. కొన్ని సందర్భాలలో రైతులకు నేరుగా రుణాలు దొరకకపోతే బంగారాన్ని కుదవపెట్టి పంట రుణాలను తీసుకున్నారు. అటువంటి అప్పులను కూడా మాఫీ చేస్తామని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

(హర్షధ్వానాలు)

దీనిలో ఎవరికీ అనుమానం ఉండాల్సిన అవసరం లేదు. పంట రుణమాఫీని తప్పకుండా చేస్తామని మనవి చేస్తున్నాను.

అదే విధంగా, విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండే విధంగా అన్ని చర్యలను తీసుకున్నాం. 33 శాతం అడ్వాన్స్ చెల్లించాలని సోయాబిన్ రైతులకు గత ప్రభుత్వం ఆంక్షలు పెట్టింది. మేము అటువంటి ఆంక్షలను ఎత్తి వేశాం. ఇప్పుడు ఆ 33 శాతాన్ని అడ్వాన్సుగా రైతులు చెల్లించాల్సిన అవసరం లేదు.

విత్తనాలు సిద్దంగా ఉన్నాయి. As usual గా వాటిని రైతులు తీసుకోవచ్చు. ఎందుకో తెలియదు కాని, ఈ మధ్య కేంద్ర ప్రభుత్వం నల్గొండ, మెదక్ రెండు జిల్లాలలో వరి విత్తనాల మీద ఇస్తున్న సబ్సిడీని ఎత్తి వేశారు. కేంద్ర ప్రభుత్వం సబ్సిడీని ఎత్తి వేసినా ఆ సబ్సిడీని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందనీ, వాళ్లకు రాయితీ మీద విత్తనాలు సరఫరా చేయాలని, పాత పద్దతినే కొనసాగించాలని అధికారులకు ఆదేశాలనివ్వడం జరిగింది. పాత విధానంలోనే నల్గొండ, మెదక్ రైతాంగానికి కూడా వరి విత్తనాలు సబ్సిడీ పద్దతిపై అందించబడతాయని నేను మనవి చేస్తున్నాను.

దీని తదనంతరం, జనరల్‌గా సభ్యులు చెప్పిన విషయాలు చాలా ఉన్నాయి. ప్రజలు కూడా ఎదురుచూస్తున్నటువంటి, కోరుకుంటున్నటువంటి, తప్పనిసరిగా అమలు కావాల్సిన కొన్ని ముఖ్యమైన ఐటమ్స్ ఉన్నాయి. అన్నింటికన్నా ప్రధానమైనది సాగునీటికి సంబంధించిన విషయం. తెలంగాణ రాష్ట్రం విషయంలో సాగునీటిలో జరిగిన వివక్ష, అన్యాయాలు, ఆ అవమానం, ఆ ఘోష రాసుకుంటే రామాయణం రాసుకోవాలి, వింటే భారతం వినాలి అన్న విధంగా వర్ణనాతీతం. వర్ణనాతీతమైన కష్టాలు తెలంగాణ రైతాంగం అనుభవించింది. 15వేల మందికి పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకున్న విషయం మనందరికి తెలుసు. మనం కూడా కన్నీటితో వాటిని భరించాం. పాలమూరు జిల్లాలో పల్లె పల్లెలో పల్లేరు మొలిచే పాలమూరులోనే అని చెప్పి కవులు పద్యాలు రాసే పరిస్థితి వచ్చింది. ఫ్లోరైడ్‌తో నల్గొండ జిల్లా నాశనమైపోయింది. ఇది తమరి జిల్లానే. ఈ విషయం తమరికి కూడా తెలుసు అధ్యక్షా. గొప్పగా బ్రతకాల్సిన లక్షలాది మంది పిల్లల భవిష్యత్తు నాశనమైపోయింది. ముచ్చర్ల సత్యనారాయణ అనే వ్యక్తి ఆ పిల్లలను తీసుకెళ్లి ప్రధానమంత్రి కాళ్లమీద పడి అయ్యా మా బ్రతుకు ఇలా ఉంది మాకు ఈ దేశ రాజ్యాంగం రక్షణ ఇవ్వదా అని అడగడం జరిగింది. ఇక్కడున్న ముఖ్యమంత్రుల కాళ్లు పట్టుకున్నారు, ఏడ్చారు. దరఖాస్తులు ఇచ్చారు. దండాలు పెట్టారు కాని ఆ బాధ తీరలేదు. చాలా వివక్షకు గురి అయినాము.

నల్గొండ జిల్లా గురించి చెబుతాను. WHO (World Health Organization) చెప్పిన మాటలివి. నా సొంత మాటలు కాదు. పరిస్థితి ఎక్కడ దాక పోయిందంటే.. Struggle for existence.. బోర్లు వేయాలి. ఉన్న భూమిని సాగుచేయాలి. ఉన్నంతలో పంటలు పండించాలి. లేదా వలసపోవాలి. ఆ ఆర్తిలో రైతులు పాపం.. 30, 40, 50 బోర్లు వేసిన రైతులున్నారు. నల్గొండ పట్టణానికి సమీపంలో ఉన్న ముచ్చంపల్లి అనే గ్రామంలో బైరా రామిరెడ్డి అనే ఒక్క రైతే తన పొలంలో దాదాపు 54 బోర్లు వేశాడు. దానితో ఆయన పేరే మారిపోయింది. బైరా రామిరెడ్డి కాస్తా బోర్ల రామిరెడ్డి అని పిలవడం జరిగింది. మనందరమూ ఒక భ్రమలో ఉన్నాం. కాని, జరిగిందేమిటంటే.. నల్గొండలో ఫ్లోరైడ్ కంటెంట్ ఎక్కువగా ఉన్న నీటిని త్రాగడం ద్వారా ఫ్లోరోసిస్ వ్యాధి వస్తుందని మనందరమూ భావిస్తున్నాము. అది కరెక్ట్ కాదు. WHO కు ఒక పద్ధతి ఉంటుంది. WHO వారు ప్రపంచం మొత్తం మీద ఏ మూలన ఉన్న వారికైనా ఏదైనా పర్టిక్యులర్‌గా ఒక వ్యాధి ఎక్కువగా వస్తుంటే సుమోటోగా వారు వచ్చి సర్వేలు నిర్వహిస్తారు. వాళ్ల సైంటిస్టులు వస్తారు. వాళ్లు సర్వేలు నిర్వహించి ఆ దేశ ప్రభుత్వానికి, ఆ రాష్ట్ర ప్రభుత్వానికి సొల్యూషన్స్ ఇచ్చి పోతారు. ఆ విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కూడా ఇచ్చి వెళ్లారు. Those records are there with the Government. వారి దగ్గర ఉన్నాయి. కాని ఆ ప్రభుత్వాలకు దయరాలేదు. ఏమి జరిగిందంటే అధ్యక్షా.. ఫ్లోరైడ్ కంటెంట్ ఉన్న నీటిని బోర్ల ద్వారా లాగి, లాగి పంటపొలాలకు వినియోగించారు కాబట్టి భూమి పై పొర ఫ్లోరైడ్‌తో నిండి ఉంది. ఈ ఫ్లోరైడ్ వల్ల నల్గొండ జిల్లాలో కల్లు తాగినా ఫ్లోరోసిస్ వ్యాధి వస్తుంది. అక్కడ పండిన పంటను తింటే దాని ద్వారా ఫ్లోరోసిస్ వ్యాధి వస్తుంది. నల్గొండ జిల్లాలో గడ్డి మేసిన పశువులు ఇచ్చిన పాలను తాగిన వాళ్లకు ఫ్లోరోసిస్ వ్యాధి వస్తుంది.

ఇవి నా ఫైండింగ్స్ కాదు. WHO వారి ఫైండింగ్స్. It is very much there with the Government of AP. ఈ రకంగా చెప్పి, ఫైనల్‌గా వాళ్లు చెప్పిందేమిటంటే.. కనీసం ఒక దశాబ్దంపాటు ఈ జిల్లా బ్రతకాలంటే ఈ జిల్లాకు సాగునీటికి, తాగునీటికి కచ్చితంగా సర్ఫేస్ వాటర్‌ను సప్లై చేయడం తప్ప వేరే మార్గం లేదు, otherwise, this District is bound to become 'no man zone'. అని అన్నారు.

అంత బాధ పడ్డాం. ఎంత బాధ పడినా కంబైన్డ్ స్టేట్‌లో రిలీఫ్ రాలేదు. ఇప్పుడు రావాలి. వచ్చి తీరాలి. Because this is the Telangana State కాబట్టి ఇప్పుడైనా సరే ఆ జిల్లా ప్రజలకు న్యాయం జరగాలి. ఆ జిల్లా ప్రజల కడగండ్లు దూరం కావాలి. ఉద్యమ ప్రస్థానంలో సాగునీటి రంగానికి సంబంధించి నేనే చాలా పాటలు రాసాను. "గోదావరి, కృష్ణమ్మలు మన తీరంవైపు మళ్లాలి, పచ్చని మాగాణిలలో పంటలు సిరులు పండాలి, సుఖశాంతుల తెలంగాణ సుభిక్షంగా ఉండాలి, తెలంగాణ స్వర్ణయుగం కావాలనే" పాటను నేనే రాసాను. ఈ రోజు కావాలి, అయి తీరాలి. అందరికి అనుభవం ఉంది. పెద్దలు డి.శ్రీనివాస్ గారికి అపారమైన అనుభవం ఉంది. 40, 50 సంవత్సరాల నుండి వాళ్లు ప్రజా జీవితంలో ఉన్నారు. వాళ్లు అనేక హోదాలలో పని చేశారు. పిసిసి అధ్యక్షులుగా కూడా పని చేశారు. అందరూ కూడా తెలిసిన వాళ్లు ఉన్నారు. సీనియర్లు ఉన్నారు. అనుభవజ్ఞులున్నారు. ఇంటలెక్చ్యువల్స్ ఉన్నారు. ఎవరో ఒకరం చేయడం కాదు. దయచేసి అందరూ కలిసి ఏ లెక్కన సాధించాలో తెలియజెప్పాలి. దానికి ఆలోచన చేయాలి.

రెండు విషయాలు ప్రస్తావిస్తాను. అధ్యక్షా, ముందుగా గోదావరి బేసిన్ వివరాలు చెబుతాను. మన ప్రాంతంలోనివి కాకపోయినా మనకు ఇతర నదులు కొన్ని వచ్చాయి. మన బేసిన్‌లో లేకపోయినా ప్రాణహిత, ఇంద్రావతి, శబరి మొదలైనవి కావచ్చు.

**4.40 సా.** మన బేసిన్‌లో లేకపోయినా మనం అదృష్టవంతులం. బయటనుంచి వచ్చిన ప్రాణహిత, కడియం, లోయర్ పెన్‌గంగ, శబరి మొదలైనవన్నీ మన తెలంగాణా రాష్ట్రంలో లేకపోయినా అవన్నీ మన తెలంగాణా ప్రాంతానికి వస్తాయి. ముఖ్యంగా మన రాష్ట్రంలో ప్రవహించే నదులు రెండు ఉన్నాయి అవి కృష్ణా, గోదావరి నదులు. మనకు ఈ రెండు నదుల వలన చాలా అన్యాయం జరిగింది. కంబైన్డ్ స్టేట్‌లో గతించిన ఆంధ్రప్రదేశ్‌లో అధికారిక లెక్కల ప్రకారం గోదావరి నదిలో మైనర్, మేజర్, మీడియం అన్ని లెక్కలు కలిపి సుమారు 900 టిఎంసిల నీరు మనకు కేటాయించబడింది. అందులో లేటెస్ట్‌గా ప్రాణహిత నుంచి సుమారు 150 టిఎంసిల నీరు ఉంది. ఈనాడు నిజంగా మనకు 900 టిఎంసిల

నీటిని కేటాయించి ఉంటే సుమారు 90 లక్షల ఎకరాలకు నీరు పారేది. మరి అవి ఎక్కడికి పోయాయి? ఒక్క ఎస్ఆర్ఎస్పి తప్ప, నిజాంసాగర్, కొన్ని చిన్న వాగులు తప్ప భూతద్దం పెట్టి చూసినా సరైన ఆయకట్టు మనకు ఎక్కడా లేదు. వీటికి సంబంధించిన కేటాయింపులు పేపర్లలో ఉన్నాయి, ప్రాజెక్టులకు సంబంధించిన పనులు జరుగుతున్నాయని చెప్పారు కానీ, అవి ఎక్కడా అమలు కాలేదు.

2001వ సంవత్సరంలో మేము ఉద్యమాన్ని ప్రారంభించినప్పుడు దేవాదుల ప్రాజెక్టును ప్రారంభించారు. దానిని దాదాపు 18 నెలలో పూర్తి చేస్తామని అన్నారు. దీనికి సంబంధించి మీడియాలోనూ, పత్రికలలోనూ పెద్ద పెద్ద అక్షరాలతో వ్రాశారు. కానీ 18 నెలలో పూర్తి కాలేదు. మొత్తానికి దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేసి, దానికి లిఫ్ట్ పెట్టి, స్విచ్ వేయగానే ఆ ప్రాజెక్టు పైపులు పగిలిపోయాయి. ఇది మనం చేసుకున్న ఖర్మ. అలాగే కాంతానపల్లి, ఎస్ఆర్ఎస్పి స్టేజ్-2 ప్రాజెక్టు మొదలైనవాటివల్ల నీళ్లు రావడం లేదు. అన్ని ప్రాజెక్టుల పనులు పెండింగులోనే ఉంటున్నాయి. ఈ రకంగా అనేక పద్ధతులు జరిగాయి. ఇప్పుడు మనం వీటన్నింటిని ఖచ్చితంగా పూర్తి చేసుకోవలసినవసరం ఉంది.

మొదటగా మీకు బేసిన్ల వివరాలను తెలియజేస్తాను. మన రాష్ట్రంలో ఉత్తర తెలంగాణాలోని ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ ఈ నాలుగు జిల్లాలు గోదావరి బేసిన్లో ఉన్నాయి. ఇవి వందశాతం గోదావరి బేసిన్లో ఉన్నాయి. ఇక్కడ కురిసిన ప్రతి వర్షపు నీరు గోదావరి నదిలోకే వెళుతుంది. ఇక దక్షిణ తెలంగాణాకు సంబంధించి హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్నగర్, నల్గొండ జిల్లాలు వందశాతం కృష్ణా బేసిన్లో ఉంటాయి. మిగిలిన వరంగల్, ఖమ్మం జిల్లాలు 50శాతం చొప్పున ఈ బేసిన్లలో ఉంటాయి.

ఇక వరంగల్ జిల్లాకు సంబంధించి చూస్తే, హైదరాబాదు నుంచి వరంగల్ వెళ్ళే జాతీయ రహదారికి ఎడమ వైపు గోదావరి బేసిన్, కుడివైపు కృష్ణా బేసిన్ ఉంటుంది. అదేవిధంగా ఖమ్మం జిల్లాలో సుమారు 50శాతం కిన్నెరసాని ఇంకా ఇతర వాగులు గోదావరి నదిలోనూ, వైరా మొదలైనవి కృష్ణా బేసిన్లో కలుస్తాయి.

ఈవిధంగా ఈ ప్రాంతాలన్నీ కృష్ణా గోదావరి బేసిన్‌లో ఉన్నాయి. పై అంశాలన్నీ సభలో ఉన్న పెద్దలు, అనుభవజ్ఞులు అయిన అందరికీ తెలిసిన విషయాలే. అంతేగాకుండా, గోదావరి నదీ ప్రవాహ ఒరవడి ఆంధ్రాప్రాంతానికి అనుకూలంగానూ, తెలంగాణాకు వ్యతిరేకంగానూ ఉన్నది. అలాగే ప్రాజెక్టులు కూడా ఉన్నాయి. తెలంగాణానికి సంబంధించి లిఫ్ట్ ఉండడం వలన మీ ప్రాంతాలకు నీళ్లురావనే ప్రచారం ఒకటి ఉంది. కానీ, అది సరైనది కాదు. కృష్ణా, గోదావరి నదులలో నీరు తీసుకునే పద్ధతికీ, **we have to re-invent Telangana and we have to re-orient Telangana.** మనమందరం అన్ని పార్టీలు కలిపి కూర్చుని, గతంలో ఈ ప్రాజెక్టులకు సంబంధించిన కార్యక్రమాలన్నీ పరిశీలించి అన్నీ సమీక్ష చేసి తెలంగాణాకు అవసరమైనవిధంగా మన ప్రజలకు నీరు అందించే ఏర్పాట్లు చేయాలి. **Telangana certainly needs to be re-invented and it needs to be re-oriented too.** వీటికి సంబంధించిన క్రొత్త ప్రణాళికలు రావాలి. ఉదాహరణకు కాళేశ్వరం తీసుకుంటే అది ఎగువ ప్రాంతంగా ఉంది. మహారాష్ట్ర నుంచి మనకు వచ్చే గోదావరి నదితోబాటు, మానేరు, మంజీర ఉపనదులే కాకుండా, ప్రాణహిత నది వచ్చి కలుస్తుంది. అది జీవనది. ఆ నది ద్వారా మనకు సుమారు 350 నుంచి 450 టిఎంసిల నీరు వచ్చి కలుస్తుంది. మన స్ట్రాటజీ ఈ విధంగా ఉండి, ఆ నీటిని ఉపయోగించుకోవాలి. అలాగే మనకు సింగూరు ప్రాజెక్టు కూడా ఉంది. ఇంకా ఇచ్చంపల్లి ప్రాజెక్టు మొదలుపెట్టలేదు, అది కుట్రల వల్ల ఆగిపోయింది. ఆంధ్రప్రదేశ్‌లో దేవులపల్లి ప్రాజెక్టు కూడా అలాగే ఉంది. ఆ విషయాలన్నీ మనకు తెలిసినవే. ఇవన్నీ గతంలో జరిగినవని మీకు ఒకసారి పునశ్చరణ చేసే ప్రయత్నం చేశాను తప్ప ఎవరినీ నిందించడానికి కాదు. ప్రాజెక్టులలో సింగూరు, నిజాంసాగర్ ప్రాజెక్టులు ఉన్నాయి. ఈ రెండింటికీ లింక్ ఉంది. నిజాం సాగర్ సుమారు 58 టిఎంసిలతో కట్టబడిన ప్రాజెక్టు.

ఇక నిజాంసాగర్ ప్రాజెక్టు యొక్క చరిత్ర గురించి మీకు చెప్పవలసినవసరం ఉంది. గతంలోనే నిజాముల కాలంలో ఈ ప్రాజెక్టు ప్రారంభించబడడంతో దీనికి నిజాముల పేరు పెట్టడం జరిగింది. సుమారు 110 సంవత్సరముల క్రితమే ఈ

ప్రాజెక్టును నిజాముల కాలంలో ప్రారంభించారు. నిజాములు చాలా గొప్పవారు ప్రపంచ చరిత్రలోనే మొట్టమొదటి ఇరిగేషన్ ప్రాజెక్టు నిజాంసాగర్‌ను సుమారు 58 టిఎంసిలతో కట్టారు. ఆ రోజులలో అంత పెద్ద ప్రాజెక్టు ఎక్కడా లేదు. ఆ నాడు స్థానిక నాయకుల చొరవతో దాదాపు మూడు లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందడంతో పంటలు పండించడం జరిగింది. **At one point of time, the richest District in Telangana was Nizamabad.** మన ఖర్మకాలి ఈ రోజున తారుమారైంది కానీ, **Nizamabad is known to be the richest District.** ఇక సింగూర్ ప్రాజెక్టుకు సంబంధించి పునాది రాయి వేసిన నాడు నిజామాబాద్ నుంచి బస్సులు వేసుకుని వచ్చారు. కానీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చాలా కర్కశంగా ప్రవర్తిస్తూ, ఘన్‌పూర్ ప్రాంత రైతులకు మట్టికొట్టి దానిని తీసుకున్నారు. ఈనాడు మనకు ఖచ్చితంగా సింగూరు ప్రాజెక్టు కావాలి. నిజాంసాగర్, సింగూరు ప్రాజెక్టుల సిస్టములు పాతగా ఉన్నాయి కాబట్టి, వాటిని అభివృద్ధి చేసుకోవాలి. అదేవిధంగా జుక్కల్‌ను కూడా అభివృద్ధి చేస్తే, సుమారు 15వేల ఎకరాలకు నీరు వచ్చే అవకాశం ఉంటుంది. వీటికి లిఫ్ట్ లేకుండానే సహజంగా నీరు వచ్చే ప్రాజెక్టులు. వీటిని తక్షణం అమలు చేయవలసినవసరం ఉంది. మన సభ్యుల సహాయసహకారాలతో, అండదండలతో మనమందరం కలిసి కూర్చుని వీటిపై చర్చించి ఈ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తిచేసి త్రాగు, సాగునీరును తెలంగాణా ప్రజలకు అందించడానికి అవకాశం ఉంటుంది.

ఈ రాష్ట్రంలో ఎగువన ఉన్న ప్రాంతాలలో కాళేశ్వరం, ఆదిలాబాదులో కడెం ప్రాజెక్టులు ఉన్నాయి. వాటికి సంబంధించి శ్రీరాంసాగర్ నుంచి కడెం వరకు లోయర్ మానేర్ డ్యాం మొదలైనవన్నీ మనకు ఉన్నాయి. మనకున్నటువంటి ఫ్లడ్ ఫ్లో కెనాల్స్, కాకతీయ కెనాల్, ఎస్ఆర్ఎస్‌పి కాలువలను మరమ్మత్తులు చేసుకోవలసినవసరం ఉంది. అలాగే ఈ ప్రాజెక్టులను అభివృద్ధిచేయడంలో ప్రత్యామ్నాయ మార్గాలను కూడా ఆలోచించవలసినవసరం ఉంది. అలాగే మిడ్‌మానేరుకు, ఎస్ఆర్ఎస్‌పి మధ్య మరొక డ్యాం లేదు. ఎందుకంటే ఎస్ఆర్ఎస్‌పి డ్యాం దెబ్బతినకుండా మధ్యలో ఒక డ్యాం కట్టడం మంచిదని ఇంజనీర్లు కూడా

చెపుతున్నారు కాబట్టి అక్కడ కూడా ఒక డ్యాం కట్టే ఏర్పాటు చేద్దాము. ఈవిధంగా మనం ప్రాజెక్టులకు సంబంధించి ఒక సిస్టమును ఏర్పాటుచేసుకుంటే – దుబ్బాక, సిద్ధిపేట, గజ్వేల్ ప్రాంతాలతోపాటు, నల్గొండ జిల్లాలోని ఆలేరు, భువనగిరి ప్రాంతాలకు మిడ్‌మానేరు ప్రాజెక్టు ద్వారా నీరు ఇచ్చేందుకు అవకాశం ఉంది. అలాగే ఘన్‌పూర్ ప్రాంతాలకు కూడా నీరు వచ్చే అవకాశం ఉంది. నిజాంసాగర్ ఆయకట్టుకు కూడా సింగూరు ప్రాజెక్టు వలన నీరు రావడానికి ఆస్కారం ఉంది. కాబట్టి, ఆ ప్రకారంగా ఈ ప్రాజెక్టులన్నీ పూర్తిచేసుకోవలసినఅవసరం ఎంతైనా ఉంది.

కడెం ప్రాజెక్టు ఫ్లాష్ రివర్‌కు సంబంధించినది. మహారాష్ట్ర నుంచి మన ప్రాంతానికి వస్తున్నది. మిగిలిన నీరు అంటే సుమారు 500 కి.మీ.ల మేర సర్‌ప్లస్ అయ్యి నేరుగా ధవళేశ్వరం వరకూ వెడుతుంది. గతంలో శ్రీ ఎన్.టి.రామారావుగారి హయాములో వెల్లంపల్లి ప్రాంతంలో అందుకు సంబంధించిన పునాది రాయి అక్కడే ఉంది. మనం అక్కడకు వెళ్లితే ఆ రాయి మనల్ని చూసి నాఖర్మానికి నేను ఇక్కడే ఉన్నానని మన తెలంగాణా రైతులను చూసి వెక్కిరించినట్లుగా ఉంటుంది. కడెం ప్రాజెక్టుకు సంబంధించి కొంతమేర అటవీ ప్రాంతం కూడా ఉంది. మనం అటవీ శాఖ అధికారులను అప్రోచ్ అయి వారి నుంచి అనుమతులు తీసుకుని, పనులు చేపట్టవచ్చు. ఆవిధంగా సుమారు 25 టిఎంసిల సామర్థ్యాన్ని మనం తెచ్చుకోవడం ద్వారా చెందూరు ప్రాజెక్టుకు కూడా నీరు వచ్చే అవకాశం ఉంది. అదేవిధంగా సదరం ప్రాజెక్టును కూడా బాగుచేసుకుంటే మరి కొంతమేర ఆయకట్టుకు నీరు వచ్చే అవకాశం ఉంది. అదే కోవకు చెందినది మహారాష్ట్రలోని లోయర్ మిడ్‌మానేరు ప్రాజెక్టు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఆ రాష్ట్రశాసనసభ్యుడు ఆమరణ నిరాహార దీక్షచేస్తే, ఆ రాష్ట్రముఖ్యమంత్రి శాసన సభలో ఒక స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. ఆ వార్తహిందూ పత్రికలో వస్తే నేను దానిని ఇక్కడ శాసనసభలో కూడా చూపించడం జరిగింది. ఇక లోయర్ పెన్‌గంగకు కూడా ఎక్కువ వరదలు వచ్చే అవకాశం ఉంది. దానివలన థామ్సీ, బేలన్ మొదలైన మూడు మండలాలకు నీరు అందుతుంది. అక్కడ దొరికే మట్టి చాలా మంచిమట్టి. అక్కడ ఎక్కువగా సోయా, కాటన్, మిర్చిలాంటి కమర్షియల్ క్రాప్ వేయడానికి అవకాశం ఉంటుంది.

ప్రతి రెండు సంవత్సరములకు ఒకసారి ఆ లోయర్ పెన్‌గంగకు వరదలు రావడం, ఆ పంటలన్నీ కొట్టుకుపోవడం, మనమంతా వెళ్ళి ఆ ప్రాంతాలను పరిశీలించడం జరుగుతుంది. ఆ లోయర్ పెన్‌గంగ ప్రాజెక్టును పూర్తి చేస్తే, వరద ముప్పు తప్పడమే కాకుండా, ఆ ప్రాంతాలలో సుమారు కొన్ని వేల ఎకరాలకు నీరు అందించే అవకాశం ఉంటుంది. ఈ అంశానికి సంబంధించి మేము మహారాష్ట్ర ప్రభుత్వానికి మొత్తుకున్నాం కానీ, ఏమీ ప్రయోజనం లేకపోయింది. ప్రస్తుత పరిస్థితులు మారాయి కాబట్టి, మనం మరొకసారి ఆ ప్రభుత్వంతో చర్చలు జరిపి త్వరితగతిన ఆ ప్రాజెక్టు పూర్తి చేసుకుంటే ఆదిలాబాద్ ప్రాంతం అభివృద్ధి చెందడానికి ఆస్కారం ఉంటుంది. తెలంగాణా ప్రాంతం మరొక కాశ్మీర్‌లా మారడానికి అవకాశం ఉంటుంది.

మన భారత దేశంలో అత్యధిక వర్షపాతం కురిసే అస్సాంలోని చిరపుంజి తరువాత 12 శాతం అత్యధిక వర్షపాతం గల జిల్లా ఆదిలాబాద్. ఈ ప్రాంతంలో సుమారు 40 శాతం మేర అటవీ ప్రాంతం ఉంది. మిగిలిన 50 శాతం సిటీలు, గ్రామాలు మొదలైనవి ఉన్నాయి. తూర్పు ఆదిలాబాదులో సింగరేణి భూములు, ఇతర పరిశ్రమల భూములు మొదలైనవి ఉన్నాయి. ఇక అక్కడ ఉన్న చెరువులు, కుంటలు తీసేస్తే నికరంగా సాగుకు సంబంధించి వ్యవసాయానికి అనుకూలంగా ఉండే భూమి కేవలం 30 నుంచి 35 శాతం మేర ఉంటుంది. ఈ ప్రాంతం విశాఖ పట్టణంలాగా అభివృద్ధి చెందితే ఎంతో బాగుంటుంది. ఈ ప్రాంతంలో ఎన్నో వాగులు, సెలయేళ్లు ఉన్నాయి. స్వర్ణవాగు, సుద్ధవాగు, పట్టివాగు మొదలైనవి సుమారు 20 నుంచి 25 వరకూ వాగులు ఉన్నాయి. ఈ ప్రాంతంలో అనేకమైన ప్రకృతి సంపద ఉంది. కాబట్టి, వీటిని వృధా చేసుకోకుండా జాగ్రత్త తీసుకుంటే అసలు నీటికొరతకు ఆస్కారమే ఉండదు. కేవలం రెండు, మూడు వేల కోట్ల రూపాయలతో ఒక ఇంచ్ కూడా ఊరికే ఉండకుండా ఆదిలాబాద్ ప్రాంతం అభివృద్ధి చెందడానికి ఆస్కారం ఉంది. అయినా, మనకు ఆంధ్రప్రదేశ్ ప్రాంతం ద్వారా అనేక రకాలుగా నష్టం జరిగింది. మనం త్వరితగతిన ఈ ప్రాజెక్టులను పూర్తి చేస్తే, రైతులకు సాగునీరు అందించడానికి ఆదిలాబాదు జిల్లాను కూడా

సస్యశ్యామలం చేయడానికి అవకాశం ఉంటుంది. రాబోయే కొన్ని సంవత్సరాలలో సమస్యలు లేని ప్రాంతాలుగా అభివృద్ధి చేయడానికి ఆస్కారం ఉంటుంది. అలాగే ఆంధ్రాలో తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు అన్నపూర్ణగా ఎలా ఉంటాయో, కరీంనగర్ కూడా ఆ విధంగానే ఉంటుంది. అంతకు దీటుగా అక్కడ గ్రావిటీ, లిఫ్ట్ఇరిగేషన్ కూడా తక్కువగానే ఉంది. అక్కడ ఎస్ఆర్ఎస్పి, ఫ్లడ్ఫ్లో కెనాల్ కూడా ఉంది. అలాగే తాండూరుకు లిఫ్ట్ పెట్టినట్లయితే, ఎగువ ప్రాంతాలకు కూడా అద్భుతంగా నీరు వచ్చే అవకాశం ఉంది. ఆ విధంగా చేయడం వలన దాదాపు 95 శాతం మేర కరీంనగర్ జిల్లా పూర్తిగా అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంది.

**5.00 సా.** తక్కువ ఖర్చుతో తొందరగా పనులు పూర్తి చేసే ఆస్కారం ఉంది. ఆ దిశగా కరీంనగర్ జిల్లా ప్రాజెక్టులను చేపట్టి పూర్తి చేయవచ్చు. నిజామాబాదు జిల్లాకి సంబంధించి ఇంతకు ముందు కూడా చెప్పాను. అలీసాగర్, గుత్పా వంటి లిఫ్ట్‌లు ఈ మధ్యన వచ్చాయి. వాటిని ఎఫెక్టివ్‌గా వాడుకుంటాం . ప్రాణహిత–చేవెళ్ల నుంచి కొంత వాటా ఉంది. దాన్ని కూడా ఎఫెక్టివ్‌గా వాడుకుంటాం. సింగూరు – పిజెసి కూడా చేసుకుంటాం . కౌలాసనాల, వేంపల్లి, మత్తడి ప్రాజెక్టులను పూర్తి చేసుకుంటాం . ఎల్లారెడ్డి, కామారెడ్డిలో కొన్ని ప్రాంతాలకు ప్రత్యేకంగా నీరు ఇవ్వవలసిన అవసరం ఉంది. దానికి ఒక స్పెషల్ ప్లాన్ చేసుకుంటే జిల్లాకు సంపూర్ణంగా పాత వైభవం వస్తుంది. కొంత క్రిటికల్‌గా ఉన్నది మెదక్ జిల్లా . మిడ్ మానేరు నుంచి సిద్ధిపేట, దుబ్బాక, గజ్వేల్, నర్సాపూర్ విధంగా 50శాతం తూర్పు మెదక్ జిల్లాకి నీరు వచ్చే ఆస్కారం ఉంది. తూర్పు మెదక్ జిల్లాతోబాటు నల్గొండ జిల్లాలో ఉండే ఆలేరు, భువనగిరి లకు కూడా ఇక్కడ నుంచే నీరు పోయే అవకాశం ఉంది. కాంటూరు లెవెల్స్ కలుస్తున్నాయి. దాంతోబాటు వెస్ట్ మెదక్ జిల్లాకి నీరు రావాలంటే సింగూరు ఫ్రీ అయితే, మెదక్‌లో ఘన్‌పూర్ ఆయకట్టు ఇంప్రూవ్ అయితే పశ్చిమ మెదక్ కళకళలాడే పరిస్థితి వస్తుంది. ఈవిధంగా గోదావరిలో 900టియంసిలు కేటాయింపు ఉండడమే గాకుండా దండిగా గోదావరిలో నీరుంది కాబట్టి సర్‌ప్లస్ వాటర్ ఎంతైనా

వాడుకునే అవకాశం మనకి ఉంది, అది వేరే వాళ్లకు ఎవ్వరికీ అభ్యంతరం కాదు. కాబట్టి ఈ జిల్లాలు సస్యశ్యామలం అవుతాయి.

వరంగల్ జిల్లాకి సంబంధించి కంతనపల్లి, దేవాదుల ప్రాజెక్టులు పెట్టారు. మనం అనుకున్న ప్రకారం వరంగల్ జిల్లాలో రెండు అర్బన్ సెగ్మెంట్స్‌ఉన్నాయి, అవి వరంగల్ ఈస్ట్, వరంగల్ వెస్ట్ . పది రూరల్ నియోజకవర్గాలున్నాయి. వాటికి నీరు సంపూర్ణంగా రావాలంటే, టిఆర్‌యస్ ఇచ్చిన హామీల మేరకు పది లక్షల ఎకరాలకు నీరు రావాలంటే ఈ రెండు పెద్ద ప్రాజెక్టులు పూర్తి కావాలి. గోదావరి బేసిన్ లో 50 టియంసిల ప్రాజెక్టు ఒకటి, కృష్ణా బేసిన్‌లో ఒక ప్రాజెక్టు కట్టుకున్నట్లయితే వరంగల్ జిల్లా సుభిక్షం అవుతుంది. దేవాదుల క్రింద ఒక రిజర్వాయర్ నింపుకోవాలి. అలాగే కంతనపల్లి క్రింద ఒకటి నింపుకోవాలి. యస్ ఆర్‌యస్‌పి ఎక్సెస్ వాటర్ వస్తే, ప్రాణహిత–చేవెళ్ల ఎక్సెస్ వాటర్ మనకు వస్తే, ఎగ్జిస్టింగ్ కెనాల్ యల్‌యండి ఏదైతే ఉందో దానికి వాటర్ వస్తే, వరంగల్ టౌన్‌తో సహా సదరన్ పార్ట్స్ ఆఫ్ వరంగల్ స్టేషన్ ఘన్‌పూర్, జనగాం లకు నీరు తీసు కొని పోయే అవకాశం ఉంటుంది. గోదావరి నీటితో వరంగల్ జిల్లాను సస్యశ్యా మలం చేయవచ్చు. గోదావరి వరంగల్ జిల్లాను ఒడుసుకుంటూ పోతోంది కాబట్టి అది కష్టమైన పనేమీ కాదు. దాన్ని సంపూర్ణంగా చేసుకోవచ్చు. ఇలా ఉత్తర తెలంగాణాలో ఐదు జిల్లాలకు గోదావరి నుంచి తీసుకున్న తర్వాత ఇంకా గోదావ రిలో ఎక్సెస్ వాటర్ ఉంటుంది కాబట్టి ఒక రవ్వ హైదరాబాదుకి తాగునీటికి, నల్గొండ జిల్లాలోని సూర్యాపేట, కోదాడ వరకు తవ్విన కాలువలను ఉపయోగించుకునే స్ట్రాటజీలో గోదావరి జలాలను మనం వాడుకునే అవకాశం మనకి కొంత ఉంటుంది. ఖమ్మం జిల్లాలో 50 శాతం వరకు ఎఫెక్టివ్‌గా వాడుకునే అవకాశం మనకి ఉంటుంది.

కృష్ణా నదిలో మనకి నికర జలాల కేటాయింపు 300టియంసిలు. ఇది అష్యూర్డ్ వాటర్. మిగులు జలాలు77 టియంసిలు ఉంది. నెట్టెంపాడు, కల్వకుర్తి, నల్గొండ జిల్లాలోని యస్‌యల్‌బిసి లకు ఈ 77 టియంసిలు ఉంది. మిగతా వాటికి 300 టియంసిలు ఉంది. ఇక్కడ ఒక మాట చెప్పక తప్పదు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత మొట్టమొదటిసారి కౌన్సిల్ కొలువు తీరింది. I want to place it

on record. చరిత్రలో ఉండిపోయేది కాబట్టి చెబుతున్నాను, కౌన్సిల్ రికార్డులో ఉండాలని నేను కోరుకుంటున్నాను. రేపు ట్రిబ్యునల్ ముందు వాదించేటప్పుడు కూడా ఇది మనకి ఉపయోగపడుతుందని మనవి చేస్తున్నాను. చాలా దుఃఖం వస్తుంది, బాధ కలుగుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో చేరి తెలంగాణ జీవనం ఎంత విధ్వంసం అయిందో, ఎంత చిక్కి శిథిలమయిందో -ఈ ఉదంతాలను నెమరు వేసుకుంటే మనకి తెలుస్తుంది.

ఒర్జినల్‌గా మనం నిజాం స్టేటులో ఉన్నపుడు, ఆంధ్ర రాష్ట్రం తమిళనాడులో అంతర్భాగంగా ఉన్నపుడు ప్రపోజ్ చేయబడిన ప్రాజెక్టు నంది కొండ ప్రాజెక్టు. ప్రస్తుతం ఉన్న నాగార్జునసాగర్ ప్రాజెక్టుకి ఒర్జినల్‌గా ఆ పేరు కాదు, దాని పేరు నందికొండ ప్రాజెక్టు. నిజాం నవాబు గారు అప్పర్ మానేరు, కోయిల్‌సాగర్, నిజాంసాగర్ ప్రాజెక్టులను ఉప నదుల మీద కట్టారు. ఆ తర్వాత ఫ్రెంచ్ ఇంజినీర్లతో గోదావరి మీద ఇచ్ఛంపల్లి కి సంబంధించి సర్వే చేయించారు. అదే ఫ్రెంచి ఇంజినీర్లతో నందికొండ ప్రాజెక్టును కూడా సర్వే చేయించారు. రికార్డులున్నాయి, నేను స్టోరీ చెప్పడం కాదు. ఆర్కిలాజికల్ డిపార్టుమెంటులో మ్యాపులున్నాయి. అది చూస్తే మన కళ్లల్లో జలా జలా నీళ్లు రాలుతాయి. నాగా ర్జునసాగర్‌కి సంబంధించి ఒర్జినల్‌గా కన్సీవ్ చేసిన సైట్ ఇప్పుడున్నది కాదు. ఇప్పుడున్న నాగార్జునసాగర్ ప్రాజెక్టు సైట్ కాదు. ఇప్పుడున్న సైట్‌కి 19కిలో మీటర్ల ఎగువన ఏలేశ్వరం సైటు ఒర్జినల్ సైటు. ఒకవేళ ఏలేశ్వరం దగ్గర కనుక ప్రాజెక్టు వచ్చి వుంటే నల్గొండ జిల్లాకి పుష్కలంగా నీరు వచ్చేది. నల్గొండ జిల్లాకి ఫ్లోరైడ్ ఖర్మ వచ్చేది కాదు. మన గాచారం బాగాలేక ఆంధ్రప్రదేశ్‌లో నాశనం అయిపోయాం . ఆ నీటిని పూర్తి స్థాయిలో వాడుకునే అదృష్టం మనకి దక్కలేదు. ఒర్జినల్‌గా కన్సీవ్ చేసిన నందికొండ ప్రాజెక్టులో ఆనాడు మద్రాసు స్టేటులో అంతర్భాగంగా వున్న ఆంధ్రకి 60 టియంసి లు, మన తెలంగాణాకి 180 టియంసిలు కేటాయించారు. కానీ మన ఖర్మ, 1954లో ఎందుకు ఆనాడు పెద్దలు పొరపాటు చేశారో తెలియదు. I am sorry to say this. మొదట్లో మనకి 180 టియంసిలు, వాళ్లకి 6 0 టియంసిలు అన్నారు. తెలంగాణా భవన్‌లో దీనికి సంబంధించిన మొత్తం సమాచారం సేకరించి పెట్టాం.

పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ నాగార్జునసాగర్‌కి ఫౌండేషన్ వేయడానికి వచ్చినపుడు మన ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు గారు ఒక ప్రక్క , ఇంకొక ప్రక్కన బెజవాడ గోపాల్‌రెడ్డి గారు నిలబడి వున్నారు, ఆ ఫోటోలు కూడా ఉన్నాయి. ఆ పైలాన్ ప్రోగ్రాములో నీళ్లు పాల్గొన్నారు. ఆరోజు లెఫ్ట్ కెనాల్‌కి 132 టియంసిలు, రైట్ కెనాల్‌కి 132టియంసిలు కేటాయించారు. ఆ తద నంతరం కె.యల్.రావు అనే పుణ్యాత్ముడు మనకు ద్రోహం చేశాడు. ఆంధ్రా వాళ్లకి ఆయన మహనీయుడే, ఎందుకంటే ఆయన మన నోరు నొక్కాడు కాబట్టి. ఆయన ఈ 132 టియంసిలో మరొక 25 టియంసిలు గండి కొట్టాడు, జగ్గయ్య పేట, నందిగామ ప్రాంతాలకు నీరివ్వడానికి. కెనాల్ ఎలైన్‌మెంటు మార్చారు. వాస్తవానికి పాలేరు రిజర్వాయర్‌కి ఆ కెనాల్ రాదు. పాలేరు రిజర్వాయర్‌కి బ్రాంచ్ కెనాల్ వస్తుంది, అంతే. పాలేరు రిజర్వాయర్‌కి ఎగువన గార్ల వరకు ఆ కాలువ రావాలి. కానీ దాన్ని వంకర చేసి ఖమ్మం క్రింద నుంచి తీసుకుని పోయారు. ఖమ్మం జిల్లాకి చెందిన పొంగులేటి సుధాకర్ రెడ్డిగారికి ఆవిషయం తెలుసు. ఎవరు కుట్ర చేశారు, కుట్రదారులు ఎవరో వారికి తెలుసు. ఆ రకంగా ఇందులో కుట్ర జరిగింది. Today I want to place on record . 180 టియంసి ల నుంచి 132టియంసిలకి, తర్వాత మరో 25టియంసిలు తగ్గించారు As on today, according to records, 117 tmc లు మనకి రావాలి. But what we are realising.. పోట్ల నాగేశ్వరరావు గారికి తెలుసు, ఆ బాధ వర్ణనాతీతం . పశ్చిమ గోదావరి జిల్లాకి పోయే కాలువ అక్రమ కాలువ. వాస్తవానికి ఆ కాలువ ఖమ్మం వరకు రావాలి. నేను ఉద్యమంలో ఉన్నపుడు, రైతాంగం వచ్చి – సార్ మీరు మా ప్రాంతానికి ఒకసారి వస్తే బాగుపడతామని అడిగితే, నేను ఖమ్మం జిల్లా ఎల్చూరు మండలానికి పోయాను. అక్కడ ఉన్న పరిస్థితిని చూసి నేను లిటరల్‌గా ఏడ్చాను అధ్యక్షా! ఆ కెనాలు మీద నడిచి తిరిగి వస్తున్నపుడు తెలంగాణా రైతు వచ్చి నాచేతులు పట్టుకున్నాడు. మామిడి తోటలు, బత్తాయి తోటలు పెట్టుకుని ఏదో ఒక విధంగా బతుకుతున్నారు. మోటర్ల ద్వారా వారానికి ఒకసారి ఆ తోటలకు నీళ్లు వాడుకుంటుంటే మోటర్లను పట్టుకపోతున్నారని చెబుతూ దండం పెట్టి నా

చేతులు పట్టుకుని, సార్ మీరు ఆంధ్రోళ్లను బెదిరించండన్నాడు. తెలంగాణాలో పుట్టి, తెలంగాణ బిడ్డలైవుండి, తెలంగాణా నుంచి అక్రమంగా నీరు పోతుంటే, వారానికోసారి తడి మామిడి, బత్తాయి తోటలకు పెట్టుకుంటుంటే, బెగ్గర్స్‌లా పరిస్థితి ఉందంటే నిజంగా చెబుతున్నాను, నా కళ్లల్లో నీళ్లు గిర్రున తిరిగాయి. ఎప్పుడు తెలంగాణాకి ఈ పరిస్థితి నుంచి విముక్తి కలుగుతుందోనని బాధపడ్డాను.

అధ్యక్షా, నల్గొండ జిల్లాకి చెందిన ఎమ్మెల్సీ పూల రవీందర్ గారు ఇక్కడే ఉన్నారు. వాస్తవానికి నల్గొండ జిల్లాకి సంబంధించి మన బతుక్కి ఈనాటికి ఆయకట్టు 3.5లక్షల నుంచి 4లక్షల ఎకరాలు దాటదు. ప్రతిపక్ష నాయకులు జానారెడ్డి గారి నియోజకవర్గం కట్ట మొదటే ఉంటుంది. పేరు నాగార్జునసాగర్ నియోజకవర్గం కానీ ఆ నియోజకవర్గంలో టెయిలెండ్ భూములకు మాత్రం నీళ్లు రావు. ముత్యాల బ్రాంచ్ కెనాల్ ఉంది, 14 ఏళ్ల నుంచి చూస్తున్నాను, నీళ్లు మాత్రం పోవు. అంతా కలిపి చూస్తే, ఖమ్మం జిల్లాలోని లక్షలు ఎకరాలు, నల్గొండ జిల్లాలో లిబరల్‌గా ఆంధ్రా దొరలు ఇస్తే 3.5లక్షల నుంచి 4లక్షల ఎకరాలు అంటే మొత్తం ఐదు లక్షల ఎకరాల ఆయకట్టు . Really what we realise from Nagarjuna Sagar left canal is 55tmc only. నాగార్జున సాగర్ లెఫ్ట్ కెనాల్‌కి సంబంధించి 180 టియంసి ల నుంచి 55 టియంసిలకి వస్తే, ఎక్కడికి పోయాయి ఆనీళ్లన్నీ . కాకి ఎత్తుకపోయిందా, కొంగ ఎత్తుకపోయిందా, ఎవరు తీసుకెళ్లారు? మా నీళ్లు మాకు కావాలి. ఆ చరిత్ర తవ్వాలి. ఆరోజు సోనియాగాంధీ గారిని కలిసి రిక్వెస్ట్ చేశాను, ఆమె చొరవ తీసుకుని ప్రధాన మంత్రి గారికి ఫోను చేసి మాట్లాడితే, బ్రజేష్ ట్రిబ్యునల్‌ను పొడిగించారు. ఆ తీర్పు ఫైనల్ కాలేదు. ఈలోపు మన అదృష్టం కొద్దీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. రాజ్యాంగపరమైన ప్రక్రియ అంతా పూర్తయి దేశంలో 29వ రాష్ట్రంగా ఏర్పడ్డాం .

Now, we will implede in the Krishna tribunal as Telanga State. Southern Statesలో మనం కూడా ఒక స్టేట్ అయ్యాం కాబట్టి మనం ఇంప్లీడ్ కావలసిందే ట్రిబ్యునల్‌లో. అందరమూ కలిసి ఒక స్ట్రేటజీ ఎవాల్వ్ చేయవలసిందే. అడ్వకేట్ జనరల్‌పెట్టి పోరాటం చేయవలసిందే. జరిగిన అన్యాయం తీవ్రంగా ఉంది కాబట్టి, I know the intensity of the problem కాబట్టి, భారతదేశంలో ఒక కొత్త చరిత్ర

సృష్టించే విధంగా అవసరమైతే ఆ ట్రిబ్యునల్ ముందుకి ముఖ్యమంత్రి హోదాలో నేనే పోయి వాదిస్తానని మనవి చేస్తున్నాను. హక్కులు మాత్రం వదులుకోవడానికి సిద్ధంగా లేమని మనవి చేస్తున్నాను. జరిగిన అన్యాయాన్ని సవరించడానికి ఇంత కంటె మార్గం మరొకటి లేదు. ఆ పద్ధతిలో జరగాలి. అది నాగార్జునసాగర్ కథ.

ఇక యస్‌యల్‌బిసి విషయానికి వస్తే – అది 35 ఏళ్ల కథ. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ అయిపోతుంది, వెలుగోడు అయిపోతుంది, వెలిగొండ అయి పోతుంది, సొరంగాలు అయిపోతాయి, వందల కిలోమీటర్ల కాలువలు తవ్వుతారు కానీ 35 ఏళ్ల నుంచి ఉన్న యస్‌యల్‌బిసి మాత్రం ఎక్కడ వేసిన గొంగలి అక్కడే ఉంది. శ్రీశైలం టన్నెల్ పని పూర్తి కాదు. పోతిరెడ్డిపాడు, వెలుగోడు మొదలైన వాటికి రాని సాంకేతిక సమస్య ఒక్క శ్రీశైలం ప్రాజెక్టుకే వస్తోందా? కానీ ఇప్పుడు తెలంగాణా రాష్ట్రం ఏర్పడింది. ఎట్టిపరిస్థితుల్లో నల్గొండ జిల్లా బాధ తీరడానికి, 12 నియోజకవర్గాలలో 12 లక్షల ఎకరాలలో నీళ్లు కళ్ల చూడడానికి టాప్ ప్రయారిటీ ఇచ్చి ఖచ్చితంగా అందరమూ కాన్‌సంట్రేట్ చేసి, తప్పకుండా జిల్లాకి టాప్ ప్రయారిటీ ఇచ్చి సత్వరమే ఒకటిన్నర, రెండు సంవత్సరాలలో యస్‌యల్ బిసి పూర్తి చేయాలి. టన్నెల్‌కి వాళ్లు ఏవిధంగానైతే 30రోజుల ఫ్లడ్ నీళ్లు తీసుకుంటున్నారో మనం కూడా అలాగే ఫ్లడ్‌లో తీసుకోవాలి, బాజాప్తా చట్ట ప్రకారం తీసుకోవాలి. అదే విధంగా మూసీ ప్రాజెక్టును పెంచుకోవాలి. తుంగతుర్తి, సూర్యాపేట నియోజకవర్గాలకు మూసీ ప్రాజెక్టు నీళ్లు పోతాయా అనే విషయాన్ని సాంకేతిక నిపుణులను అడగాలి. అన్ని బాధ్యతలు తీసుకుని చేయాలి.

పాలమూరు జిల్లాలో ప్రాజెక్టులు ఎలా ఉన్నాయో మీకు తెలుసు. ఆర్‌డియస్ ప్రాజెక్టు బచావత్ ట్రిబ్యునల్ దయతలచి ఇచ్చిన ప్రాజెక్టు. దాన్ని బాంబులు పెట్టి గేట్లు పగలగొట్టి ఏవిధంగా నాశనం చేశారో మీకు తెలుసు . జూరాల నిన్న మొన్నటి వరకు కుంటి నడక నడిచింది. మా ఉద్యమం పుణ్యామా అని జూరాల ప్రాజెక్టుకి టిడిపి, కాంగ్రెస్ ప్రభుత్వాలు కొంత డబ్బు ఖర్చు పెడితే ఇప్పుడిప్పుడే ఈ మధ్యే ఆయకట్టు లక్ష ఎకరాలకు టచ్ అవుతోంది. ఆర్‌డియస్ నాశనం అయిపోయింది. దాని ఆయకట్టు పునరుద్ధరణ కావాలి. ఆ ప్రాజెక్టుకి

సంబంధించిన 15.9టియంసిల నీళ్లు మనకు రావాలి. తెలంగాణా అనగానే లిఫ్ట్ అంటారు, మీకు నీళ్లు ఎక్కడ వస్తాయని అంటారు. లిఫ్ట్ కాదు, బ్రహ్మాండంగా అవకాశాలున్నాయి. జూరాల నుంచి పాకాల వరకుండే కెనాలు 400 కిలోమీటర్ల లెంగ్త్ నిట్టనిలువున మహబూబ్‌నగర్‌ను ।లుస్తూ, నల్గొండ జిల్లా సౌత్ నుంచి ఈస్ట్ వరకు చీలుస్తూ , వరంగల్ జిల్లాను సౌత్ నుంచి ఈస్ట్ వరకు చీలుస్తూ, 400కిలోమీటర్లు ఒక లిఫ్ట్ లేకుండా, ఒకమోటరు లేకుండా, ఒక యూనిట్ విద్యుత్ అవసరం లేకుండా గ్రావిటీ ద్వారా ప్రవాహంగా నీళ్లు పోతాయి. అద్భుతమైన ప్రాజెక్టు ఇది. దీన్ని టేకప్ చేయమంటే ఆంధ్రా పాలకులకు చేతులు రాలేదు. కానీ ఆరు నూరైనా ఎట్టి పరిస్థితుల్లో దాన్ని వందశాతం సాధ్యం చేస్తాం. జూరాల క్రింద గుర్రంగడ్డ అనే ఊరు ఉంటుంది. అక్కడ కృష్ణా నది రెండుగా ।లుతుంది. మధ్యలో 1500ఎకరాల జాగా ఉంటే దాన్ని ఒక గ్రామంగా చేసుకుని , దానికి గుర్రంగడ్డ అనే పేరు పెట్టుకున్నారు. అక్కడ ఒక కట్ట, ఇక్కడొక కట్ట వేసుకుంటే కృష్ణా రివర్‌కి డైవర్షన్ ఆనకట్టగా ఉంటుంది. సబ్‌మెర్జెన్స్ రాదు. అక్కడి నుంచి నీరు కాలువల ద్వారా మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాలకు సాగునీరు, మంచినీరు ఇస్తూ, చెరువులు నింపుతూ బ్రహ్మాండంగా ముందుకు సాగుతుంది. ఆ కాలువ త్రవ్వి తీరుతాం, దాన్ని రియాలిటీ చేసుకుంటాం . దీనికి మనమందరమూ కలిసి పూనుకోవలసిన అవసరం ఉంది.

అధ్యక్షా, దానికి మించిన ప్రాజెక్టు పాలమూరు ఎత్తిపోతల పథకం. పాలమూరు జిల్లాకు ఒక అద్భుతమైన వరప్రదాయిని . ఒక పాలమూరు జిల్లాకే కాదు, నాలుగు జిల్లాలకు అద్భుతంగా పని చేసే ప్రాజెక్టు పాలమూరు ఎత్తిపోతల పథకం . ఇంతకు ముందు మిత్రులు యం.యస్. ప్రభాకర్ రావుగారు మాట్లాడుతూ – హైదరాబాదులో మూడు, నాలుగు రోజులకు ఒకసారి తాగు నీరు వస్తోందని చెప్పారు. వాస్తవం, అంతటా కాకపోయినా కొన్ని ప్రాంతాలలో సమస్య ఉంది. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీలు గా పని చేస్తున్న వాళ్లు పోతుంటే వారిని ప్రజలు నిలదీస్తారు. అందువల్ల వారు ఇక్కడ సభలో చెబుతున్నారు. అది వాస్తవం .

హైదరాబాదుకి నీళ్లిచ్చే విషయానికి సంబంధించి ఇన్ని రోజులు మనల్ని గందరగోళానికి గురి చేశారు. Hyderabad city is very much in Krishna basin. Hyderabad deserves a share in Krishna river. గోదావరి నుంచి నీళ్ల తెచ్చే అవసరం లేదు. అయితే మన సిటీ మన అవసరాలు కాబట్టి అక్కడి నుంచి కూడా నీళ్ల తెచ్చుకుంటాం. కానీ వాటాల ప్రకారం, లెక్కల ప్రకారం Hyderabad has a share in Krishna river. హైదరాబాదు, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాలు ఖచ్చితంగా కృష్ణా బేసిన్‌లో ఉంటాయి. రంగారెడ్డి జిల్లా మధ్యలో వచ్చింది. Hyderabad district as a whole కృష్ణా బేసిన్‌లో ఉంటుంది. ఇక్కడొక మాట మనవి చేయాలి. ఒకప్పుడు రంగారెడ్డి జిల్లా ప్రాంతాన్ని కూడా కలిపి హైదరాబాదు డిస్ట్రిక్ట్‌ను ఏర్పాటు చేశారు, పెద్దలు డి.శ్రీనివాస్ గారికి ఆ విషయం తెలుసు.

యన్.టి.రామారావు గారు ముఖ్యమంత్రి అయిన సందర్భంలో చెన్నై సిటీకి, అప్పట్లో మద్రాసు అనే వారు, మంచినీళ్ల కావాలని అడిగితే ఇచ్చారు. అది మన కృష్ణా బేసిన్‌లో లేదు, మన రాష్ట్రానికి సంబంధించిన పట్టణం కాదు. అయినా మానవతా దృక్పథంతో రాష్ట్రాలు వేరైనా, దేశమంతా ఒక్కటే కాబట్టి ఒక సాంప్రదాయం ఉండాలని మహారాష్ట్ర- 5టియంసిలు, కర్ణాటక-5టియంసిలు, ఆంధ్ర ప్రదేశ్-5టియంసిల నీటిని మద్రాసుకి ఇచ్చారు. కాలువ తవ్వారు, నీళ్ల సుభిక్షంగా పోతున్నాయి, పెద్దలందరికీ ఆ విషయం తెలుసు . ఆరోజు యాక్ట్‌లో ఉంది. మద్రాసుకి ఇచ్చిన ఐదు టియంసిల వాటాలో మన తెలంగాణ షేర్ కూడా ఉంది. 1.3టియంసిలు కట్ చేశారు, ఎక్కడో చూపించారు. నా సిటీ కాదని నేను మద్రాసుకి నీళ్లిచ్చినపుడు, కృష్ణా బేసిన్‌లో ఉన్న నా సిటీ సంగతేమిటి? నా సిటీ యొక్క పారిశ్రామిక అవసరాలు ఏమిటి? నా సిటీ యొక్క తాగునీటి అవసరాలు ఏమిటి? International and National Water Laws ప్రకారం, అంతర్జాతీయ, జాతీయ జల విధానాల ప్రకారంగా drinking water takes top priority over every thing. More over, historical city like Hyderabad deserves top priority. కాబట్టి రేపు మేము బ్రజేష్ ట్రిబ్యునల్ ముందు పెడతాం, 30, 40ఏళ్ల ప్రణాళికకు సరిపడేలా నా హైదరాబాదు సిటీకి 50టియంసిలా,

60 టియంసిలా, లేక 70 టియంసిలా ముందు ఆ నీటి కేటాయింపును అక్కడ పెట్టిన తర్వాతే కృష్ణానది జల పంపిణీ చేయాలని మేము పట్టుపడతాం . మద్రాసుకి ఎలా ఇచ్చారో అదే విధంగా హైదరాబాదుకి కూడా నీళ్లను కేటాయించు కుంటాం . కేటాయించుకున్న తర్వాత సింగూరుని ఫిల్ చేసుకుంటాం. అది లాంగ్ రన్ స్ట్రేటజీలో మనకి ఉంటుంది. ఆ ప్రకారం స్ట్రేటజీ ఏర్పాటు చేసుకుంటాం.

అధ్యక్షా, హైదరాబాదుకి నీళ్లు కావాలి. ఎన్ని కథలు చెప్పారు అధ్యక్షా! ఎన్ని వినాలి మనం ! పుట్టంగడి, అక్కంపల్లి రిజర్వాయర్, సుంకిశాల అంటారు, శ్రీశైలం నుంచి తేవాలని అంటారు, నాగార్జునసాగర్ నుంచి తేవాలని ఇంకొకరు అంటారు. పుణ్యాత్ములు కొందరు ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి తేవాలని అంటున్నారు. ఎక్కడ ఎల్లంపల్లి, ఎక్కడ హైదరాబాదు? 200 కిలోమీటర్ల పంపింగ్‌కి ఎన్ని వేల మెగా వాట్ల విద్యుత్ కావాలి? సిటీ ప్రజలకి తాగునీరు ఇవ్వడానికి మెట్రో వాటర్ వర్క్స్/ జలమండలి ఎన్ని వేల కోట్ల కరెంటు బిల్లు కట్టాలి? ఇది ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన మాయ ! నేను చెబితే నమ్మబుద్ధి కాదు. వింతగా అనిపిస్తుంది, కానీ అది సత్యం. పాలమూరు ఎత్తిపోతల పథకంలో 400కిలోమీటర్ల గ్రావిటీ కెనాలు ద్వారా నీళ్లు ఇవ్వబోతున్నాం. జూరాల టు కొందుర్గు వరకు జస్ట్ 51టు 52 కిలోమీటర్లు లిఫ్ట్ చేస్తారు, నాలుగు జిల్లాలకు ఇది వరప్రదాయిని. మహబూబ్‌న గర్ జిల్లా, షాద్‌నగర్ నియోజకవర్గంలో కొందుర్గు అనే మండలం ఉంది. ఆ మండలంలో లక్ష్మీదేవిపల్లి అనే గ్రామం ఉంది. అది 670మీటర్ల కాంటూరులో ఉంది. అది మొత్తం మహబ్బూబ్‌నగర్ జిల్లాలో highest contour and highest contour in Telangana also. అక్కడ ఒక ప్రాజెక్టు కట్టి 52కిలోమీటర్లు లిఫ్ట్ చేస్తే, అది కూడా వన్ గోల్ లిఫ్ట్ కాదు . తక్కువ మెగావాట్ల కరెంటుతో, కాస్ట్ ఎఫెక్టివ్‌గా ఉండేలా నీళ్లు తెచ్చుకోవచ్చు.

**5.20 సా.** తక్కువ విద్యుత్‌తో, తక్కువ కాస్ట్‌తో జూరాల ప్రాజెక్ట్ నుండి ఇప్పుడు నేను చెప్పిన గుర్రం గడ్డ కృష్ణా ఆనకట్ట నుండి లిఫ్టు పెట్టుకున్నట్లైతే, పాలమూరు ఎత్తిపోతల పథకం కొందుర్గు మండలం, లక్ష్మీదేవ పల్లిలో వంద టిఎంసీల నీటి ప్రాజెక్టును నిర్మించుకుంటే మొత్తం మహబూబ్ నగర్ జిల్లాకు

నెత్తిమీద కుండ పెట్టుకున్నట్టు ఉంటుంది. అలాగే భీమా ఎత్తిపోతల పథకం, కల్వకుర్తి. నెట్టెంపాడుకు మినహాయింపు నిచ్చారు. నెట్టెంపాడు కల్వకుర్తికి అవతల ఉంటుంది. కాని కల్వకుర్తి, భీమాను దీనిలోకే ఇంటిగ్రేడ్ చేసుకుంటే, భీమాకున్న 20 టిఎంసీల అలొకేషన్ కూడా దీనిలోకే పెట్టుకున్నట్లైతే, అద్భుతమైన సిస్టమ్‌ని ఇంటిగ్రేడ్ చేసుకున్నట్లైతే, ఈ పాలమూరు ఎత్తిపోతల పథకం నాలుగు జిల్లాలకు వరప్రదాయిని అవుతుంది. మొత్తం మహబూబ్ నగర్ జిల్లాలోని 14 నియోజక వర్గాలకు నీరందించవచ్చు. నియోజకవర్గానికి లక్ష ఎకరాలకు నీరందించడమే కాకుండా నల్గొండ జిల్లాలోని దక్షిణ ప్రాంతమైన దేవరకొండ, మునుగోడు ప్రాంతాలకు కాలువల ద్వారా నీరు అందించవచ్చు. అదేవిధంగా, పశ్చిమ రంగారెడ్డి జిల్లాలోని తాండూరు, వికరాబాద్, పరిగి, చేవెళ్ల నియోజక వర్గాలకు గ్రావిటీ నీరు వస్తుంది. వీటన్నింటిని మించి హైదరాబాద్‌కు కొందూరు నుండి కాలువల ద్వారా లిఫ్టు అవసరం లేకుండా మంచినీరు మొత్తం లభిస్తుంది. చాలా తక్కువ ఖర్చుతో 365 రోజులు రెండు సార్లు నీరందించవచ్చు.

హిమాయత్ సాగర్ మరియు ఉస్మాన్ సాగర్‌లు రెండు కూడా పూర్తి నీటి మట్టంతో ఎప్పుడూ కళ, కళ లాడుతూ నిండి ఉంటాయి. అవసరమైతే మధ్యలో ఇంకొక రిజర్వాయరు మనం కట్టుకున్నా ఇబ్బంది లేకుండా ఉంటుంది. ఆ విధంగా హైదరాబాద్‌కు నీరు అద్భుతంగా పుష్కలంగా అందించవచ్చు. "అన్నీ ఉన్నా, అల్లుని నోట్లో శని అన్నట్లు" ఇదివరకు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నాం కాబట్టే, అక్కడ ఉన్నది ఒకటి, చూపించింది ఇంకొకటి, మార్గం పట్టించింది ఇంకొకటి. కాబట్టి ఇప్పుడు తెలంగాణ రాష్ట్రం, మన నిపుణులైన ఇంజనీర్లను కూడా పిలిపిస్తాను. మొత్తం అన్ని పార్టీల నాయకులం కూర్చుందాం, అన్ని జిల్లాల నాయకులం కూర్చుందాం చర్చించుకుందాం. సమిష్టిగా నిర్ణయం తీసకుందాం. మాకేం గర్వం లేదు, మేమేమి గర్వపడతలేము. ఎందుకంటే, తల్లితండ్రులు నా జీవితానికి ఈగడ్డమీద జన్మను ఇచ్చిన దానికి "తెలంగాణ ఉద్యమానికి ఛాంపియన్ చేసిన గౌరవమే" నాకు పెద్ద గౌరవం. రాష్ట్రం వచ్చింది. నాకు ఒక లక్ష జన్మలకు సంతృప్తినిచ్చే పేరు వచ్చింది. నాకు దానికి మించిన పేరు ఏమి అక్కరలేదు.

కొన్ని కారణాల వల్ల రాజకీయాల్లో నేను ఉండాల్సి వచ్చింది. పోటీ చేయడం జరిగింది. రాష్ట్రతొలి ముఖ్యమంత్రిగా పని చేసే అవకాశం వచ్చింది. దీని తరవాత ఇంకేదో పొముకుందామని నాకు లేదు. ఒకవేళ ఉందంటే, అది ఒకటే ఉంది. మనం పోరాటాలు చేశాం, మనం జైలుకు పెళ్లాం. మనలాగా మన బిడ్డలు పోరాటాలు చేస్తూ జైలుకు పెళ్లకుండా తెలంగాణ బిడ్డలు భవిష్యత్తులో బంగారు బ్రతుకు బ్రతకాలని నా కోరిక. అందుకే రాజకీయ అవినీతిని బొంద పెడతానని నేను ప్రతిజ్ఞ తీసుకున్నాను. వంద శాతం ట్రాన్స్‌పరెంట్‌గా జీరో శాతం పొలిటికల్ కర్షన్‌తోని, చిత్తశుద్ధితోని ఈ ప్రణాళికలు అమలు చేసే బాధ్యత నేనే తీసుకున్నాను. దానికే పెద్దలందరి సహకారం నేను కోరుతున్నాను. ప్రజలందరి సహకారంతో, అన్ని పార్టీల సహకారంతో ప్రాజెక్టులు నిర్మించుకొని ముందుకు పోదామని మనవి చేస్తున్నాను.

చిన్న నీటిపారుదల అంశాన్ని తీసుకుంటే, మనది కాకతీయ రెడ్డి రాజుల గొప్ప రాజ వంశం. 11వ శతాబ్దంలోనే అద్భుతంగా ప్రపంచానికి వాటర్ షెడ్ అంటే ఏమిటో ప్రాక్టికల్‌గా ఆచరించి రుజువు చేసి చూపించిన రాజ వంశం మన కాకతీయ రెడ్డి రాజుల వంశం. నీరు పారుడంటే ఏమిటో గొలుసుకట్టు చెరువుల ద్వారా నిరూపించారు. లక్షా పైచిలుకు గొలుసుకట్టు చెరువులు పోయి, ఇప్పుడు చాలా తక్కువగా ఉన్నాయి. ఉన్న వాటికి కూడా ఏ చెరువుకట్ట మీద, కుంటమీద చూసినా కాకతీయుల శిలాశాసనం ఉంటుంది. మైనర్ ఇరిగేషన్ చెరువులను చాలా బ్రహ్మాండంగా చేయవచ్చని నిన్న గౌరవ సభ్యులు డా.కె. నాగేశ్వర్ గారు మాట్లాడింది కూడా నేను టీవీలో చూడడం జరిగింది. ఈ మైనర్ ఇరిగేషన్ చాలా ప్రాధాన్యత కలిగి ఉంది. దీనిగురించి ఒక మాట నేను చెప్పాలి. 1974లో జస్టిస్ బచావత్ ట్రైబ్యునల్ తీర్పు ఇచ్చింది. ఆ తీర్పు సందర్భంలో తెలంగాణలో గోదావరి బేసిన్ క్రింద 112 టిఎంసీల నీటిని కేటాయించారు. కృష్ణా నది బేసిన్ క్రింద 93 టిఎంసీల నీటిని మైనర్ ఇరిగేషన్ క్రింద కేటాయించడం జరిగింది. అంటే మొత్తం 200 టిఎంసీల పైచిలుకు కేటాయించారు.

అప్పటికే తెలంగాణలో కాకతీయుల రెడ్డి రాజులు, కులీ కుతుబ్‌షా నవాబులు, ఆజాంజాహి నిజాం నవాబులు కొనసాగించిన పరంపర, కొల్లాపూర్ రాజులు,

వనపర్తి రాజాలు, సరళాసాగర్, సప్త సముద్రాలు మన గద్వాల రాజాలు కూడా చెరువులు నిర్మాణం చేసేటువంటి సంస్కృతిని కొనసాగించారు. సప్త సముద్రాల్లో ఒకటి సరళా సాగర్. సరళాదేవి అని రాజా గారి భార్య పేరు ఉంటే, ఆమె పేరు మీద కట్టినదే సరళాసాగర్. ఆరోజుల్లో సైఫన్ సిస్టమ్‌తో కట్టినటువంటి చెరువు అది. దీనివల్ల తెలంగాణలో మైనర్ ఇరిగేషన్ అద్భుతంగా ఉంటుంది. ఇలా 200టిఎంసీల నీటి నిలువ సామర్థ్యం కలిగినటువంటి చెరువులు, కుంటలు అప్పటికే మనకు ఉన్నవి కాబట్టి, ఇది తెలంగాణ హక్కు, Telangana possesses this అని బచావత్ గారు 200 టిఎంసీలను మనకు కేటాయించారు. కేటాయిస్తే, ఈరోజు ఏమైంది, మొత్తం నాశనమైంది. ఇంకొక మాట చెప్పాలంటే ఆంధ్రప్రదేశ్‌లో మనం కలిసేనాటికి మేజర్, మీడియం ఇరిగేషన్ మనకు 5 లక్షల ఎకరాలే. 15 లక్షల ఎకరాలు ఈ చెరువులు, కుంటల క్రిందనే ఉంది. Minor irrigation, Major irrigation during the course of the Budget. నిజాంసాగర్ మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్ట్. కాకతీయ రెడ్డి రాజులు కట్టినటువంటి పాకాల, రామప్ప, గనపురం, లక్నవరం చెరువులు, శనిగరం చెరువు, నిజాం కట్టినటువంటి అప్పర్ మానేరు, మహబూబ్‌నగర్‌లో కోయిల్‌సాగర్, ఆదిలాబాద్‌లో సదర్‌మాటు. వాటిద్వారా వచ్చేది 5లక్షలు, చెరువులు, కుంటల ద్వారా వచ్చేది 15లక్షలు. కావాలని కుట్రతోని దానికి మైనర్ ఇరిగేషన్ అని పేరు పెట్టి ఈరోజు దానిని సర్వనాశనం చేశారు. ఒక్కొక్కసారి జీరో బడ్జెట్ ఉండేది. అప్పుడు నేను ఎమ్మెల్యేగా ఉండే వాడిని. ఆ సమయంలో సంవత్సరానికి ఒక్క రూపాయి రాని సందర్భం కూడా ఉండేది. కావాలని బడ్జెట్‌లో పెట్టలేదు. ఈరోజు ఆ నీళ్లన్ని ఎక్కడికి పోతున్నాయి. ఈరోజు నేను మనవి చేసినట్లుగా.. కృష్ణా, గోదావరి నుండి మొత్తం నీరు క్రిందకే పోతుంది. Then, I have a right to take all the water which I have lost in these irrigation schemes. కాబట్టి, ఈరోజు ట్రైబ్యునల్ ముందు ఎఫెక్టివ్‌గా వాదించాలి. ఆ నీటి వాటా కూడా మనం తెచ్చుకోవాలి. తెచ్చుకొని తెలంగాణలో ఉండే చెరువులు, కుంటలన్నింటినీ rejuvenate చేయాలి. గ్రామాలలో పెద్ద ప్రాజెక్టులకు అక్విజిషన్ కష్టం గాని, ఉన్న చెరువులను కొద్దిగా పెద్దగా చేసుకుందామంటే చాలా సులభంగా చేసుకోవచ్చు. నా దగ్గర చాలా కాంక్రీట్ ప్రణాళికలు ఉన్నాయి. అఖిలపక్ష

సమావేశంలో తమరందరి ముందు కూడా పెడతాను. తెలంగాణాలో గ్రావిటీ, లిఫ్టు కమ్ గ్రావిటీ, మైనర్ ఇరిగేషన్ ఈ మూడు ప్రణాళికలతో మనం ముందుకు వెళ్లాలి. ఇంకా నాయకులు, యువకులు ఎవరి దగ్గరైనా ప్రణాళికలుంటే చెప్పచ్చు. అలా అందరి ఆలోచనలు కలబోసుకొని మనం ముందుకు వెళ దాం.

**పవర్ :**

పవర్ విషయంలో తెలంగాణ రాష్ట్రం చాలా కొరతలో ఉంది. ఒరిజినల్‌గా తెలంగాణాలో 2280 MW థర్మల్ పవర్ ఉంది. సుమారుగా 2,200 హైడల్ విద్యుత్ ఉంది. హైడల్ నమ్మదగింది కాదు. వర్షాలు కురిస్తే ఉంటుంది, లేకపోతే ఉండదు. సంవత్సరానికి యావరేజ్‌గా చూసుకుంటే దానినుండి 20 నుండి 30 శాతం కూడా మనకు విద్యుత్తు లభించదు. కాని సభ్యులకు వివరాలు చెప్పాల్సిన బాధ్యత నాపై ఉంది. కాబట్టి, గతించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో Installed Capacity of Andhra Pradesh, Hydel, Central Sector, Private PP and Thermal is equal to 16,700 MW. అప్పుడు శ్రీమతి సోనియాగాంధీ గారికి చెప్పడం జరిగింది. అమ్మా మేము విద్యుత్తు కొరతలో ఉన్నాం. మీరేదో పాత పద్ధతి అంటే కుదరదు. గత ఐదు సంవత్సరాల వినియోగం చూసి విద్యుత్తును కేటాయించాలి. ఈలోపు మా బాధలు మేం పడతాం. కాబట్టి మాకు విద్యుత్తును తక్కువ చేయద్దని చెబితే వారు ప్రధానమంత్రి గారికి తెలపడంతో, దానిని సవరించి పెట్టడం జరిగింది. అందులో వేరేగా ఉంటే దానిని తరవాత డ్రాఫ్టు చేశారు. డ్రాఫ్టు చేసి తెలంగాణాకు 53.89 శాతం ఇవ్వడం జరిగింది. మిగిలింది ఆంధ్రాకు కేటాయించారు. దాని ప్రకారం తెలంగాణాకు వచ్చే విద్యుచ్ఛక్తి హైడల్, థర్మల్ సెంట్రల్ సెక్టార్ అన్నీ కలిపి 8899 MW. కాని దీనిలో మోసం ఉంది. కొంతమంది మహనీయులు, నేను పార్టీల పేరు చెప్పను, నేను విమర్శలకు పోయేందుకు నాకు టైం కూడా లేదు. ప్రపంచంలోనే ఎక్కడలేని విధంగా చేసుకున్న PPA(Power Purchase Agreement)ల వల్ల మోసం ఉంది. మోసం ఏమిటంటే.. కంబైన్డ్‌గా ఉన్నటువంటి ఆంధ్రప్రదేశ్‌లో ప్రైవేట్ విద్యుత్ ప్లాంట్ల వద్ద చేసుకున్న అగ్రిమెంట్ 4000 మెగా వాట్లుకి. కాని as it is గా ఈరోజు వారు సప్లై చేస్తున్నది 1800మెగా వాట్లు మాత్రమే. 2200 మెగావాట్లు లేదు. కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ఇవ్వడం లేదనే నెపం క్రింద ఇవ్వడం

లేదు. కాని అగ్రిమెంట్ చేసుకున్నవారు ఎంత గొప్పవారంటే, విద్యుత్ ఇవ్వకున్నా వారికి మనం డబ్బులు చెల్లించాలి. వచ్చేది 1800మెగావాట్లు, అది 1800మెగావాట్లు కూడా రాదు. యావరేజ్‌గా చూసుకుంటే 1600మెగావాట్లే వస్తుంది. కానీ, what we are paying today is for 4000 MW. ఇంతకన్నా ఘోరం ఉంటుందా? అధ్యక్షా. ప్రజాధనం ఇంత అన్యాయంగా, ఇంత దుర్మార్గంగా దుర్వినియోగం అవుతుంటే ఎలా? అది మన ఖర్మ? ఆ పాపం మన నెత్తిమీద పడ్డది. 53.89మెగా వాట్ల పాపంలో మనకు కొంత వచ్చి పడుతోంది. అది Power Purchase Agreement shall be an Act లో ఉంది. అది కేంద్ర ప్రభుత్వ పార్లమెంట్ యాక్టు కాబట్టి మనం ఇప్పుడు చేసేది ఏమీలేదు. మౌనంగా ఆ PPA expire అయ్యేదాకా మనం అనుభవించాల్సిందే. దీనిలో మోసం జరిగిన తరువాత లెక్కలు తీస్తే, చివరగా మనకు వచ్చేది తగ్గుతోంది. 16,700 మెగావాట్లలో 4000మెగావాట్లు ఉంది కాబట్టి, మనకు వచ్చేది కేవలం 7706మెగావాట్లు మాత్రమే. దీనివల్ల విద్యుత్తు కొరత చాలా భయంకరంగా ఉంటుంది. గౌరవ సభ్యులందరూ కూడా విద్యుత్ కొరత గురించి చెప్పి ఉండవచ్చు. ప్రజల బాధలు వర్ణణాతీతంగా ఉన్నాయి. మేము చేయగలిగింది కూడా ఏమీ లేదు. మార్గాలు కూడా మనకు ఏమీ లేవు. యథాతథంగా మనకున్న పరిస్థితి ఇది. దీనిని మనం ఏమి చేయాలి? దీని తరువాత ఒక చిన్న పాయింట్ ఉంది. దానిని సభ దృష్టికి తీసుకురావడం నా బాధ్యత. కొన్ని అప్‌కమింగ్ ప్రాజెక్ట్స్ ఉన్నాయి. Rayalaseema Thermal Power Project, Muddanuru 600మెగా వాట్ల వరకు ఉంటుంది. అది వచ్చే సంవత్సరానికి వస్తుంది. Jurala Hydro Electrical Project అది 240మెగా వాట్లు ఉంటుంది. అది 2015కి వస్తుందని అంటున్నారు.

Singareni నుంచి 1200మెగా వాట్ల వరకు వచ్చే సంవత్సరానికి వస్తుంది. పులిచింతల నుండి అలాగే, Bhoopalapalli నుండి కూడా 600మెగా వాట్లు రాబోతుంది. వెరసి 2700 మెగావాట్లు కొత్తగా ఒక సంవత్సరం, రెండు సంవత్సరాల లోపల విద్యుత్తు అదనంగా మనకు లభిస్తుంది. ఎందుకంటే ఇవి ongoing projects కాబట్టి దీనిలో కూడా మనకు 53.89 శాతం వాటా మాత్రమే

వస్తుంది. అగ్రిమెంట్ కాలం పూర్తయిన తరవాత మొత్తం మనవి మనకే వస్తాయి. కాబట్టి మనంగా మనం ముందుకు పోవాల్సి వస్తది. నేను ఎలక్షన్స్ సమావేశాల్లో కూడా క్లియర్‌గా ఒక సంవత్సరం వరకు ఏమీ చేయలేనని చెప్పాను. ఒక సంవత్సరం తరవాత కొంచెం మెరుగవుతుంది. మూడు సంవత్సరాల తరువాత మాత్రం 24గంటలు విద్యుత్తు సరఫరా ఉంటుంది. ఈ విషయం ప్రజలకు కూడా చెప్పాను. నేను దానికి నిలబడి ఉంటాను. కేంద్రంతోని వాదించి బిల్లు తయారయ్యే సందర్భంలో ఈ విద్యుత్ విషయాలను వివరిస్తే వారు దయతలచి ఆరోజు మ్యాన్‌డేటరీ చేశారు. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వంలో వేరే ప్రభుత్వం వచ్చినా అది చేపట్టాల్సిందే. ఎందుకంటే అది మ్యాన్‌డేటరీ. 4000 మెగావాట్లు కలిగిన ఎన్‌టిపిసి పవర్ ప్రాజెక్టును తెలంగాణలో ఏర్పాటు చేయాలని చెప్పాం. అది కూడా మొత్తం విద్యుత్తు కేవలం తెలంగాణాకే ఇవ్వాలని కేంద్రంలో పెట్టారు. మొన్న నేను ప్రధానమంత్రి గారిని కలిసినప్పుడు కూడా వారికి స్పష్టంగా చెప్పడం జరిగింది. వారు కూడా నాకు ప్రామిస్ చేశారు. ఖచ్చితంగా చేయిస్తామని మాటిచ్చారు. భారతీయ జనతా పార్టీ మిత్రులతో కూడా చెప్పి ఏమైనా ఆ 4000మెగావాట్ల విద్యుత్ ప్లాంటును ఏర్పాటు చేసుకోవాలి.

ఒక శుభవార్త ఉంది. మన ప్రక్కనే ఉన్నటువంటి North Grid and South Grid అనుసంధానం చేశారు. దానిలో 1500మెగావాట్ల స్లాట్ వచ్చింది. మిత్రుడు శ్రీ ఈటెల రాజేందర్ ఇక్కడే ఉన్నారు. వారితోపాటు ఒక పది మంది ఎమ్మెల్యేలను శ్రీ నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి దగ్గరకు దాదాపుగా పదిసార్లు పంపించాను. పంపించి మనకు 1500మెగావాట్ల విద్యుత్తు వచ్చింది, దయచేసి మీరు బుక్ చేయండని చెబితే ఆయన పట్టించుకోలేదు. ఆయనకు తెలుస్తదో, తెలియదో గాని పూర్తిగా పట్టించుకోలేదు. తత్ఫలితంగా ఇప్పుడు తమిళనాడు రాష్ట్రం వారు 1200మెగావాట్ల విద్యుత్తును బుక్ చేసుకోవడం జరిగింది. దానిలో 300మెగావాట్లే దానిలో మిగిలి ఉంది. అంతకుమించి దానిలో వచ్చే అవకాశం లేదు.

కానీ, ఒక శుభవార్త నిన్ననే వచ్చింది. షోలాపూర్, రాయచూర్ విద్యుత్ ప్రాజెక్టులకు కొట్టయి, మరో విద్యుత్ ప్లాంటు 2800మెగావాట్లతో అనుసంధానం

కాబోతుంది. దీనిలో దక్షిణాది రాష్ట్రాలు కొనుక్కొనే అవకాశం ఉంది. కాబట్టి దానిలో దాదాపుగా 1500మెగా వాట్ల విద్యుత్తు కొనుక్కోడానికి లభ్యమయ్యే అవకాశం ఉంటుంది. ఇది సంవత్సరం పాటు ఆ విద్యుత్తు మనకు అందుబాటులో ఉంటుంది.

ఇంకో అవకాశం ఏమంటే.. పొరుగు రాష్ట్రమైన ఛత్తీస్‌ఘడ్‌లో 5000మెగావాట్ల విద్యుత్తు ఉన్నదని తెలుసుకొని అక్కడి ముఖ్యమంత్రి గారైన శ్రీ రమణ్ సింగ్ గారితో విద్యుత్తు కొనుగోలు విషయమై మాట్లాడితే వారి దగ్గర విద్యుత్తు ఉన్నదని చెప్పడం జరిగింది. మనల్ని రమ్మనమని తెలిపారు. కాని అక్కడినుండి విద్యుత్తును తీసుకురావడానికి మనకు విద్యుత్ లైన్స్ లేవు. ఆ విద్యుత్‌ను ఎలా తెచ్చుకోవాల అర్థం కాని పరిస్థితి ఉంది. ఈమధ్య High Frequency Voltage Wire అని వచ్చాయి. అవి 750మెగావాట్లు carry చేస్తవి. ఇప్పటిదాకా మన ఇండియాలో 400మెగావాట్లను carry చేసేటువంటి లైన్లు మాత్రమే ఉన్నాయి. కాని ఈమధ్యనే High Frequency Wires వచ్చాయి. 750మెగావాట్లు carry చేసేటువంటివి రెండు గాని మూడు గాని లైన్స్ మనము నిర్మాణం చేసుకుంటే దాదాపుగా 2000మెగావాట్ల విద్యుత్తును అక్కడినుండి మనం తెచ్చుకొనే ఆస్కారం ఉంటుంది. అయితే లైన్స్ నిర్మాణం చేసేటువంటి కంపెనీ వారిని పిలిచి మాట్లాడడం జరిగింది. వారు చేస్తామని చెప్పారు. ఎంత తొందరగా చేసినా కనీసం సంవత్సర కాలమన్నా పడుతుందన్నారు. ఎందుకంటే, అవతలి ప్రక్కన, ఇవతలి ప్రక్కన అడవులున్నాయి, మధ్యలో గోదావరి ఉందని చెప్పారు. అంటే సంవత్సరం దాటితే తప్ప ఛత్తీస్‌ఘడ్ నుండి విద్యుత్తును మనం కొనుక్కోలేం. నేను పదవి తీసుకున్న తరువాత ఇది చాలా ముఖ్యమైన విషయం కాబట్టి వెంటనే మనం కూడా విద్యుత్తును తయారు చేసుకోవాలనే ఉద్దేశ్యంతోని నేను పనిని ప్రారంభించాను. ఈ సందర్భంగా మరొక విషయం చెప్పాలి. ఎందుకంటే దీనిపై కొందరి సభ్యులకు అవగాహన ఉండవచ్చు, కొందరికి లేకపోవచ్చు. అసలు విషయమేమిటనే దానిని ప్రొద్దున శాసనసభలో చెప్పడం జరిగింది.

**5.40 సా.** అధ్యక్షా, అందుకని మన కౌన్సిల్‌లో కూడా చెపుతున్నాను. మన సభలో కూడా సింగరేణిలో పనిచేసిన సభ్యులు శ్రీ బి.వెంకట్రావు తదితరులు ఉన్నారు. రాబోయే 5 సంవత్సరాలలో బొగ్గు తయారు చేసే కంపెనీలు ఉండవు. కోల్ ఇండియా, ఎన్‌టిపిసి మొదలైన వాటిల్లో కూడా ఉత్పత్తి ఉండదు. మనకు బొగ్గు గనులు ఉన్నాయి, వాటిల్లో 51 శాతం చొప్పున వాటా ఉంది అయినా సింగరేణి నుంచి మనకు పెద్దగా బొగ్గుతీసుకునే అధికారం లేదు. కాబట్టి, ప్రస్తుతం మనకు, ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం ద్వారా చెరొకటి అలాట్ అయినాయి. ఒకటి ఒరిస్సాలోనూ, మరొకటి మధ్యప్రదేశ్‌లోని సింగూర్ అనే ప్రాంతంలో ఈ బొగ్గు గనులున్నాయి. వాటినుంచి సుమారు 4,000 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి అయ్యే ఆస్కారం ఉంది. మిగిలినవి ఎక్కడయితే షార్టేజి ఉందో అక్కడ అంతర్జాతీయ స్థాయిలో బొగ్గును దిగుమతి చేసుకునే ఆస్కారం ఉంది. అది అంత ఎక్కువ ఖరీదు కూడా కాదు. ఇవన్నీ కూడా దాదాపు మూడుసంవత్సరాలలో మనకు వచ్చే విధంగా చేయమని చెప్పి నేను జెన్‌కోకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాలన్నీ చేస్తున్నారు. ఈ గనులన్నీ మనం చూసుకుంటే సుమారు 6,000 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకోవడానికి అవకాశం ఉంది. ఇక రెండవ విషయం ఏమిటంటే బొగ్గును కొనుక్కోవాలనుకుంటే ఎక్కడి నుంచైనా లభిస్తుంది. సుమారు 4,000 మెగావాట్ల విద్యుత్‌ను కేంద్రం ద్వారా పర్చ్యే చేసుకున్నట్లయితే, సుమారు 14,000 మెగావాట్లు విద్యుత్ మనకు వచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే మనకు మిగులు ఉంది.

ఈ విధంగా చూసుకుంటే ఆంధ్రప్రదేశ్‌కన్నా మనకు సుమారు ఐదున్నర నుంచి ఆరువేల మెగావాట్ల విద్యుత్తు మనకు కనిపిస్తోంది. అంటే, తెలంగాణా రాష్ట్రంలోనే సుమారు 20,000 మెగావాట్ల విద్యుత్తు థర్మల్ పవర్ ద్వారా వస్తుంది. మిగిలిన రెండున్నరవేల మెగావాట్ల విద్యుత్తు హైడల్ పవర్ నుంచి మనకు ఉంటుంది. నేను ఈ మధ్యనే ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారిని కలిసినప్పుడు ఈ విషయాలన్నీ వారికి కూడా చెప్పాను. గతించిన ఆంధ్రప్రదేశ్ హైడల్ పవర్ ప్రాజెక్టులలో లోయర్ సీలేర్ ఒక్కటే హైడల్ ప్రాజెక్టు. దానిద్వారా

సుమారు11నెలల పది రోజుల సమయం పెట్టుకుని సుమారు 400 మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేశారు. ఇది దాదాపు 30 నుంచి 40 పైసలలోనే చాలా తక్కువగా ఉత్పత్తి చేయడం జరిగింది. మనది చిన్న రాష్ట్రం, మనం క్రొత్తగా ఏర్పాటయ్యాము. ఈ విషయాలను వారు సావధానంగావిన్నారు .

اس مسئلہ کو اچھی طرح دیکھا جاسکتا ہے، آپ ہمارے علم میں لاؤ، ہم اس مسئلہ کو حل کردیں گے۔

వారు ఆ విధంగా చేస్తారని ఆశిద్దాము. పోలవరం మరియు సీలేరును మన ప్రాంతానికే ఉంచమని ఆయనకు చెప్పాను. అవసరమైతే మన కౌన్సిల్ నుంచి కూడా అందరం కలిసి వెళ్ళి ఆయనతో మాట్లాడదాము. వీలైనంత తొందరలోనే మనమందరం కలిసి వెడదామని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఈ రకంగా మనకు పవర్ సిస్టం ఉంది. ఇక ఎస్సీ, ఎస్టీ, బిసి వెల్ఫేర్‌లకు సంబంధించి కూడా ప్రయత్నిద్దాము. అందరం కలిసి 24 గంటల పాటు పనిచేసి అయినా రాబోయే మూడు సంవత్సరాలకల్లా మన తెలంగాణా రాష్ట్రాన్ని సర్‌ప్లస్ పవర్ సిటీగా చేస్తామని నేను తమ ద్వారా సభ్యులకు మాట ఇస్తున్నాను.

(సభ్యుల చప్పట్లు)

గౌరవ సభ్యులు శ్రీ ఎం.ఎస్ ప్రభాకర్ గారు హైదరాబాదులో నీళ్లు లేవు గానీ విశ్వనగరమని ప్రకటించారని అన్నారు. అయినప్పటికీ మేము ఎక్కడా తప్పించుకోము. జంటనగరాలను అభివృద్ధి చేసుకుందాము. శ్రీమతి సోనియాగాంధీగారిని కూడా కలిసి ఈ విషయాలన్నీ తెలియజేస్తాను. ఆవిడ Mr. Rao, why don’t you accept even a small problem for Hyderabad?.... అందువల్ల మనం హైదరాబాదు నగరాన్ని బాగుచేసుకుందాము. నేను జిహెచ్ఎంసి నుంచి నివేదికలు అడిగి తీసుకున్నాను, సీవరేజ్ నుంచి కానీ, స్టాక్ వాటర్ గానీ డ్రింకింగ్ వాటర్ కానీ ఎక్కడా లేదు. ఈ మహానగరంలో గట్టిగా వాన కురిస్తే రహదారులన్నీ జలమయమయ్యే పరిస్థితి ఉంటోంది. మన శాసనసభ ముందు

గట్టిగా వర్షం పడితే కార్లు మునిగిపోయే పరిస్థితి ఉంటోంది. ఇక్కడ వాటర్ స్టాగ్నేషన్ ఎక్కువగా ఉంది. ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలోకి కూడా నీళ్లు వచ్చాయి.

ఈ హైదరాబాదు మహానగరంలో కొంచెం పెద్ద వర్షం పడిందంటే లోతట్టు ప్రాంతాలలోని కాలనీలలోకి నీళ్ళన్నీ వచ్చేస్తాయి, అక్కడి ప్రజలు ఇళ్ళల్లోకి వచ్చిన నీళ్ళను తోడుతూ ఉంటారు. ఈ రకమైన పరిస్థితులు మన ఇమేజ్‌ను దెబ్బకొడతాయి. ఇది దక్కన్ పీఠభూమి. ఇక్కడ భూకంపాలు రావు కాబట్టి, సెస్మొగ్రాఫిక్ డిజాస్టర్లు లేవు కాబట్టి, మన అదృష్టంకొద్దీ అన్ని రకాలుగా అనుకూలంగా ఉన్న నగరం కావున మనకు ఐటిఐఆర్ ప్రాజెక్టు వచ్చింది. ఈ ఐటిఐఆర్ ఇన్ఫర్‌మేషన్ టెక్నాలజీ ఇన్వెస్ట్‌మెంట్ రీజియన్ వచ్చింది. దీనిద్వారా సుమారు రెండుకోట్ల 13 లక్షల ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉంది. కేంద్రప్రభుత్వం కూడా సుమారు రూ.6,000కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టింది. ఈ ఐటిఐఆర్ ప్రాజెక్టు ఇక్కడ గ్రౌండ్ కావాలంటే, ఇక్కడ మరొక హైదరాబాదు నగరం అభివృద్ధి జరగాలి. దాదాపు కోటిన్నర జనాభా పెరిగే అవకాశం ఉంది. మన దేశంలోనే బిగ్గెస్టు సిటీగా హైదరాబాదు నగరం ఆవిర్భవించనుంది. ఈ ఐటిఐఆర్ ప్రాజెక్టు ద్వారా మన నగరాన్ని అంతర్జాతీయ స్థాయి విశ్వనగరంగా తీర్చిదిద్దుకోవాలి. అందుకు ఇక్కడ విద్యావిధానం, రవాణా సౌకర్యాలు, మెట్రో రైలు వివిధ రకాల మౌలికసదుపాయాలను మనం ఏర్పాటు చేసుకోవాలి. మన హైదరాబాదుకు శాటిలైట్ టవర్సు రావాలి. ఇవన్నీ జరిగితే తప్ప మనకు అభివృద్ధి సాధ్యం కాదు. మన నగరంలో సరైన సేవరేజ్ సిస్టమ్ ద్వారా, డ్రింకింగ్ వాటర్ ద్వారా ఈ నగరాన్నీ పచ్చదనంగా తీర్చిదిద్దుదాము. మన నగరాన్ని అంతర్జాతీయస్థాయి ప్రమాణాలు, విలువలతో కూడినదిగా రూపొందిద్దాము. ప్రస్తుతం మనకున్న విమానాశ్రయం కూడా సరిపోదు కాబట్టి, మరొకవైపున ఇంకొక విమానాశ్రయాన్ని కూడా ఏర్పాటు చేసుకుందాం. ఈ విషయంపై నేను జిఎంఆర్ అధికారులతో కూడా మాట్లాడాను. మనకు అద్భుతమైన రైల్ ట్రాన్స్‌పోర్టు, రేడియల్ రహదారులు, శాటిలైట్ టౌన్ షిప్పు కూడా రావాలి. ఈ విధంగా అన్ని వనరులను

సమకూర్చుకుంటూ మనం మన నగరాన్ని అభివృద్ధి చేసుకుందాం. గతంలో హైదరాబాదును ఒక రియల్ ఎస్టేట్ బిజినెస్‌గానే చూశారు గానీ దీని నేటివిటీ గురించి తెలియచెప్పలేదు. ఆ దిశలో మనం తగిన ప్రణాళికలను రూపొందించుకుని ముందుకు వెడదాము.

ఇక ఉద్యమకారుల కేసులకు సంబంధించిన విషయంలో ఆయా కేసులను ఎత్తివేసే ఆలోచనలో ఉన్నాము. కేవలం నా మీదే సుమారు 490వరకూ కేసులు ఉన్నాయి. నాకు సమన్లు కూడా వచ్చాయి. నేను ఎక్కడికి వెడితే అక్కడ పట్టుకుందామని ప్రయత్నించారు. ఇందులో కొన్ని ఫాల్స్ కేసులు కూడా ఉన్నాయి. లీగల్‌గా మరికొన్ని కేసులు కూడా ఉన్నాయి, వాటికి సంబంధించి కూడా మాట్లాడతాము. అలాగే విద్యార్థులు, ఉద్యోగులకు సంబంధించిన కేసులు కూడా ఉన్నాయి క్రమేణా వాటిని కూడా ఎత్తేసేవిధంగా తగిన చర్యలు తీసుకుంటాము. మనకు త్వరలోనే రంజాన్, మహంకాళి అమ్మవారి బోనాలు పండుగలు రాబోతున్నాయి. అలాగే లండన్‌లో, న్యూయార్కులో సిసి కెమెరాల వ్యవస్థ బాగుంది. అక్కడి నుంచి ఆధునిక టెక్నాలజీని మన నగరానికి తెప్పించుకోవడం ద్వారా మన నగరంలో క్రైమ్ రేటు దాదాపు 8 శాతానికి తగ్గడానికి అవకాశం ఉందని అధికారులు చెపుతున్నారు. ఆ దిశగా తగిన చర్యలు తీసుకుంటామని తమ ద్వారా మనవిచేస్తున్నాను. వీటికి సంబంధించి ఒక సీనియర్ అధికారుల బృందాన్ని కూడా లండన్ పంపించి అక్కడి విధానాన్ని పరిశీలించమని చెప్పడం జరిగింది. గతంలో దిల్‌సుఖ్‌నగర్‌లో బాంబ్ బ్లాస్ట్ కారణంగా ఐటిఐఆర్ కంపెనీ పెట్టడానికి వాళ్లు సుముఖంగా లేరు. కాబట్టి మన నగరంలో లా అండ్ ఆర్డర్‌ను సక్రమంగా నెలకొల్పుకుందాము. జంటనగరాలలో హెచ్ఎండిఎ పరిధిలో ప్రతి అంగుళం కూడా పోలీసు అధికారులకు సిసి కెమెరాల ద్వారా అందుబాటులో ఉండేవిధంగా తగిన చర్యలు తీసుకునేందుకు ప్రయత్నిస్తున్నాను.

ఇక ఆరోగ్యశ్రీ, 108, 104 సేవలను కూడా కొనసాగిస్తాము. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు వచ్చేవరకూ ఈ సేవలన్నీ కొనసాగుతాయి. ప్రస్తుతం వాటికి నిధులు లేకపోయినా త్వరలోనే వాటికి నిధులు కల్పించి పకడ్బందీగా ఆ సేవలన్నీ ప్రజలకు అందుబాటులోకి వచ్చేలా తగిన చర్యలు తీసుకుందాము.

ఖమ్మం జిల్లాలో బయ్యారం దగ్గర ఒక స్టీల్ ప్లాంటును కూడా ఏర్పాటు చేద్దాము. ఇది న్యాయమైన కోరికే. నేను ఈ విషయాన్ని కూడా ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీ గారికి కూడా విన్నవించాను. మనమందరం తప్పకుండా ఈ విషయంపై పోరాటం చేద్దాము. అదేవిధంగా జీవోనెం.767 వలన గీతకార్మికులకు జరిగిన నష్టాన్ని నివారించాలి. తప్పకుండా ఆ జీవోను రద్దు చేసి గీతకార్మికులకు న్యాయం చేద్దాము.

మన హైదరాబాదులో కూడా జనాభా ఎక్కువగా ఉన్నది. ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులు నిజాం కాలం నుంచి ఉన్న పెద్ద ఆసుపత్రులు. వాటిని కూడా నిమ్స్ స్థాయిలోకి తీసుకువచ్చేవిధంగా సమగ్రంగా అభివృద్ధి చేద్దాము. అదేవిధంగా గ్రామపంచాయతీలను కూడా అభివృద్ధి చేయడానికి అధికారులకు తగిన ఆదేశాలు ఇస్తాను. విద్యావ్యవస్థకు సంబంధించి మన హైదరాబాదులో మంచి కళాశాలలు ఉన్నాయి. అక్కడి విద్యార్థులకు ఫీజు-రీయింబర్సుమెంటుకు సంబంధించి తగిన చర్యలు తీసుకుంటాము. మనకు సిబిఐటి, వాసవి, శ్రీనిధి మొదలైన పెద్ద పెద్ద ఇంజనీరింగ్ కళాశాలలున్నాయి. అలాగే ఉస్మానియా, గాంధీ మెడికల్ కళాశాలలు కూడా ఉన్నాయి. దాదాపు 10 సంవత్సరాలు ఆంధ్రాప్రాంతంతో కలిసి కంబైన్డ్‌గా సౌకర్యాలను ఇచ్చారు. ఈ రకంగా అయితే మనకు కొన్ని వందల కోట్ల రూపాయలు నష్టం వచ్చే అవకాశం ఉంది. వీటికి సంబంధించి పరిస్థితులను బట్టి తప్పకుండా రెండు రాష్ట్రాలు కలిసి ఒక నిర్ణయం తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఇకపరిశ్రమలకు సంబంధించి **definitely, we are going to have best Industrial policy.**

ఇక గృహ నిర్మాణానికి సంబంధించి పేదవారికి సుమారు మూడు లక్షల రూపాయల వ్యయంతో రెండు బెడ్‌రూములు, ఒక బాత్రూమ్‌తో వారికి గృహాలు నిర్మిస్తామని చెప్పాము. వందశాతం వాటిని అమలుచేస్తాము. వీకర్ సెక్షన్స్‌కు సంబంధించిన వారు కూడా సెల్ఫ్‌రెస్పెక్ట్‌తోనూ, నాగరికతతోను బ్రతకాలి కాబట్టి మేము ఎన్నికల సమయంలో ఈ నిర్ణయం చెప్పడం జరిగింది. దీనిని వందశాతం తు.చ. తప్పకుండా అమలుచేస్తాము. అదేవిధంగా, సిఎం హౌసింగ్ స్కీముకు

సంబంధించి కూడా తగిన చర్యలు తీసుకుంటాము. ఇది ప్రభుత్వానికి కొంచెం భారమైనప్పటికీ, వీకర్‌సెక్షన్స్ అభివృద్ధికోసం తగిన చర్యలు తీసుకుంటామని తమద్వారా గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను. నాకు ఒక విషయంలో అన్ని పార్టీల సభ్యుల యొక్క సలహాలు, సూచనలు కావాలి. ఎందుకంటే, మన రాష్ట్రాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకోవడానికి తగిన చర్యలు తీసుకోవాలి. ఇక హౌసింగ్ స్కీముకు సంబంధించి మొత్తం ఇప్పటివరకూ తెలంగాణా రాష్ట్రంలో మంజూరై నిర్మించిన ఇళ్ళ సంఖ్య సుమారు 55 లక్షలు. 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణాలో సుమారు 84,21,000 కుటుంబాల సంఖ్య ఉంది.

**6.00 సా.** మరి 55లక్షల ఇళ్లు కడితే ఎవరికి పోయాయి, ఎక్కడికి పోయాయి, 50శాతం ఎప్పుడో దాటిపోయింది. దీని లెక్క ఎలా తేలాలి, దీంట్లో జరిగిన కుంభకోణం ఏమిటి? ఇంతకంటె దారుణం ఇంకొకటి ఉండదు. This is a shame on the part of administration. ఇది ప్రజాధనం . దీని ప్రకారం చూస్తే –where is the need for constructing houses? మీ మీ జిల్లాలలో, నియోజకవర్గాలలో మీమీద ఒత్తిడి ఉంటుంది. సార్, మాకు ఇళ్లు రాలేదని పేద వాళ్లు అంటుంటారు. అవసరం లేదా అంటే .. ఉన్నది. ఎవరు ఎత్తుకుపోయారు, కొట్టేసిన వాళ్లెవరు, ఈ అక్రమార్కులు ఎవరు? This needs to be stopped somewhere at some point. There is a limit for every thing. ఈ అక్రమార్కులు ఎవరో, చండమార్కులెవరో తెలుసుకోవాలి. తప్పకుండా సీరియస్ ఎంక్వైరీ ఆర్డర్ చేసి వాళ్లెవరైనా సరే, వాళ్లు ఎంత పెద్ద వాళ్లయినా సరే, వాళ్లను జైళ్లకు పంపించి ఆ సొమ్ము రికవరీ చేయవలసిందే. లేకపోతే ఈ అరాచకాలు ఆగవు. మనకి అంతకంటె ప్రత్యామ్నాయం మరొకటి లేదు. దయచేసి మీరు కూడా దీని మీద సలహాలు ఇవ్వాలని కోరుతున్నాను. This is one of the astonishing things.

ఇక రేషన్ కార్డుల విషయానికి వస్తే – ప్రపంచంలో ఏ దేశంలో కూడా ఈవిధంగా ఉండదు. ఇండియాలో ఏ రాష్ట్రంలో కూడా ఉండదు. ప్లానింగ్ కమిషన్ సభ్యులంటే ఏమిటో అనుకున్నాను. ఫ్యాక్ట్స్ ఇలా వున్నాయి. 2000 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణాలో 84,21,000 ల కుటుంబాలు/households

ఉన్నాయి. తెల్ల రేషన్ కార్డులను బిపియల్ కార్డులంటారు. ఇవి 91,94,880 ఉన్నాయి. అంటే కుటుంబాల సంఖ్య కంటె ఇవి ఎక్కువగా ఉన్నాయి. అంత్యోదయ కార్డుల సంఖ్య తక్కువగా ఉంది. ఇవే కాకుండా గులాబి కార్డులు 1,57,500 ఉన్నాయి. మొత్తం కలిసి 1,07,02,479 కార్డులు సర్క్యులేషన్‌లో ఉన్నాయి. అంటే కుటుంబాల సంఖ్య కంటె 22,81,800 కార్డులు అదనంగా వున్నాయి. ప్రపంచం మొత్తంలో గానీ, ఇండియాలో ఏ రాష్ట్రంలో గానీ ఎక్కడైనా ఉంటుందా ఇటువంటి పద్ధతి? ఇప్పుడు ఇంకా 25లక్షల రేషన్ కార్డులకు డిమాండ్ ఉందని అంటున్నారు.

డాక్టర్ కె. నాగేశ్వర్: అధ్యక్షా, ఈ కార్డులను తొలగించాలంటే ధైర్యం కావాలి, ఎందుకంటే ఓట్లు పోతాయి కాబట్టి. ప్రతి గ్రామంలో అన్ని పార్టీలకు చెందిన వారితో ఒక కమిటీ వేయండి. ప్రతి పార్టీ నుండి ఒకరిని తీసుకోండి. గ్రామ సభ పెట్టండి. ఆ గ్రామంలో ఉన్న రేషన్ కార్డుల లిస్టు పెట్టండి, కుటుంబాల లిస్టు పెట్టండి. గ్రామ సభలో నలుగురైదుగురి సలహాలు తీసుకుని, వాళ్ల సంతకాలు తీసుకుని బోగస్ కార్డులను ఏరేయండి.

శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు : ఆల్ పార్టీ మీటింగు పెడితే ఈ విషయం తేలేది కాదు. తమకు ఓట్లు వేసే వారి కార్డులను తీసేయమని ఏ పార్టీకి చెందిన వారూ చెప్పరు. కార్డులలో చాలా వరకు డీలర్ల దగ్గరే ఉంటాయి. ఇది వరకు కూడా ఇలాగే ఆలోచించి చేస్తే అది వర్కవుట్ కాలేదు. గ్రామంలో మొహమాటానికి పోయి కార్డులు తీయమని ఎవ్వరూ చెప్పరు. అది అయ్యే పని కాదు.

శ్రీ పోట్ల నాగేశ్వరరావు: తహసీల్దార్ అండ్ డీలర్ రెసిప్రోకల్ అగ్రిమెంటు ప్రకారం ఇది జరిగింది.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు: ఈ కార్డుల సంఖ్య కుటుంబాల సంఖ్య కంటె అత్యధికంగా ఉంది. ఈ జిల్లా, ఆ జిల్లా అన్నది కాకుండా ప్రతి జిల్లాలో ఈ విధంగా ఉంది. Exceptional గా రంగారెడ్డి, హైదరాబాదు జిల్లాలలో కుటుంబాల సంఖ్య కన్నా కార్డుల సంఖ్య తక్కువగా ఉంది. మిగతా 8 జిల్లాలలో మాత్రం కుటుంబాల సంఖ్య తక్కువ, ఈ తెల్ల రేషన్ కార్డుల సంఖ్య ఎక్కువ. గులాబీ

కార్డుల గురించి చెప్పనక్కర్లేదు. సభ్యులు కొన్ని సూచనలు చేశారు, వాటి మీద కూల్‌గా ఆలోచిద్దాం . పబ్లిక్‌ని కూడా ఎడ్యుకేట్ చేద్దాం . ఆ పద్ధతిలో ముందుకు పోదాం . ట్రాన్స్‌పరెంటుగా ప్రజల ముందు పెడదాం . మనం కూడా ఒక concensus evolve చేద్దాం . ప్రజాధనం దుర్వినియోగం కాకూడదు. The only reason is that... ఈరోజు మనది కొత్త రాష్ట్రం, ఒక్కొక్క రూపాయి చాలా కాస్ట్‌లీ మనకి. కాబట్టి ఎట్టిపరిస్థితుల్లో ప్రజాధనం దుర్వినియోగం కావడానికి వీలు లేదు. అందువల్ల గౌరవ సభ్యులు తమ సలహాలను అందించాలని కోరుతున్నాను.

అధ్యక్షా, ముగించే ముందు ఈ మీడియా వ్యవహార శైలిని గౌరవ సభ్యుల దృష్టికి తీసుకురావాలనుకుంటున్నాను. కొంత బాధ ఉంది. I must share with the Hon'ble Members. ఈ విషయంలో ఏమి చేయాలో ఒక నిర్ణయం తీసుకోవాలి. రేపు అవసరమైతే ఉభయ సభల సభ్యులతో ఒక స్పెషల్ బిఏసి పెట్టు కుందాం, లేదా మొత్తం అందరం కూర్చుందామంటే నాకు అభ్యంతరం లేదు. సహనానికి కూడా హద్దు అన్నది ఉంటుంది. There is limit for everything. సమైక్య రాష్ట్రంలో కుమిలి కుమిలి ఏడ్చేలా కుళ్లబొడిచారు. భాష మీద, యాస మీద, మనుష్యుల మీద ఇష్టమొచ్చినట్లుగా ప్రచారం చేశారు, నీలాపనిందలు ప్రచారం చేశారు. అడ్డూ అదుపు లేకుండా దాడి జరిగింది, అయినా భరించాం. But there is a limit. తెలంగాణ ఉద్యమంలో చాలా మంది పిల్లలు చనిపోయారు. ఆత్మ త్యాగాలు చేశారు . ఉస్మానియా విద్యార్థులు గొడ్లలా దెబ్బలు తిన్నారు. చివరికి చావు నోట్లో తలలు పెట్టి, అనేక కష్టాలు పడి ఈరోజు తెలంగాణా తెచ్చుకున్నాం . సచ్చే చెడో 60 ఏళ్ల కల సాకారమైంది. ఒక రాష్ట్రంగా ఏర్పడ్డాం . ఇప్పుడిప్పుడే రాజ్యాంగ విహితమైన బాధ్యతలు నిర్వహించే స్థాయికి వెళుతున్నాం . ఈరోజు దీంతో ముగిస్తే constitutional obligation పూర్తి అవు తుంది. అయితే కొన్ని రెజల్యూషన్స్ వున్నాయి. అమరవీరులకు నివాళులు, హిమాచల్‌ప్రదేశ్ సంఘటన, పోలవరం ప్రాజెక్టుకి సంబంధించిన ఆర్డినెన్స్ మొదలైన వాటిపై తీర్మానాలు చేయవలసి ఉంది కాబట్టి మరొక రోజు సమావేశాలను పొడిగించాం .

తెలంగాణ రాష్ట్రం లాంచ్ అయిపోవాలి, తెలంగాణ లెజిస్లేచర్ లాంచ్ అయిపోవాలి, దాని తర్వాత మిగతా విషయాలు తీసుకుందామని అనుకున్నాం . కానీ చాలా బాధ కలిగింది, ఆంధ్రా మీడియాకి ఎందుకు ఇంత అక్కసు? ఇంత దాడి ఏమిటి? నిన్న శాసనసభలో, శాసనమండలిలో సభ్యులు ప్రమాణ స్వీకారం చేస్తే, టి.వి.9 అనే ఛానల్‌లో సభ్యులను కించపరుస్తూ సీన్స్ చూపించాడు. ప్రొటెమ్ స్పీకర్‌గా సీనియర్ సభ్యులు జానారెడ్డిగారిని కూడా కించపరుస్తూ సీన్స్ చూపించారు. టి.వి.9 ఛానలోడు కామెంట్ చేస్తూ .... అసలు వాడికి ఎన్ని గుండెలు? ఈ రాష్ట్రంలో ఉంటూ, ఈ రాష్ట్రంలో బతుకుతూ మన గురించి కామెంట్ చేస్తాడా? వాళ్లు మాట్లాడిన మాటలు ఈవిధంగా ఉన్నాయి ... ' రాసిచ్చిన దాన్ని చదవ రాని మొహాలు, వీళ్లు ఎమ్మెల్యేలా ! వీళ్లమొహాలకు ల్యాప్‌టాప్‌లా ! తెలంగాణాలో ఒక ఉర్దూ సామెత ఉంది.. జాహిల్ కా క్యా మాలూమ్ జాఫరోంకా .. అని. ఎవరికో ఏదో ఇస్తే ఎక్కడో ముడచి పెట్టుకున్నట్లు – వీళ్లకి ఐపాడ్‌లు ఇస్తే ఎక్కడ ముడిచిపెట్టుకుంటారో! వీళ్ల మొహాలకు ఐపాడ్‌లా ! పాచికల్లు తాగిన మొహాలు తెలంగాణా సభ్యులవి, తెలంగాణా మంత్రులవి, తెలంగాణా స్పీకర్లవి ' అని మాట్లాడుతున్నారు. నాదేమో సిలుము పట్టిన ముఖమట. తెలంగాణ ముఖ్యమంత్రిది సిలుము పట్టిన ముఖమట. ఇంకా చాలా వుంది, ఆ ఫూటేజీ తెప్పించాను. మీకు చూపిస్తాం . ' టూరింగ్ టాకీసులో సినిమాలు చూసిన ముఖాలను మల్టీప్లెక్స్‌లో కూర్చోబెడితే ఎలా ఉంటుందో మన ఎమ్మెల్యేలు శాసనసభకి వస్తే అలా ఉంటుందట . తెలంగాణ శాసనసభ్యులు టూరింగ్ టాకీస్‌లో సినిమాలు చేసే ముఖాలా? అసెంబ్లీకి రావడమన్నది మల్టీప్లెక్స్‌కి వచ్చినట్లా? This is direct comment on screen. (ఈ దశలో కొంత మంది సభ్యులు ప్రివిలేజ్ మోషన్ మూవ్ చేయమని గౌరవ ముఖ్యమంత్రి గారికి సూచించారు. ) ప్రివిలేజ్ అన్నది చాలా చిన్నది, admonish తో పోతుంది. కానీ అంతకంటే తీవ్రంగా ఆలోచించాలి. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న నాలుగు కోట్ల ప్రజల ఆత్మగౌరవానికి సంబంధించిన విషయం ఇది.

ఇక ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రచురించిన విషయం గురించి ప్రస్తావిస్తాను. ఎంత విషం కక్కుతారు అధ్యక్షా వీళ్లు మన మీద ! నిన్న మొన్న భయంకరమైన

వార్తలు రాశారు. ఈరోజు వార్త ఏమంటే – " ఆంధ్రా నుంచి హైదరాబాదుకి ఇక రవాణా బంద్ – అంతర్రాష్ట్ర నిబంధనలతో పెరుగుతున్న ధరలు – ఎ.పి. నుంచా? వేసెయ్యి పన్ను– వంద కోట్ల రాబడే లక్ష్యం – చెక్‌పోస్టు వద్ద తెలంగాణ ప్రభుత్వ నిర్వాహకం " . మనం ఏమైనా చెప్పామా పన్ను విధించమని? ఎవరైనా మంత్రి స్టేటుమెంటు ఇచ్చారా? ముఖ్యమంత్రిగారు స్టేటుమెంటు ఇచ్చారా? ఎందుకు రాశారు ఇలా? తెలంగాణ రాష్ట్రాన్ని బద్నాం చేయాలా? అభూత కల్పనలు చెప్పాలా?

ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ విడిపోయింది. వాహనాలకు సంబంధించి మన సిరీస్ నెంబరు వేరవుతుంది. ఇంటర్ స్టేట్ ట్యాక్సెస్ ఉంటాయి. సీనియర్ సభ్యులందరికీ ఇది తెలిసిన విషయమే, తెలియంది కాదు. వాహనాలకు రిజిస్ట్రేషన్ నెంబర్లుంటాయి. ఆంధ్రప్రదేశ్ అయితే ఎ.పి., మహారాష్ట్ర అయితే యం.హెచ్, రాజస్థాన్ అయితే ఆర్.యస్. అని ఉంటాయి. రకరకాల నెంబర్లుంటాయి. ఎందుకంటే ఈ వాహనాలు వేరే రాష్ట్రాలలో ply అయినపుడు, ఆ రాష్ట్రాలకు పోయినప్పుడు ఆ స్టేటు ట్యాక్సులు కట్టవలసి ఉంటుంది. ఆ స్టేటుకి ఆ పన్ను వెళుతుంది. That is called inter- state taxes.

ఆ సౌలభ్యం కోసం వాళ్ల వాళ్ల నెంబర్లు పెట్టుకుంటారు. ఇప్పుడు మన తెలంగాణ స్టేటుకి టి.యస్. సీరీస్ వచ్చింది. టియస్–1, టియస్–2 అనే నెంబర్లుంటాయి. రవాణ శాఖామంత్రి మహేందర్ రెడ్డి గారు కూడా ఇక్కడే ఉన్నారు. వారు వచ్చి నన్ను కలిసి – అన్నా, ఇలా వచ్చింది, మనం నెంబర్లు డిక్లేర్ చేయాలంటే కొన్ని నెంబర్లు చెప్పాం. ఆదిలాబాదు జిల్లాకి 01 పెట్టండి, హైదరాబాదుకి 09 అనే సెంటిమెంటు ఉంది కదా , దానికి 09 నుంచి 14 పెట్టండి అని ఒక కమిటీ వేసి నిర్ణయం తీసుకుని చెప్పాం . తెలంగాణ రాష్ట్రం వచ్చింది కాబట్టి ఇప్పుడు వాహనాల నెంబర్ ప్లేట్లు మార్చుకోవలసి ఉంటుంది. ఒక యాభయ్యో, నూరో ఖర్చు అవుతుండొచ్చు. చాలా సింపుల్. అసలు ఇష్యూనే కాదు. రాష్ట్రమే మారిపోయినప్పుడు తప్పకుండా నెంబర్ ప్లేట్లు మార్చుకుంటాం, మార్చుకోవాలి . దానికి ఈ పత్రికలో ఏమి రాశారంటే – నెంబర్ ప్లేట్ల మార్పిడి,

రూ.500కోట్ల బాదుడు ! మేము ఏమైనా డిక్లేర్ చేశామా, చెప్పామా, అదేమైనా ట్యాక్సా? ఇంత దుర్మార్గమైన వార్తలు ఎందుకు రాస్తున్నారు? అంటే తెలంగాణ ప్రభుత్వం సెటిల్డ్‌గా, కంఫర్టబుల్‌గా, గౌరవంగా, సెల్ఫ్ రెస్పెక్ట్‌తో పని చేయకూడదా? ఇటువంటి మీడియా మనకెందుకు అధ్యక్షా! ఇంత న్యూనత పరచి, మన ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే మీడియా ఎవరి ప్రయోజనాల కోసం? ఎందుకు టోలరేట్ చేయాలి?

మేము ఎన్నో పోరాటాలు చేశాం, సాయుధ పోరాటం నుంచి నేటి వరకు ఎన్నో పోరాటాలు చేసి ఈ సమాజం తట్టుకుంది. ఈ చిల్లర ప్రయత్నాలకు, ఈ దుర్మార్గమైన ప్రయత్నాలకు బెదిరిపోయే వాళ్లెవరూ లేరు. వీటికి తట్టుకుంటాం, వీటిని కాళ్ల క్రింద వేసి తొక్కుతాం, ముందుకు పురోగమిస్తూనే ఉంటాం తెలంగాణ ఒక సమాజంగా . కానీ బెదిరిపోయి బేజారు కాము. రాష్ట్రం వచ్చిన శుభ సందర్భంలో, మనం వేడుకలు జరుపుకునే సమయంలో ఇంత విషం కక్కే విధంగా, ఇంత దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారు. పొరుగు రాష్ట్రం మీద ప్రేమ ఉంటే పోయి మీ దుకాణం, డబ్బా అక్కడ పెట్టుకోండి, మా రాష్ట్రంలో ఎందుకు? ఈ మీడియా హౌస్ మీద ఏమి చర్యలు తీసుకోవాలో దయచేసి శాసన మండలి గౌరవ సభ్యులు ఆలోచన చేయండి. మీరు ఏది ఆదేశిస్తే అది పాటించడానికి సిద్ధంగా ఉన్నాం . ఇంత దారుణమా? మీరు భరించలేరు అధ్యక్షా ! ప్రామిస్‌గా చెబుతున్నాను, ఇక్కడికి తక్కువ సమాచారమే తీసుకుని వచ్చాను. ఆ ఫూటేజీ ఉంది, పోలీసు డిపార్టుమెంటులో తెప్పించి పెట్టాను, రేపు శాసనసభ, శాసన మండలి సభ్యులు జాయింట్‌గా దాన్ని చూడండి. దయచేసి గౌరవ సభ్యులు ఈ మీడియా విషయంపై నిర్ణయం చేయండి, మేము ఫాలో అవుతామని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, మొట్టమొదటి తెలంగాణా రాష్ట్రంలో, మొట్టమొదటి శాసన మండలి సమావేశాలలో, మొట్టమొదటి ముఖ్యమంత్రిగా తెలంగాణా ముఖ చిత్రాన్ని, వారి ఆలోచనల్ని, ప్రజలు ఇచ్చిన మ్యాండేట్‌కి అనుగుణంగా, అన్ని రకాలుగా దెబ్బ తిన్న , ఇబ్బందులు పడినటువంటి తెలంగాణ

బిడ్డలు గాని, తెలంగాణ గడ్డ గానీ, మా నీళ్లు మాకే, మా గనులు మాకే, మా నిధులు మాకే, మా ఉద్యోగాలు మాకే అనే నినాదంలో, సకల జనుల కోరిక మేరకు మా నాయకురాలు ప్రియతమ సోనియాగాంధీగారి చొరవతో తెలంగాణ రాష్ట్రం వచ్చిన నేపథ్యాన్ని ముఖ్యమంత్రి గారు చిత్రీకరించి వాస్తవ దృక్పథంతో చూపించి నందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మేమందరమూ కూడా తెలంగాణా రాష్ట్ర పునర్నిర్మాణంలో రాబోయే రోజుల్లో మనసా వాచా తెలంగాణ అభివృద్ధికి, ప్రతి ఒక్క పనికి, మన హక్కులు కాపాడుకోవడానికి మనఃస్ఫూర్తిగా పని చేస్తాం . అది ఇరిగేషన్ ప్రాజెక్టు గానీ, పారిశ్రామికంగా గానీ, ఏదైనా సరే తెలంగాణ హక్కులను కాపాడడంలో, కేంద్రం నుంచి నిధులను తెచ్చుకోవడంలో, న్యాయపరంగా చట్టపరంగా మన భౌగోళిక హద్దులను కాపాడుకోవడంలో ఇన్‌క్లూడింగ్ పోలవరం ఇష్యూతో సహా అన్ని విషయాలలో ప్రభుత్వంతో ఉంటామని, అన్ని రకాలుగా నిర్మాణాత్మకమైన సహకారం అందిస్తామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రిగారికి తెలియజేస్తున్నాను.

తెలంగాణా అభివృద్ధిలో మీకు కాంగ్రెస్ పార్టీ శాసన మండలి సభాపక్షం తరపున సంపూర్ణమైన, నిర్మాణాత్మకమైన సహకారంతో కలిసి వస్తామని తెలియజేస్తున్నాను. ప్రతిపక్ష పార్టీగా ప్రజాపక్షంగా ఉండాలి కాబట్టి, వాచ్‌డాగ్‌లా ఉంటాం . మేము కూడా పరిపాలనలో ఉన్నాం కాబట్టి చెబుతున్నాం . మీరిచ్చిన హామీలన్నింటినీ ఇప్పటికిప్పుడు కాకపోయినా కొంచెం సమయం తీసుకున్నప్పటికీ, ప్రజలు కోటి ఆశలతో ఎదురుచూస్తున్నారు కాబట్టి, చిత్తశుద్ధితో అమలు చేస్తారని, ఆ రకంగా భగవంతుడు అన్ని రకాలుగా మీకు శక్తిని ఇవ్వాలని కోరుకుంటున్నాను. మేము తప్పకుండా ప్రజల పక్షాన మా పాత్ర పోషిస్తామని స్పష్టం చేస్తున్నాం .

పోలవరం విషయంలో రెండు సభలలో తీర్మానం పెట్టాలని గౌరవ సభ్యులందరూ కోరడం జరిగింది. కేంద్ర ప్రభుత్వానికి మీరు రెప్రజెంటేషన్ కూడా ఇచ్చారు. ఈరోజు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారి నుంచి రిప్లై కూడా వచ్చింది. కానీ తెలంగాణా లెజిస్లేచర్ పరంగా మనం కూడా తీర్మానం చేయాలి. అక్రమంగా తీసుకొచ్చినఆర్డినెన్స్‌ను ఉపసంహరించుకోవాలి. గిరిజన హక్కులను,

మన హక్కులను కాపాడుకోవడంలో, తెలంగాణ ఆస్తులను కాపాడుకోవడంలో మనం ముందడుగు వేయాలి. ఇందిరాసాగర్ ప్రాజెక్టుతో సహా నాలుగు గిరిజన గ్రామాల అస్తిత్వం ప్రశ్నార్థకమైన పరిస్థితుల్లో మీరు నాయకత్వం వహించండి. అఖిలపక్షాల వాళ్లు కూడా మీకు సపోర్ట్ చేస్తారని తెలియజేస్తున్నాను.

ఆ రాష్ట్రానికి స్పెషల్ స్టేటస్ ఇచ్చిన నేపథ్యంలో మనకు కూడా ఇవ్వాలి. అన్ని రకాలుగా నష్టపోయిన, వెనుకబడిన మన రాష్ట్రానికి కూడా స్పెషల్ స్టేటస్ ఇవ్వాలనే విషయాన్ని మీరు మెన్షన్ చేయలేదు. దాని గురించి కూడా ఆలోచించాలని కోరుతున్నాను.

